తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

26.2.2024 సోమవారం | సంపుటి : 10 సంచిక : 227 | పేజీలు : 12 వెల : రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Karimnagar & Hyderabad. | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

కాంగ్రెస్ ఖతర్నాక్ వ్యూహం

రచ్చబండ వద్ద మేడిగడ్డ పంచాయితీ

ఒక ప్రాజెక్టు '100' స్థానాలు.. 'సారు.. కారు.. 16' అన్న నినాదంతో 2018-19 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లిన బీఆర్ఎస్.. మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆ ప్రస్తావనే తీసుకురాలేకపోయింది. మేడిగడ్డ కుంగడంతో ప్రాజెక్టు ఊసే ఎత్తని బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ ఎదురుదాడి చేసింది.

కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్న ఇతిహాసపు దృష్టాంతం బీఆర్ఎస్ సర్కారుకు సరిగ్గా అతికినా.. అందులో 'కాళేశ్వరం' ప్రాజెక్టు ఉపద్రవంలా ముంచుకొంచింది. గత సర్కారు నిర్లక్ష్యపు పరిణామం ప్రతిపక్షాలకు ఆయుధంగా మారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు 'పరిమాణాన్నే' మార్చేసింది. దరిమిలా నిపుణులూ, నివేదికలూ మరింత భారాసా ప్రతిష్టను దిగజార్చగా.. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ పాశుపతాస్త్రంగా వాడుకుంటోంది. ఇప్పటికే అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టి ప్రాజెక్టుతో వ్యయభారాలు, దాని ప్రమాదకర పరిస్థితులను వివరించిన తాజా సర్కారు, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ దీన్నే అస్త్రంగా మలుచుకోవాలని భావిస్తోంది. ప్రజలకు సమగ్రంగా వివరించేందుకు 'రచ్చబండ' వద్ద చర్చకు సిద్ధమవుతోంది. ఈ దెబ్బతో బీఆర్ఎస్‌కు మరిన్ని 'బుంగలు' పడనున్నట్టు విశ్లేషకులు భావిస్తుండగా.. విస్తృతమైన చర్చతో ప్రజల్లో పటిష్టమయ్యేందుకు కాంగ్రెస్ వ్యూహంగా అర్థమవుతోంది.

గ్రామస్థాయిలో చర్చ లేవనెత్తేందుకు సమాయత్తం

- కాళేశ్వరం లోపాలు, లొసుగులపై ప్రజలకు వివరణ
- లోక్‌సభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ వైఫల్యాలపై పాశుపతాస్త్రం
- 'భారాస' భవిష్యత్తుకు గండికొట్టిన కాళేశ్వరం 'బుంగలు'

జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్,(జనంసాక్షి) : అసెంబ్లీలో మేడిగడ్డపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. గ్రామీణ స్థాయిలోనూ చర్చపెట్టి కాళేశ్వరంపై ప్రజలకు వివరించాలనే ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిసింది. ప్రాజెక్టులో భాగంగా జరిగిన అవినీతి అక్రమార్కలను, అందుకు కారణమైన వ్యక్తులను గ్రామీణ స్థాయిలో చర్చ లేవెనెత్తేందుకు యోచిస్తోంది. కాళేశ్వరం వ్యవహారం ఇప్పటికే బీఆర్ఎస్ కు మాయని మచ్చగా మిగిలిపోతుండగా త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇదే ఏజెండాగా కాంగ్రెస్ ముందుకెళ్లనుండటం 'గులాబీ' పార్టీకి చేటుచేయ నుంది. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ చర్చకు వెళ్తే బీఆర్ఎస్‌కు లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడం కత్తిమీద సాములా మారనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి మేడిగడ్డ కుంగడమూ ఓ కారణం కాగా.. కాళేశ్వరంలో భాగంగా నిర్మితమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో, ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లోనూ కాంగ్రెస్ చర్చ పెడితే మరింత వ్యతిరేకత రావడం ఖాయం. ఇప్పటికే ప్రజల సొమ్మును పక్కదారి పట్టించా రని కాంగ్రెస్ గడిచిన రెణ్నెళ్లలో విస్తృత చర్చపెట్టింది. రమారమి లక్ష కోట్లతో రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు పనికిరాకుండా పోతోంద ని, వందేళ్లు ఉండాల్సిన ప్రాజెక్టు మూడేళ్లకే పగుళ్లు వచ్చిందని విమర్శనాస్త్రాలు సంధించిన విషయం విదితమే.

సీజన్ల ముందు చిక్కుల్లో పెట్టేలా..

అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ లో(పా)పాలు బయటపడటం

» మిగితా 2లో

నిపుణులూ.. నివేదికలూ వ్యతిరేకమే..

మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో పెద్దఎత్తున కుంభకోణం జరిగినట్లు ఒకవైపు విజిలెన్స్ కూడా నిర్ధారించగా.. బ్యారేజీకి మరమ్మతులు చేసినా గ్యారంటీ లేదని వెల్లడించింది. వరద ఉధృతిని అంచనా వేయకుండానే డిజైన్ చేశారని, ఇది అకస్మాత్తుగా జరిగిందని కాదని గుర్తించింది. మొదట మేడిగడ్డ ఖర్చు 2472 కోట్లు అంచనా రూపొందించి.. ఏకంగా 133.67 శాతంతో 4321 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని పేర్కొనడం గత సర్కారు అవినీతిని బహిర్గతం చేసింది. మరోవైపు మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా పనికిరాదని డ్యామ్ సేఫ్టీ అధికారులు నివేదికలు రూపొందించినట్టు తెలుస్తుండగా.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు బుంగలు పడటం గుర్తించి వాటిపై అధ్యయనం మొదలుపెట్టారు. త్వరలో రానున్న రిపోర్టు ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లాలని నిర్ణయించుకుంది. ఈ మొత్తం వ్యవహారంలో కాంట్రాక్టర్లు లబ్ది చేకూర్చే విధంగా, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగాయని నిపుణుల బృందం తేల్చేయడం బీఆర్ఎస్‌కు శరఘాతంగా మారింది.

సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

గతంలో ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను సాక్షిగా పేర్కొన్న సీబీఐ

- తాజాగా కవితను నిందితురాలిగా మార్చిన సీబీఐ
- ఇటీవల సెక్షన్ 41ఏ కింద నోటీసులు
- ఈ నెల 26న తాను విచారణకు రాలేనని తేల్చి చెప్పిన కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను నిందితురాలి గా పేర్కొన్న సీబీఐ ఆ మేరకు నోటీసులు పంపడం తెలిసిందే. కవితకు సీబీఐ గతం లోనే నోటీసులు ఇవ్వగా, అందులో ఆమె ను సాక్షిగా పేర్కొన్నారు. ఇప్పుడామె పేరును నిందితుల జాబితాలో చేర్చినందు న... నోటీసులకు సవరణ చేస్తూ ఆమెను నిందితురాలిగా పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో నేడు ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. కవిత సీబీఐకి లేఖ రాశారు. నోటీసుల్లో పేర్కొన్నట్టు ఈ నెల 26న తాను విచారణకు రాలేనని తేల్చి చెప్పారు. 2022లో తనకు సెక్షన్ 160 కింద నోటీసులు ఇచ్చారని, కానీ ఆ నోటీసులకు ఇప్పుడు సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో నోటీసు లు ఇచ్చారన్నదానిపై స్పష్టత లేదని కవిత తెలిపారు. అంతేకాదు, » మిగితా 2లో

సింగరేణి కార్మికులకు రూ. కోటి బీమా

80శాతం సింగరేణి ఉద్యోగాలు స్థానికులకే కేటాయింపు

- ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ
- పదేళ్లుగా కనీస వేతన చట్టం లేక లక్షలాది కార్మికులు నష్టపోయారు
- బీఆర్ఎస్ మాటలకే పరిమితం కావడంతో ఉద్యోగుల సంఖ్య తగ్గింది
- సింగరేణి సంపదను రాష్ట్ర ప్రజలకు, కార్మికులకు పంచుతాం
- వచ్చే ఐదేళ్లలో బొగ్గు ఉత్పత్తిని 100 మిలియన్ టన్నులకు పెంచుతాం
- కొత్తగూడెం సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : 43,000 మంది సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. సింగరేణిలో ప్రారంభించిన సోలార్ పవర్ ప్రాజెక్టు రాష్ట్రానికే కాదు దేశానికే దేశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టును సఫలీకృతం చేసిన సింగరేణి అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 27న చేవెళ్లలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును » మిగితా 2లో

తెలంగాణలో 17 స్థానాలు మావే

అసదుద్దీన్‌ను కూడా ఓడిస్తాం

మెదక్ జిల్లా తూప్రాన్‌లో విజయ సంకల్ప యాత్ర

బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదు : కిషన్ రెడ్డి

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని వెల్లడి

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని వ్యాఖ్యలు

2

రేవంత్ పాత బుద్ధులన్నీ బయటకొస్తున్నయ్

రేవంత్ సీఎం అవుతాడంటే కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా వచ్చేవి కావు

- అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అన్నడు
- ఇప్పుడు కొందరికే అంటున్నడు : కేటీఆర్
- కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయి
- హామీలు అమలయ్యే దాకా కాంగ్రెస్‌ను వెంటాడుతాం
- పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

నాగర్‌కర్నూల్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందని » మిగితా 2లో



దేశంలోనే అతిపెద్ద కేబుల్ బ్రిడ్జి

ద్వారకలోగల 'సుదర్శన్ సేతును' ప్రారంభించిన ప్రధాని : మోడీ

- బెయిట్ ద్వీపాన్ని ఓఖ్రా పోర్టుతో కలుపుతూ రూ.979 కోట్లతో వంతెన నిర్మాణం
- దేశవ్యాప్తంగా ఐదు ఎయిమ్స్ ఆసుపత్రులను ప్రారంభం
- సముద్ర గర్భంలో ద్వారక వద్ద ప్రధాని మోదీ పూజలు..
- ద్వారక వద్ద మోదీ స్కూబా డైవింగ్
- పద్మాసనం వేసుకుని శ్రీకృష్ణ భగవానుడ్ని స్మరించుకుంటూ ప్రార్థనలు

ద్వారక, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : దేశంలోనే అతిపొడవైన కేబుల్ బ్రిడ్జ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉదయం ప్రారంభించారు. గుజరాత్‌లోని ద్వారకలో ఈ వంతెనను నిర్మించారు. మొత్తం 2.3 కిలోమీటర్ల పొడవున్న దీనికి 'సుదర్శన్ సేతు' అని పేరు పెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారకతో అనుసం ధానిస్తుంది. ఈ వంతెన నిర్మాణానికి 20 17 అక్టోబర్‌లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. 27.20 మీటర్ల వెడల్పు తో, 2.3 కిలోమీటర్ల పొడవు, నాలుగు లేన్లతో ఈ వంతెన నిర్మాణం » మిగితా 2లో

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారతీయుడు మృతి

ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో చనిపోయినట్లు వెల్లడించిన మరో ఇండియన్

ఏజెంట్ చేతిలో మోసపోయి రష్యా సైన్యంలో చేరామని ఆవేదన

తమను ఎలాగైనా రక్షించాలంటూ విదేశాంగ శాఖకు విజ్ఞప్తి

2

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

మీడియా అకాడమీ చైర్మన్ నియామకంపై ఉత్తర్వులు జారీ

రెండేళ్ల పాటు పదవిలో ఉండనున్న శ్రీనివాస్ రెడ్డి

నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్న రేవంత్ సర్కారు

2

ఐఎన్ఎల్డీ హర్యానా చీఫ్ నఫే సింగ్ రాలీపై కాల్పులు

అక్కడికక్కడే మృతి

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
26 ఫిబ్రవరి 2024

సింగరేణి కార్మికులకు రూ. కోటి బీమా

లాంఛనంగా ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన 10.5 మెగావట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించి స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగించే వారు ఎటువంటి బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మార్చి నెల నుంచి వారు కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం లేదన్నారు. టిఆర్ఎస్ సర్కారు చేసిన అప్పులు వారు పెట్టే బాధలు మాకు అడ్డంకులు కాబోవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనసాగిన ఇందిరా క్రాంతి పదం మహిళా సంక్షేమ పథకాన్ని పునః ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించేందుకు త్వరలో ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుంది అన్నారు. సింగరేణి అంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా, గోదావరి పరివాహక ప్రాంతం, ఉద్యోగాల గనిగా పిలుచుకునే వాళ్ళం. లక్ష అయిదు వేల పైగా ఉద్యోగాలతో జీవన భృతి, రాష్ట్రానికి ఆదాయం ఇవ్వడమే కాదు కరెంటు ఉత్పత్తికి అవసరమైన బొగ్గును ఇస్తుందన్నారు. చదువుకున్న వారికి చదువు రాని వారికి ఉద్యోగాలు కల్పించడంలో సింగరేణి తెలంగాణకు తల మానికంగా నిలుస్తుంది అన్నారు. పెద్ద ఎత్తున ఆదాయం సాధిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు యజమానులకు ఆయన అభినందనలు తెలిపారు. సింగరేణిలో సృష్టించే సంపదను రాష్ట్ర ప్రజలు , స్థానిక కార్మికులకు పంచుతామన్నారు. గత పది ఏళ్లలో టిఆర్ఎస్ సర్కార్ మాటలు చెప్పడం తప్ప సింగరేణికి చేసింది ఏమీ లేదు ఫలితంగానే ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిందని విమర్శించారు. మనకి సంక్షేమ రాజ్యం అని రాజ్యాంగం ప్రకటించింది. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించి జీవన పరిస్థితులను మెరుగుపరిచే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ద్వారా నలుగురు కార్మికులు చేయాల్సిన పనిని, ఒక కార్మికునీ తో చేయిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారన్న అంశాన్ని తాను సంపూర్ణంగా అంగీకరిస్తున్నట్టు ప్రకటించారు. ప్రజల శ్రమ దోపిడీని ఉపేక్షించబోమ్, కనీస వేతన చట్టం అమలు చేయాలని గత పది సంవత్సరాలుగా సీఎల్పీ నేతగా ప్రతి సభలో ప్రశ్నించానని గుర్తు చేశారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదు చర్యలు తీసుకోండని చెప్పిన టిఆర్ఎస్ సర్కారు వినకుండా కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే కార్మిక శాఖ ద్వారా ఇప్పటికే సంక్షేమ

కార్యక్రమాలు మొదలుపెట్టామన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సీఎల్పీ నేతగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ సమయంలో బొగ్గు బాబులన్నీ తిరిగిన సందర్భాన్ని తెలుసుకున్న అనుభవాలను వివరించారు. అవి ప్రతి సందర్భంలో తనకు దిక్సూచిగా పనిచేస్తాయన్నారు. ఇందారం ఓపెన్ కాస్ట్ లో ఓ వాచ్ మెన్ జీతం ఎంత అని ప్రశ్నించగా 46,000 అని చెప్పాడు. కొద్ది దూరం వెళ్లి మరో వాచ్మెన్ జీతం గురించి ప్రశ్నించగా 11500 అని వివరించారు. ఒకే ఉద్యోగం వేతనంలో ఎంతో వ్యత్యాసం ఏంటని ఆరా తీస్తే మధ్య దళారుల దోపిడీ. స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే సర్కులర్ జారీ చేసిన విషయాన్ని స్పష్టం చేశారు. ఇటీవల సింగరేణిలో 440 మందికి నేరుగా ఉద్యోగ నియామక పత్రాలు అందించాం మరో 489 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశాం, కారుణ్య నియామకాల వయసు 35 నుంచి 40 ఏళ్లకు పెంచిన విషయాన్ని భట్టి విక్రమార్క వివరించారు. కూల్ మైండ్స్ వేలంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనకపోవడం వల్ల గనులు కోల్పోతున్నామని కార్మిక సంఘాలు మా దృష్టికి తీసుకొస్తే నాడు ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని బొగ్గు గనులన్నీ సింగరేణికే చెందేలా కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి బొగ్గు దిగుమతి ద్వారా సరఫరా మూలంగా సింగరేణి ఆర్థికంగా నష్టపోయి సంపదను ఉద్యోగాలను కోల్పోయింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చు పెరిగి బిల్లుల భారం పెరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని నిర్ణయించాం. ఏడాది 67 మిలియన్ టన్నుల నుంచి 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో 90 నుంచి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తాం. నైని, తాడిచర్ల, కోయగూడెం, రాంపురం బొగ్గు గనులు ఏర్పాటు చేస్తాం దేనిని వదులుకోమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు ఎటు పోతున్నాయో ఆలోచించాలి, ప్రపంచమంతా పొల్యూషన్ లేని, అతి తక్కువ ధరకు లభించే గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తున్నాయన్నారు. సింగరేణిలో ప్రారంభించిన 10.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇక్కడితో ఆగదని రాబోయే రోజుల్లో సింగరేణి అన్ని భూముల్లో ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. గత పది ఏళ్లుగా విద్యుత్ పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి ఎవరు రాలేదన్నారు. త్వరలో కొత్త విద్యుత్ పాలసీని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోతుందన్నారు. ఓబి వేస్టుల పైన రూఫ్ టాప్, ఫ్లోటింగ్ సోలార్, పంపు స్టోరేజీ ల ద్వారా ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. కాళీ ప్రదేశాల్లోనే కాకుండా మధ్యతరహా భారీ సాగునీటి ప్రాజెక్టులపై మేజర్ కాలువ కట్టల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులపై దీని ద్వారా నీటి ఏ వాపరేషన్ తగ్గుతుందని తెలిపారు. ఈ రాష్ట్రానికి కావాల్సిన అంత నాణ్యమైన విద్యుత్తును అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. నేను ఉంటేనే కరెంటు కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు అని ఓ వ్యక్తి మాటలు చెప్పేవారు. వారు ప్రారంభించిన భద్రాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీ రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండలా మారగా, యాదాద్రి ఇంకా ఉత్పత్తిని ప్రారంభించలేదు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్మించిన ప్రాజెక్టు ద్వారానే గత పది సంవత్సరాలు విద్యుత్ ఉత్పత్తి జరిగిందన్నారు. కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా అని రాష్ట్ర ప్రజలను కేసీఆర్ ప్రశ్నిస్తే.. కరెంటు కావాలి కాంగ్రెస్ కావాలని రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని డిప్యూటీ సీఎం తెలిపారు. మిగులు కరెంటు సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ప్రక్రియలో తాము విఫలం చెందితే బాగుండని కొందరు మిత్రులు కలలు కంటున్నారు. వారికి స్పష్టంగా చెబుతున్నాం 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు పూర్తి చేశాం. ఆర్టీసీ ఉంటుందా పోతుందా అనేవారికి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 17.50 కోట్ల జీరో టికెట్లు జారీ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జీరో టికెట్ల మొత్తాన్ని చెల్లించి ఆర్టీసీకి భారీగా ఆదాయాన్ని సమకూర్చాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపు పది లక్షలకు పెంచామన్నారు.

కాంగ్రెస్ ఖతర్నాక్ వ్యూహం..!!

బీఆర్ఎస్‌కు నష్టం చేకూర్చిందన్న వాదన నిష్టూర వాస్తవం కాగా.. మొత్తం కాళేశ్వరంపై వచ్చిన విమర్శలు, నివేదికలు కాంగ్రెస్‌కు ఆయుధంగా మారాయన్నది అంతే నిజం. అయితే ఒక ప్రాజెక్టు '100' స్థానాలు.. 'సారు.. కారు.. 16' అన్న నినాదంతో 2018-19 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లిన బీఆర్ఎస్.. మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆ ప్రస్తావనే తీసుకురాలేకపోయింది. మేడిగడ్డ కుంగడంతో ప్రాజెక్టు ఊసే ఎత్తని బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ ఎదురుదాడి చేసింది. పొలిటిక్స్ ఈజ్ ఎబౌట్ పర్సెప్షన్ అన్నట్టు.. ఆ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో విజయవంతమైంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనూ గ్రామీణ స్థాయిదాకా కాళేశ్వరంలో జరిగిన అవినీతిని వివరిస్తే బీఆర్ఎస్‌కు గడ్డుపరిస్థితులు ఎదురవుతాయి. రైతాంగం అధికంగా ఉన్న కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో ఈ ప్రభావం పడటం ఖాయంగా స్పష్టమవుతోంది. మరోవైపు పార్లమెంట్ ఎన్నికల తర్వాత వర్షాకాలం ప్రారంభం కానుండటం, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల వరద తీవ్రతకు ప్రాజెక్టులు ప్రమాదకరంగా మారే అవకాశాలున్నట్టు నివేదికలు వెల్లడిస్తుండటం ఆ పార్టీని మరింత కష్టాల్లోకి నెట్టనున్నాయి. అందుకే గతంలో జరిగిన నష్టాలను ప్రజలకు సమగ్రంగా వివరించి, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా కాంగ్రెస్ భారీ ప్లాన్ చేస్తోంది.

కాగ్ రిపోర్టుతో కల్లోలం

ఈ నెల 17న అసెంబ్లీలో కాళేశ్వరంపై శ్వేతపత్రం విడుదల చేసిన కాంగ్రెస్ సర్కారు.. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన విషయాలను సమగ్రంగా వివరించారు. అంతకుముందు కాగ్ ఇచ్చిన రిపోర్టును అసెంబ్లీలో చర్చకు లేవనెత్తడం ప్రజల్లో చర్చకు దారితీసింది. డీపీఆర్ లేకుండానే రూ.25,049 కోట్లు కాంట్రాక్టు సంస్థకు కట్టబెట్టిందని, నిర్వహణ వ్యయం కూడా తక్కువగా చూపారని పేర్కొంది. కాళేశ్వరం కోసం తీసుకున్న అప్పులు పన్నెండేళ్లలో 2.66 కోట్లకు చేరతాయని, అసలు కాకుండా వడ్డీలతో కలిపి రుణాల తిరిగి చెల్లింపులకే రూ.1.41 లక్షల కోట్లు అవసరం అవుతాయని లెక్క తేల్చారు. నిర్వహణ ఖర్చులు, వడ్డీ పెరుగుదల, విద్యుత్ ఛార్జీలు, మరమ్మతులు కలిపితే ప్రాజెక్టు రాష్ట్రానికి గుదిబండగా మారుతుందని కాగ్ వెల్లడించడం సంచలనంగా మారింది. ఇలాంటి వివరాలెన్నో అసెంబ్లీలోకి వెళ్లడం బీఆర్ఎస్ పార్టీ ఆత్మరక్షణలో పడేసింది.

సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

మరి కొన్ని రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న సమయంలో నోటీసులు ఇవ్వడం అనే ప్రశ్నలు రేకెత్తిస్తోందని తన లేఖలో వివరించారు. బీఆర్ఎస్ తరఫున తాను ఎన్నికల్లో ప్రచారం చేయాల్సి ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో తాను ఢిల్లీ రావడం వల్ల ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే, 41ఏ నోటీసులను రద్దయినా చేయండి, లేదా వెనక్కి అయినా తీసుకోండి అని కవిత విజ్ఞప్తి చేశారు. ఒకవేళ సీబీఐ తన నుంచి ఏవైనా ప్రశ్నలకు సమాధానాలు కోరుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరయ్యేందుకు తాను అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

దేశంలోనే అతిపెద్ద కేబుల్ బ్రిడ్జి

చేపట్టారు. ఈ బ్రిడ్జికు ఇరువైపులా 2.5 మీటర్ల వెడల్పైన ఫుట్‌పాత్‌లు కూడా ఉన్నాయి. సుదర్శన్ సేతును ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో నిర్మించారు. బ్రిడ్జ్ ఇరువైపులా భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు ఉంచారు. కాగా, ప్రధాని మోదీ నేడు పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఆయన రాజ్‌కోట్‌లోని (గుజరాత్) తొలి ఎయిమ్స్ ఆసుపత్రికి ప్రారంభిస్తారు. ఆ తరువాత ఏపీ, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో ఎయిమ్స్ ఆసుపత్రులను కూడా వర్చువల్‌గా ప్రారంభిస్తారు. ఈ ఐదు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను మొత్తం రూ.6300 కోట్లతో నిర్మించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ గుజరాత్ లోని ద్వారక వద్ద అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాదు, నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించేందుకు ప్రధాని మోదీ ఆక్సిజన్ మాస్కు పెట్టుకుని సముద్ర జలాల్లోకి దిగారు. దీనిపై ఆయన ట్వీట్ చేశారు. "అగాధ జలాల్లో మునిగి ఉన్న ద్వారకా నగరిలో ప్రార్థనలు జరిపేందుకు వెళ్లడం ఒక దివ్యమైన అనుభూతిని కలిగించింది. ప్రాచీన కాలం నాటి ఆధ్యాత్మిక వైభవానికి, కాలాతీత భక్తిభావానికి నేను అనుసంధానించబడ్డానన్న భావన కలిగింది. భగవాన్ శ్రీకృష్ణుడి దీవెనలు అందరికీ లభించుగాక" అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు తన పర్యటన ఫొటోలను కూడా పంచుకున్నారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారతీయుడు మృతి

డొనెట్స్క్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : రష్యాలో సెక్యూరిటీ ఉద్యోగం పేరుతో ఏజెంట్ చేసిన మోసానికి భారతీయ యువకుడు ఒకరు బలయ్యారు. రష్యా ప్రైవేటు సైన్యంలో చేరిన గుజరాతీ యువకుడు ఈ నెల 21న జరిగిన డ్రోన్ దాడిలో మరణించాడు. ఈ దాడి నుంచి తృటిలో తప్పించుకున్న మరో యువకుడు వీడియో సందేశంలో ఈ వివరాలు వెల్లడించాడు. సెక్యూరిటీ ఉద్యోగాలంటే ఆశ పడి వచ్చామని.. తీరా ఇక్కడికి వచ్చాక తమకు ఆయుధాలు ఇచ్చి ఉక్రెయిన్ సరిహద్దుల్లో వదిలేశారని చెప్పుకొచ్చాడు. గతేడాది డిసెంబర్ లో రష్యాకు వచ్చినట్లు తెలిపాడు. కొన్ని రోజులు శిక్షణ ఇచ్చి యుద్ధంలో పాల్గొనేందుకు పంపించారని తెలిపాడు.

ఈ నెల 21న రష్యా ఆక్రమిత డొనెట్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. రష్యా సైనికుల క్యాంపుపై డ్రోన్ ద్వారా బాంబులు జారవిడిచింది. ఆ సమయంలో రష్యా సైనికులతో పాటు అక్కడ భారతీయ యువకులు కూడా ఉన్నారు. సూరత్ కు చెందిన బాధితుడు హేమిల్ అశ్విన్ భాయ్ మంగుకియా తనకు ఇచ్చిన వెపన్ తో షూటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. కర్ణాటకకు చెందిన సమీర్ అహ్మద్ మరో ఇద్దరు భారతీయ యువకులతో కలిసి సెంట్రీ డ్యూటీ చేస్తున్నాడు. ఇంతలో బాంబు పడడంతో దగ్గర్లోని కందకంలో దాక్కున్నట్లు సమీర్ చెప్పాడు. కాసేపటి తర్వాత వెళ్లి చూడగా.. హేమిల్ రక్తపు మడుగులో పడి ఉన్నాడని తెలిపాడు.

హేమిల్ మృతదేహాన్ని వ్యాన్ లోకి ఎక్కించి అక్కడి నుంచి పంపించేశారని చెప్పుకొచ్చాడు. మోసపోయి సైన్యంలో చేరిన తమను ఎలాగైనా కాపాడాలని, రష్యా నుంచి బయటకు తీసుకెళ్లాలని బాధిత యువకులు విదేశాంగ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వీడియో సందేశాన్ని సమీర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అక్కడ చిక్కుకుపోయిన పలువురు భారతీయులు రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు తెలుస్తోంది. కాగా, హేమిల్ మృతిపై తమకు సమాచారంలేదని విదేశాంగశాఖ పేర్కొంది.

రేవంత్ పాత బుద్ధులన్నీ బయటకొస్తున్నయ్

అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడంలేదని, అతడి పాత బుద్ధులన్నీ బయటకు వస్తున్నాయని విమర్శించారు. అసలు... రేవంత్ సీఎం అవుతాడని ముందే తెలిస్తే కాంగ్రెస్ పార్టీకి 30 సీట్లు కూడా వచ్చేవి కావని కేటీఆర్ వ్యంగ్యం ప్రదర్శించారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లే ఊహించలేదని అన్నారు.

అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదని.. లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నాడన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. ఆడబిడ్డలకి రూ.2,500 ప్రతినెలా ఇస్తామన్నారని.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ రూ.4వేల చొప్పున ఇస్తామని చెప్పారని.. ఎలక్షన్ కమిషన్ లెక్క ప్రకారం.. ఒకటి కాదు రెండు కాదు 1.67 లక్షల మంది ఆడబిడ్డలున్నారన్నారు.

తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆరే..

వచ్చిపోయే ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ఒక్కరేనన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరన్నారు. మోదీ హవా లేదని.. ఏం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని ప్రధాని మోదీ గురించి మనమెందుకు ఆలోచించాలన్నారు. కృష్ణానదిపై ఉన్న

నీళ్లన్నింటిని కేఆర్ఎంబీకి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. నల్లగొండలో పార్టీ మీటింగ్ పెడితే దెబ్బకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేఆర్ఎంబీకి ఇయ్యలేనని తీర్మానం పెట్టిండన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. అందుకే ఏ రోజు అయినా ఈ గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడబడతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి పూర్వవైభవాన్ని సాధించుకుందామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్‌తో నడిపిద్దామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మళ్లీ గెలిపిస్తారన్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు.

అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- కర్ణాటక నుంచి మదనపల్లి వస్తున్న స్పార్పియో వాహనం
- తొలుత ఇద్దరు పాడి రైతులను ఢీకొట్టిన వైనం, రైతులు మృతి
- అనంతరం ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టిన స్పార్పియో
- స్పార్పియోలోని ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

అన్నమయ్య : మదనపల్లి-బెంగళూరు జాతీయ రహదారి నెత్తురోడింది. ఐదుగురు మృత్యువాత పడ్డారు. వేగంగా వెళుతున్న స్పార్పియో వాహనం తొలుత చంద్ర, సుబ్రహ్మణం అనే ఇద్దరు పాడి రైతులను ఢీకొట్టింది. దాంతో ఆ రైతులు ఇద్దరూ ఘటన స్థలంలోనే మరణించారు. అనంతరం స్పార్పియో వాహనం... ఎదురుగా వస్తున్న ఓ లారీని ఢీకొట్టింది. దాంతో స్పార్పియోలోని ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. మదనపల్లి మండలం బార్లపల్లె వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. స్పార్పియో వాహనంలో మృతి చెందిన వ్యక్తులను విక్రమ్, శ్రీను, తిలక్ గా గుర్తించారు. స్పార్పియో వాహనం కర్ణాటక నుంచి మదనపల్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్పార్పియోలోని ఇద్దరు వ్యక్తులకు గాయాలు కాగా, వారిని

మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా, స్పార్పియో డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

ఐఎన్ఎల్డీ హర్యానా చీఫ్ నఫే సింగ్ రాఠీపై కాల్పులు

చండీగఢ్: ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్డీ) పార్టీకి చెందిన హర్యానా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నఫే సింగ్ రాఠీ కారుపై గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. బులెట్ల గాయాలైన ఆయన అక్కడికక్కడే మరణించారు. హర్యానాలోని ఝజ్జర్ జిల్లాలో ఆదివారం ఈ ఘటన జరిగింది. బహదూర్‌గఢ్‌లోని బరాహి గేట్ సమీపంలో హ్యుందాయ్ ఐ10లో ఉన్న షూటర్లు నఫే సింగ్ ప్రయాణిస్తున్న కారుపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి పారిపోయారు. ఈ కాల్పుల్లో నఫే సింగ్‌తోపాటు ఆ కారులో ఉన్న మరో ఇద్దరు పార్టీ నేతలు మరణించారు. ముగ్గురు భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. కాగా, కాల్పుల సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నఫే సింగ్ కారుకు అనేక బుల్లెట్ల రంధ్రాలు ఉండటాన్ని పరిశీలించారు. హంతకులను అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలు ప్రయత్నిస్తున్నాయని పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

తెలంగాణలో 17 స్థానాలు మావే

మెదక్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : జిల్లా తూప్రాన్ లో ఇవాళ నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో 17కి 17 స్థానాలు బీజేపీ గెలవడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాదులో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీని కూడా ఓడిస్తామని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు ఎన్నికల తర్వాత విదేశాలకు వెళ్లిపోతారని, కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు ఓటేసినా, బీఆర్ఎస్ కు ఓటేసినా ఆ ఓటు వృథా అయినట్టేనని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. ఇటీవల కొన్ని నామినేటెడ్ పోస్టుల్లో కొనసాగుతున్న వారు కొందరు స్వచ్ఛందంగా రాజీనామా చేయగా, కొందరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగించింది. ఈ నేపథ్యంలో ఆయా ఖాళీల్లో కొత్త వారిని నియమిస్తోంది.

తాజాగా, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్ రెడ్డిని నియమించింది. ఈ నియామకంపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎమ్.హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవికి కేబినెట్ హోదా ఉంటుంది. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిలో కె.శ్రీనివాస్ రెడ్డి రెండేళ్ల పాటు కొనసాగుతారు.

ఇప్పటివరకు అల్లం నారాయణ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన స్థానంలో కె.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపడతారు. శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక సంపాదకుడిగా ఉన్నారు. ఆయన గతంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) సెక్రటరీ జనరల్ గానూ, విశాలాంధ్ర పత్రిక ఎడిటర్ గానూ వ్యవహరించారు.

సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా ఆర్టీసీ విలీనానికి సంబంధించి అపాయింట్‌మెంట్ డే ప్రకటించలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింటెడ్ డే అమలు చేయాలన్నారు. ప్రభుత్వంతో విలీనం చేస్తూ తక్షణం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు సర్వీసులతో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై భారం పడుతుందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఇవ్వాలన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. 2013 పీఆర్సీ బాండ్స్‌కు పేమెంట్ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని.. బాండ్స్‌కు అనుగుణంగా నగదు చెల్లింపులు చేయాలన్నారు.

తెలంగాణలో 6 లోక్‌సభ స్థానాలకు

అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ

హైదరాబాద్,(జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ తెలంగ

గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి రూ. 125 కోట్లు

- కొయ్యూరు రుద్రారం డబుల్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్లు మంజూరు

మంథని, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గోదావరి నది పై శివారం వరకు వంతెన నిర్మాణానికి రూ. 125 కోట్లు, కొయ్యూరు నుండి రుద్రారం వరకు డబల్ రోడ్డు 20 కోట్ల రూపాయల నిధులను ఈ ప్రాంత ఎమ్మెల్యే ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మంథని పట్టణ ప్రాంత అభివృద్ధికి వంతెన నిర్మాణంతో పెద్దపల్లి, మంచిర్యాల రెండు జిల్లాల మధ్య రాకపోకలు దూరం తగ్గి... వర్తక వాణిజ్యాలు పెరగనున్న దిశలో ప్రజలు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మళహార్ రావు మండలం కొయ్యూరు నుండి రుద్రారం కు 13 కిలోమీటర్లు డబుల్ రోడ్డు వేయడానికి 20 కోట్ల రూపాయలు మంజూరు జరిగింది, మంథని నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్న దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మేడారం మహాజాతరలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం

- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- జాతర విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఉద్యోగికి ప్రత్యేక ధన్యవాదాలు

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): ఆదివారం మేడారం శ్రీ మేడారం సమ్మక్క సారమ్మ మహా జాతరలో విధులు నిర్వర్తించిన అధికారులకు మేడారం అమ్మవార్ల గద్దేల ప్రాంగణం లో మంత్రి సీతక్క చిరు సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు గోపాల్, డీఎస్పీ రవీందర్ లను శాలువా, మెమెంటో లతో మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన శ్రీ సమ్మక్క సాలమ్మ మహా జాతరను విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఉద్యోగి పనితీరు ప్రశంసనీయమని అన్నారు. జాతరలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఇతర జిల్లాల ఉద్యోగులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అహర్నిశలు కష్టపడ్డ 20శాఖలకు చెందిన అధికారుల పనితీరు అభినందనీయం అని జాతర లో ఉద్యోగులు తమ అనుభవాన్ని ఒక లేఖ రూపం లో అందించాలని వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అదించడానికి మి సూచనలు సలహాలు పాటిస్తామని అన్నారు. వచ్చే జాతరలో శాశ్వత అభివృద్ధి పనులతో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు జరుగుతుందని తెలిపారు. జాతర ముగిసిన అనంతరం కుడా భక్తుల రద్దీ కొనసాగుతుందని ముఖ్యంగా జాతర ముగిసిన అనంతరం పారిశుద్ధ్య పనులు మేడారం పరిసర ప్రాంతాల్లో నిరంతరం జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులు మంత్రి సీతక్క ను శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి అలెం అప్పయ్య, పంచాయతీ అధికారి వెంకయ్య, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ , స్థానిక రెవెన్యూ అధికారి రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు 'సాహిత్య ప్రభలు' అందించిన శంకరమంచి

పాలకుర్తి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాహితీవేత్త నవోదయ అధ్యాపకులు డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ తాను రచించిన సాహిత్య ప్రభలు అనే గ్రంథాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు శనివారం అందించారు. ఈ సందర్భంగా రచయిత శంకరమంచిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి, నవోదయ అధ్యాపకులు డి.ప్రభాకర్, ఎ.కోటేశ్వర్, చిత్రకళోపాధ్యాయులు సయ్యద్ జియావుద్దీన్‌లు పాల్గొన్నారు.

సీసీఎస్ సీఐ సాహసం

- జంపన్న వాగులోకి దిగి మృతదేహాన్ని వెలికితీత

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి25(జనం సాక్షి): మేడారం జాతర సందర్భంగా కాలాడేరా మలక్పేట్ హైదరాబాద్ కి సంబంధించిన రోహిత్ లాల్ తండ్రి మున్నా లాల్ 21 సంవత్సరాలు అను వ్యక్తి స్థానిక తన స్నేహితునితో కలిసి చిలకలగుట్ట వెనుక భాగంలో ఉన్న దయ్యాల మడుగు అనే ప్రదేశంలో ఈత గొడుతూ ప్రమాదవశాత్తు మృతిచెందగా సమాచారం అందుకున్న ఎస్సై ఇన్స్పెక్టర్ కిరణ్ సిసిఎస్ సిఐ శ్రీనివాస్ సాహసోపేతంగా జంపన్న వాగులోకి స్వయంగా దిగి రెండున్నర గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని వెలికి తీసి తమ బంధువులకు అప్పగించారు. అనంతరం ములుగు ఏరియా హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా చనిపోయిన రోహిత్ లాల్ వారి బంధువులు ములుగు జిల్లా పోలీస్ వారికి అత్యంత ధైర్య సాహసోపేతాలు ప్రదర్శించి మృతదేహాన్ని వెలికి తీసి తమకు అప్పగించిన సీఐ కిరణ్ సీఐ శ్రీనివాస్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

వాట్సాప్‌లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు

- నందెల్లి మహిపాల్ అనుచరుడు తాండ్ర సతీష్‌పై 2టౌన్‌లో కేసు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) : కొత్తపల్లికి చెందిన భూవివాదం కేసులో బిఆర్ఎస్ నాయకుడు, ఉమ్మడి జిల్లా ఒలింపిక్స్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు గత మంగళవారం రోజు అరెస్టు చేసి జైలుకు పంపిన విషయం విధితమే. ఇదిలా ఉండగా అరెస్టు అనంతరం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామానికి చెందిన నందల్లి మహిపాల్ అనుచరుడైన తాండ్ర సతీష్ (తండ్రి రాజమల్లు) వయసు 29 సంవత్సరాలు నందెల్లి మహిపాల్ అన్న యువసేన అనే వాట్సప్ గ్రూపు నందు అతని అరెస్టును ఉద్దేశించి ఎవరు బాధపడవద్దని 14 రోజుల రిమాండ్ తర్వాత మళ్లీ అన్న బయటకు వస్తాడు కదా, మహా మహా నాయకులు జైలు లో ఉండి తమ కార్యకలాపాలు చేశారు. మన తెలుగు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, జైలు జీవితం గడిపారని దానిని భూతద్దంలో చూడాల్సిన పని లేదని మహిపాల్ అన్న మళ్లీ బయటకు వస్తాడని ఎవరికి ఇవ్వాల్సిన రిటర్న్ గిఫ్టులు వారికి ఇస్తాడని ఎవరు కూడా అధైర్య పడవద్దు, సహనంతో ఉండండని జయహో మహిపాల్ అన్న అని ఇతరులను రెచ్చగొట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినందున గత గురువారం రోజు కరీంనగర్ టూ టౌన్ పోలీసులు తాండ్ర సతీష్ పై పలు ఐపీసీ సెక్షన్ల 153, 505(2), 506 కింద కేసు నమోదు చేశారని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ మాట్లాడుతూ... శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా లేదా ఇతరుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా, ఇతరులను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా వేదికలయిన వాట్సప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్లు పై కరీంనగర్ పోలీసుల నిరంతర నిఘా కొంసాగుతుందని అనుచిత పోస్టులు పెట్టిన వారిపై చట్ట ప్రకారం వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యాదాద్రి క్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ వద్దిరాజు

యాదాద్రి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి దివ్య క్షేత్రాన్ని సందర్శించారు. ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి, ఆప్తమిత్రుడు మరికల్ పోత సుధీర్ కుమార్-సమంతలతో కలిసి యాదాద్రి (యాదగిరిగుట్ట) ఆదివారం ఉదయం దివ్య క్షేత్రాన్ని సందర్శించి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వేద పండితులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర, వారి కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, సుధీర్ కుమార్ తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు కండువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న వారిలో సుధీర్ కుమార్ కూతురు అపూర్వ, గంగాభవాని కుమారులు సనవ్, సౌరవ్ తదితరులు ఉన్నారు.

యాచకుడి మృతి ఘటనపై ట్విట్టర్లో సీఎంకు ఫిర్యాదు

- డిప్యూటీ తాసిల్దార్‌పై డిజిపి, డీఐజీ, సీపీలకు ఫిర్యాదు
- తప్పు చేసిన వ్యక్తికి అండగా నిలుస్తున్నారని ఆరోపణ

ఆర్మూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి): ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి చౌరస్తా వద్ద డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ యాచకుడిని తన్ని చంపిన ఘటనలో రిమాండ్ లో జాప్యం జరుగుతుందని నిందితుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆవేజ్ సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ డిజిపి రవి గుప్తా, సిపి కల్మేశ్వర్ లకు ట్విట్టర్ లో ఫిర్యాదు చేశాడు. గత మూడు రోజులుగా నిందితుడైన డిప్యూటీ తాసిల్దార్ తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఇట్టి ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సరైన న్యాయం జరగాలని ట్విట్టర్లో పేర్కొన్నారు. అదేవిధంగా తన ఉద్యోగానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా హైకోర్టులో ఆంటీ స్పేటరీ బెయిల్ కొరకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాల తనిఖీలు

తాండూరు ఫిబ్రవరి 25(జనంసాక్షి) : తాండూరు, వికారాబాద్ రైల్వే స్టేషన్లలో భద్రత తనిఖీలు చేపట్టారు. ఆదివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాల మేరకు బీడీ టీంతో పాటు డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు ముమ్మరంగా పరిశీలన చేశారు. తాండూరు రైల్వే స్టేషన్, వికారాబాద్ రైల్వే స్టేషన్లలో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చే పోయే ప్రయాణ రైళ్లలో కూడా బోగీలను పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అవాయించనీయ, అనుమానాస్పద ఘటనలకు జరగకుండా అప్రమత్తంగా తనిఖీలు కొనసాగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎక్కడైనా అనుమాస్పద సంఘటనలు, వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఆయా బృందాలతో పాటు రైల్వే పోలీసులు సహకరించారు.

జర్నలిస్టు శంకర్‌పై హత్యాయత్నం వెనుక సీఎం రేవంత్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడిన జర్నలిస్టు శంకర్ ను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు, ఆయనపై జరిగిన దాడికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టు శంకర్ పైన ఎట్లాంటి హాని జరిగినా దాని పూర్తి బాధ్యులు రేవంత్ రెడ్డి అవుతారని కేటీఆర్ హెచ్చరించారు. కొడంగల్ లో రైతులకు సంబంధించిన భూముల కబ్జాల విషయాన్ని బయటకు తీసుకువచ్చినందుకే జర్నలిస్టు శంకర్ పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. నిజాలను నిర్భయంగా బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న శంకర్ పైన, రాజ్యాన్ని అడ్డుపెట్టుకొని, పోలీసులను అడ్డుపెట్టుకొని అంతమొందించాలన్న ఈ ప్రభుత్వ ప్రయత్నం అదృష్టవశాత్తు విఫలమైందన్నారు. భవిష్యత్తులో శంకర్ పైన దాడులకు తెగబడితే ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. శంకర్ పైన పకడ్బందీగా గత కొద్ది రోజులుగా రెక్కి నిర్వహించి మరీ పదుల సంఖ్యలో వచ్చిన కాంగ్రెస్ గుండాలు ఆయనను అంతమొందించే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థానికులు, సీసీ కెమెరాల సాక్ష్యంగా ఉండడంతో వారి కుట్ర ఫలించలేదన్నారు. శంకర్ లేవనెత్తుతున్న ప్రశ్నలను తట్టుకోలేకనే ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయన పైన దాడికి తెగబడిందని ఆరోపించారు. శంకర్ ను అంతమొందించేందుకు భౌతికంగా దాడి చేసినా, స్థానిక పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయకుండా అలసత్వం పక్షపాతం చూపించారన్నారు. పోలీసుల పక్షపాత వైఖరిపైన ప్రధాన ప్రతిపక్షంగా అవసరమైన కార్యాచరణ చేపడతామన్నారు. ఈ విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాష్ట్ర డిజిపిని కేటీఆర్ కోరారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంపైన అడ్డగోలుగా మాట్లాడినా, ప్రభుత్వంపైన అనేక అసత్య ప్రచారాలు చేసినా, పది సంవత్సరాలపాటు ప్రభుత్వంలో ఉన్న ఏనాడు కూడా భౌతిక దాడులకు పాల్పడలేదని కేటీఆర్ గుర్తు చేశారు. జర్నలిస్టు శంకర్ ను అంతమొందించే ప్రయత్నం చేసినా, గతంలో మాట్లాడిన జర్నలిస్టు సంఘాలు ఈరోజు మౌనంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అయితే ఈ రోజు జర్నలిస్టు శంకర్ కి జరిగిన పరిస్థితి, రేపు అందరూ జర్నలిస్టులకు జరిగే ప్రమాదం ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వ అణచివేత చర్యలపైన స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈరోజు సాయంత్రం తుర్కయంజల్ లోని శంకర్ ఇంటికి వెళ్లిన కేటీఆర్, ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు శంకర్ని పరామర్శించి భరోసాని ఇచ్చారు.

మానుకోట ఏఎంసీ చైర్మెన్ రేసులో మాజీ ఎంపీటీసీ

- కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలు అనుభవంతో మాలోత్ లింగ్యా నాయక్

డోర్నకల్/కురవి, ఫిబ్రవరి 25(జనం సాక్షి) మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మాలోత్ లింగ్యా నాయక్ కు ఇవ్వాలి. కురవి మండలం లింగ్యాతాండ(బి) గ్రామంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాలోత్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నూకల రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి హయాంలో మా తండ్రి మాలోత్ రామోజీ నాయక్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేశారని అన్నారు. మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న హయం నుండి సుమారు 40 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తూ అనుభవం ఉన్న సీనియర్ నాయకులుగా ఉమ్మడి గ్రామపంచాయతీ బలపాల ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడుగా, రెండుసార్లు సర్పంచ్ పదవిలో పోటీ చేసి పరాజయం చెందాను. అయినా వెనుకాడకుండా కాంగ్రెస్ పార్టీ మీది ఉన్న అభిమానంతో ప్రజా సేవ చేయాలని దృఢథంతో ప్రజాసేవే మార్గంగా ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో మరోసారి బలపాల గ్రామ ఎంపీటీసీగా పోటీ చేసి విజయం సాధించి ఎంపీటీసీల కురవి మండల పోరం అధ్యక్షుడిగా పదవి చేపట్టానని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఇప్పటివరకు పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ గెలుపు కోసం ముఖ్య నాయకులు మాజీ ఎంపీటీసీ మాలోత్ లింగ్యా నాయక్ అహర్నిశలు కృషి చేశారు. నిరంతరం పార్టీ కోసం కృషి చేస్తూ కష్టపడి పని చేసిన వాళ్ళకి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి, మానుకోట శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్, ప్రభుత్వ సలహాదారులు మాజీ ఎమ్మెల్యే ఎం నరేందర్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అందరూ సహకరించి మానుకోట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీతోపాటు వ్యవసాయంలో కూడా అనుభవం ఉన్న వ్యక్తి మాలోత్ లింగ్యా నాయక్ కు ఇవ్వాలని ఆయన కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
26 ఫిబ్రవరి 2024

విప్లవ శ్రేయోభిలాషి రామకృష్ణారెడ్డి

నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాస్వామిక ఉద్యమాలకు తన పరిధిలో నిర్విరామంగా కృషి చేసిన ప్రజా ఉద్యమాల పక్షపాతి విప్లవ శ్రేయోభిలాషి, నవ్య ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుడు మరియు ఉత్తమ పబ్లిషర్ కామ్రేడ్ అరికట్ల రామకృష్ణారెడ్డి (ఆర్.కె) తన 62 సంవత్సరాల వయసులో ఈ ఫిబ్రవరి 16 నాడు అనారోగ్యంతో మరణించడం విషాదకరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం గుమ్మసంపాడు గ్రామంలో అరికట్ల సుబ్బారెడ్డి, సుబ్బమ్మ దంపతులకు గల నలుగురు సంతానంలో మూడవ సంతానంగా అరికట్ల రామకృష్ణారెడ్డి 1962, మే 2 నాడు జన్మించారు.

అరికట్ల రామకృష్ణారెడ్డి (ఆర్.కె) మాచర్లలో ఇంటర్ పూర్తి చేసిన పిదప హైదరాబాద్ లో ప్రింటింగ్ టెక్నాలజీ కోర్సుని అభ్యసించారు. కమ్యూనిస్ట్ కుటుంబ ప్రభావం వల్ల ఆయన విద్యార్థి దశలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) లో చాలా క్రియాశీలమైన ఉద్యమాలు నిర్వహించారు. ప్రింటింగ్ టెక్నాలజీ కోర్సుని అభ్యసిస్తున్న కాలంలోనే ఆయనకు వి. సంధ్యతో పరిచయం ఏర్పడడం గమనార్హం. అలా విద్యార్థి దశలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ద్వారా మొదలైన వారి స్నేహం క్రమంగా ప్రేమగా పరిణమించడంతో వారు 1991 లో జీవిత సహచరులయ్యారు.

రామకృష్ణారెడ్డి 1991 లోనే స్వంతంగా ప్రింటింగ్ ప్రెస్ ని నెలకొల్పి ముద్రణలో సరికొత్త పోకడలను అందించారు. ఆయన కష్టకాలంలో సమసమాజ స్థాపిక సామాజిక మరియు సాంస్కృతిక సంస్థల వారిని ఎందరినో ఆదుకుని ప్రగతిశీల సాహిత్యాన్ని ముద్రించి వెలుగులోకి తీసుకురావడంలో నిరూపమాన కృషి చేశారు. ఒక దశలో ఆయన రాజ్య నిర్బంధానికి గురై ఎన్నో అవస్థలు ఎదుర్కొన్ననూ వాటన్నింటిని అధిగమించి తన చివరి శ్వాస దాకా పీడిత ప్రజానీకం వైపు నిలబడ్డారు. రామకృష్ణారెడ్డి ప్రింటింగ్ ప్రెస్ కార్మికులను సంఘటితపరచి వారి సమస్యలపై నిరవధికంగా ఉద్యమించారు. రామకృష్ణారెడ్డి కవి గాను, రచయిత గాను మరియు కార్టూనిస్ట్ గాను ఇలా విభిన్న రంగాలలో పేద ప్రజాపక్షం వహించారు. తాను తుది శ్వాస విడిచే వరకు అనుక్షణం ఆయన తన జీవిత సహచరి వి.సంధ్యకు మహిళా సంఘం కార్యక్రమాల అవసరాల నిమిత్తం స్వంత ఖర్చులతో అన్ని రకాలుగా అండగా ఉండి ఆదర్శంగా నిలవడం గొప్ప విషయం. నేడు ఆమె ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) లో జాతీయ కన్వీనర్ గా క్రియాశీలంగా పనిచేయడానికి ఆయన ఎంతగానో దోహదపడ్డారు అని ఖచ్చితంగా చెప్పవచ్చు. సమసమాజ స్వప్నం కోసం తన పరిధిలో అనుక్షణం కృషి చేసి అనారోగ్యంతో మృత్యువు ఒడి చేరిన విప్లవ శ్రేయోభిలాషి అరికట్ల రామకృష్ణారెడ్డి మరణం ప్రగతిశీల ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరనిలోటు. ఈ సందర్భంగా ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను.

జేజేసీపీ బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
9493319690

'న్యాయ'యాత్రకు నీరాజనాలు!

దేశం లో ఆగ్రా ఒక ప్రేమ, ఆప్యాత గల నగరంగా పిలువబడుతుంది. ఆగ్రా ఆదివారం రాహుల్ గాంధీ న్యాయ యాత్ర ను చారిత్రకం చేసేసింది. ఆగ్రా ప్రజలు పెద్ద ఎత్తున యాత్రలో పాల్గొనడం విశేషంగా పేర్కొనవచ్చు! ఆగ్రా చరిత్ర లో ఇంత పెద్ద భారీ యాత్ర జరుగలేదు, అంటున్నారు. ఈ యాత్ర ఒక నూతన రాజకీయ చరిత్రను లిఖిస్తుంది అంటే అతిషయోక్తి కాదు! సామాన్యులలో ఆదివారం న్యాయ యాత్ర పైన సరికొత్త ముద్ర ను వేసిందని పేర్కొనవచ్చు!

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ న్యాయ యాత్ర ప్రస్తుతం ఉత్తర్ ప్రదేశ్ లో కొనసాగుతున్నది. ఈ భారత్ జోడో యాత్ర లో ఆదివారం సమాజ్ వాది పార్టీ నేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడ పాల్గొనడం తో ప్రత్యేకతను సంతరించుకున్నది అని పేర్కొనవచ్చు!యూపీ లో సమాజ్ వాది పార్టీ తో కుదిరిన పార్లమెంట్ సీట్ల ఒప్పందం నేపథ్యంలో లో అఖిలేష్ యాదవ్, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కలిసి పాల్గొని మాట్లాడడం విశేషం!ఈ పరిణామం తప్పనిసరిగా బీజేపీ కి ఇబ్బంది కలిగే విషయమే అంటే అతిషయోక్తి కాదు! దేశంలో అత్యధిక 80 పార్లమెంట్ సీట్లు ఉన్న ఉత్తర్ ప్రదేశ్ లో జరిగిన సభలో ఇప్పుడు ఇండియా కూటమి నేతలు కలిసి పాల్గొనడం తో ఆయా పార్టీ ల లో నూతన జోష్ కనిపించింది. విద్వేషం ను ప్రేమ ఒక్కటే 'ధీ 'కొనగలదని రాహుల్ ఈ కార్యక్రమం లో పేర్కొనడం, ఇదే విషయాన్ని అఖిలేష్ యాదవ్ కూడ పేర్కొనడం తో ప్రభావం కనిపిస్తున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యాత్రలో జనం పాల్గొనడం కనిపించింది. బీహార్ లో ఆర్జెడి నేత, మాజీ ఉప సీఎం తేజస్వి యాదవ్ కూడ పాల్గొనడం చూసాము. రాహుల్ తో పాటు ప్రియాంకా గాంధీ కూడ పాల్గొంటున్నారు. ఈ యాత్ర ప్రభావం తప్పనిసరిగా కనిపిస్తున్నది. ఓపెన్ టాప్ వాహనం లో రాహుల్, అఖిలేష్ కలిసి పాల్గొన్న సీన్ అద్భుతమైనది గా పేర్కొనవచ్చు!ఇసుక వేస్తే రాలేనంతగా జనం యూపీ లో ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.అధికార పార్టీ అయిన బీజేపీ కి న్యాయ యాత్ర ఒక సవాల్ గా మారే పరిస్థితి కనిపిస్తున్నది. ఆదివారం ఫిబ్రవరి 25,2024 యూపీ లో గుర్తుండి పోయేది గా ఉంటుంది. మొత్తానికి ఇతర రాష్ట్రాలలోనూ ఇలాగే ఇండియా కూటమి కలిసి ఉంటే బీజేపీ కి ఎన్నికల్లో కష్టమే!అనక తప్పదు!సమాజ్ వాది పార్టీ, కాంగ్రెస్ పార్టీ కలిసి ఉంటే బీజేపీ ని యూపీ లో మట్టి కరిపించడం పెద్ద సమస్య కాదు! ఇప్పుడు అక్కడ ఆ రాజకీయ వాతావరణం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది!పేపర్ లీక్లకు వ్యతిరేకంగా నిరుద్యోగుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యం, నిరుద్యోగులకు ఇండియా కూటమి మద్దతు ఇస్తుండడం కూడ వల్ల యువత భారీగా న్యాయ యాత్రలో కనిపించారు. మన కంటి చూపు ఎంతవరాదాక పోతుందో, అంత దూరం దాకా జనం క్రిక్కిరిసి పోయి కనిపించారు.ఇండియా కూటమి ఈ జోష్ ను ఇలాగే ఉంచడానికి కృషి చేయాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ముస్లిం స్త్రీ-చైతన్యం

నేటి పురుషాధిక్య వ్యవస్థలో అన్ని సమాజాల్లోనూ స్త్రీలు వివక్షత ఎదుర్కొంటున్నారు.కేవలం ముస్లిం స్త్రీలు మాత్రమే అణిచివేతకు గురవుతున్నారనేది దుష్ప్రచారం మాత్రమే.ముస్లిం స్త్రీల సామాజిక వెనుకబాటుతనానికి మూల కారణం అవిద్య."ధర్మం ప్రకారం పురుషునికి గల అన్ని హక్కులు మహిళలకూ వున్నాయని"పవిత్ర ఖుర్ఆన్ ఘోషించినా పురుషాహంకారం స్త్రీని కట్టడి చేస్తుంది.ధార్మిక పరిజ్ఞానం లేని కొంతమంది ముల్లాలు జారీచేసే ఫత్వాలు ముస్లిం సమాజంపై అపోహలను పెంచుతున్నాయి.

ఇస్లాం అత్యంత ప్రగతిశీల ధర్మం.వరకట్నాన్ని నిషేధించి స్త్రీ ఆర్థిక భద్రత కొరకు పురుషుడు ఖచ్చితంగా మహర్ చెల్లించాలని చెప్పింది.ఆర్థికంగా పురుషుడిపై ఆధారపడే దుస్థితి నుండి తప్పించేందుకు తండ్రి ఆస్థిలో,భర్త ఆస్థిలో,కుమారుని ఆస్థిలో,సోదరుని ఆస్థిలో హక్కును కల్పించింది.ఆచరణలో ముస్లిం సమాజం విస్మరించటం వల్లే సమస్యలు తలెత్తుతున్నాయి.ఇస్లాం వెలుగులో ముస్లిం పురుష ప్రపంచాన్ని మార్చేందుకు ముస్లిం స్త్రీలు ఉద్యమించాల్సిన అవసరం ఉంది."జ్ఞానార్జన ముస్లిం స్త్రీ,పురుషుల విధియై ఉన్నది"అని బోధించిన దైవ ప్రవక్త ముహమ్మద్(స) బోధను మననం చేసుకుంటూ ముస్లిం స్త్రీల విద్యాభివృద్ధికై కృషి చేయాలి.ముస్లిం స్త్రీలు ధర్మబద్ధమైన అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చూపించవచ్చు.స్వయాన ప్రవక్త(స)సతీమణి ఖతీజా(ర)వ్యాపార బాధ్యతలు నిర్వహించారు. కుమార్తె ఫాతిమా(ర) యుద్ధరంగంలో సైనికులకు సేవలందించారు. మేనత్త సఫియా(ర)కోట గోడ రక్షణకు నిలబడ్డారు. ప్రవక్త కాలంలో ఇస్లాం ఆణిముత్యాలుగా కీర్తించబడ్డ అస్మాసాలెహా(ర)గొప్ప మహిళా నాయకురాలిగా పేరుగాంచారు.రబియా బస్రీ గొప్ప సూఫీ కవయిత్రి గా నిలిచారు.ప్రవక్త కాలంలో లేని ఛాందసం ఇప్పుడే ఆధునిక కాలంలో సైతం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ముస్లిం సమాజంపై వుంది.

ప్రతి పురుషుడు తన గృహంలో ప్రవేశించే ముందు తన భార్యకు సలాం చేసి మరీ వెళ్ళాలని చెప్పి ప్రవక్త ముహమ్మద్(స)పురుషాహంకారాన్ని తుత్తునియలు చేశారు.

రాజరిక వ్యవస్థలో స్త్రీని బానిసగా,ఫ్యూడల్ వ్యవస్థలో పనిముట్టుగా,ఈ ఆధునిక వ్యవస్థలో కేవలం అవయవంగా మార్చిన నేటి పురుష ప్రపంచ కుట్రల్ని స్త్రీ అర్థం చేసుకోవాల్సి వుంది.ముస్లిం స్త్రీలు తమ సంస్కృతిని పరిరక్షించుకుంటూనే హక్కుల కోసం గళమెత్తాలి.జకాత్ సొమ్ముతో ముస్లిం బాలికల విద్య కొరకు మౌల్వీలు నడుం బిగించాలి.చేతి వృత్తుల నైపుణ్యం మెరుగు పర్చేందుకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి.అప్పుడే ముస్లిం స్త్రీలలో సామాజిక చైతన్యం,ఆర్థిక స్వావలంబన పెంపొందుతాయి.

-కవి కరీముల్లా

రుసుముల పేర హాల్ టికెట్లు నిలిపివేయొద్దు

తెలంగాణ రాష్ట్రంలో ఎల్లుండి(బుధవారం) నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. అయితే పరీక్షలు వేళ కళాశాల ఫీజు(రుసుములు) చెల్లించలేదని విద్యార్థుల హాల్ టికెట్లను ఇవ్వకుండా యజమాన్యం నిలిపివేసే సందర్భాలు, అవకాశాలున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు అలాంటి ధోరణి కనపరచరాదు. దానివల్ల విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతుంటారు. మానసిక ఒత్తిడికి లోనవుతుంటారు. అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇటు హాల్ టికెట్ రాలేదని మానసిక వేదనతో కుమిలిపోతుంటారు. దాని వల్ల పరీక్షలను రాయడంలో వారు ఇబ్బందులు ఎదుర్కొంటారు.

అయితే ఇలాంటివి జరగకుండా విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా కలశాలల యజమాన్యం ఎలాంటి ఇబ్బందులకు గురిచేయరాదు. ఫీజు చెల్లించే విషయాలు ఏదైనా ఉంటే కాలేజీల యజమాన్యం పరీక్షల ముందుగానీ, పరీక్షల తరువాతగానీ తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి. అంతేగాని ఎట్టి పరిస్థితుల్లో పిల్లలను పరీక్షల సమయంలో ఇబ్బందులు పెట్టరాదు. విద్యలో వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మెలుగుతూ సహకరించాలి.

తలారి గణేశ్
తెలంగాణ సామాజిక రచయితల సంఘంజిల్లా అధ్యక్షులు,
యాదాద్రి భువనగిరి జిల్లా

సామాజిక జీవన వ్యవస్థతో ముడిపడినది-భాషా సంస్కృతి!

1952 ఫిబ్రవరి 21,బంగ్లాదేశ్ తూర్పు పాకిస్తాన్గా ఉన్న రోజులవి. బెంగాలీలు తమ మాతృభాషపై పరాయి ఉర్దూ భాషను రుద్దిన పాలకులకు వ్యతిరేకంగా చారిత్రాత్మకమైన సమరం చేస్తున్న కాలమిది. ఈ పోరాటం తీవ్రమై పాకిస్తాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. దాంతో ప్రభుత్వం పాశవిక దాడికి పూనుకుంది. నెత్తూరు ఏరులైంది. ముగ్గురు యువకులు (అబ్దుల్ బర్కత్, రఫీఉద్దీన్ అహ్మద్,షాషియుర్ రహమాన్) అక్కడికక్కడే అశువులు బాశారు. అప్పటినుంచి ఫిబ్రవరి 21 'మాతృభాషా' ఉద్యమ అమరవీరుల దినమైనది.

1971 తరువాత సరిగ్గా 20ఏళ్ళకు తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్గా అవతరించింది.ఒక మాతృభాషాఉద్యమం జాతీయోద్యమంగా మారి ఒక నూతన ప్రజాస్వామిక మాతృదేశానికి పురుడుపోయడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన అపురూపమైన విషయం.ఇంతటి మహత్తర చారిత్రక దినాన్ని అంతర్జాతీయ మాతృభాషా దినంగా గుర్తించమని బంగ్లాదేశ్ ప్రభుత్వం 'యునెస్కో (ఐక్యరాజ్య సమితి' విద్యా వైజ్ఞానిక సంస్థ) ను కోరడం, పలుదేశాలు దీన్ని ముక్తకంఠంతో బలపర్చడంతోయునెస్కో అంగీకరించింది. 1999 నవంబరు 17న యునెస్కో చేసిన తీర్మానంతో ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినమైనది. ఈ రోజువెనుక ఇంత చరిత్ర ఉంది. ఈ చరిత్ర వెనుక ఆవేశం ఉంది. ఆ ఆవేశానికి మాతృభాషను ప్రేమించే హృదయం ఉంది. ఇప్పుడు మాతృభాష గురించి విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. దాని ప్రాధాన్యతను గురించి పరిశోధనలు, పరిశీలనలు, ఉద్యమాలు జరుగుతున్నాయి. మేధావులు భాష మానవ హృదయ స్పందనలకే కాదు, మేధో వికాసానికసైతం దోహదపడుతుందని నిర్ధారించారు. మనిషిని సంపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దేది "మాతృభాషే'. మానవుడు మాతృభాషలోనే పరిసరాలతో మమేకమవుతాడు, ప్రపంచాన్ని అర్థం చేసుకుంటాడు. మాతృభాషలో పట్టు సంపాదించడం ద్వారా ఇతర భాషలను సులభంగా అర్థం చేసుకుంటాడు. వాటిపై గూడా పట్టు సాధిస్తాడు.

తన స్వంత భాషను సుసంపన్నం చేసుకోవడంలోనే జాతి సంస్కృతి సురక్షితమై ఉంటుంది. ఒక జాతి హృదయం 'భాష'. ఒక జాతి శ్వాస 'భాష'. 'భాష' ను అంతరింపజేసుకోవడం అంటే జాతిని అంతరింపజేసుకోవటమే, పరాధీనం జేసుకోవటమే. పరభాషల అధిపత్య ధోరణుల వల్ల మాతృభాషలు మృతభాషలుగా మారుతున్నాయని, ప్రపంచంలో 6 వేల భాషలుండగా గత శతాబ్ద కాలంలో దాదాపు 3వేల భాషలు మృతభాషలుగా మారాయని, అందువల్ల మాతృభాషలను పరిరక్షించుకోవాలని, ఏటా ఫిబ్రవరి 21 నాడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రపంచ ప్రజలంతా తప్పక జరుపుకోవాలని యునెస్కో నొక్కి చెప్పడం జరిగింది. ఏ భాషలోనైనా 30 శాతం మంది పిల్లలు ప్రాథమిక విద్యను మాతృభాషలో అభ్యసించకుంటే ఆ భాష క్రమేపి మృతభాషగా మారే ప్రమాదముందని 'యునెస్కో హెచ్చరించింది. ప్రస్తుతం ఆ కోవలో తెలుగు భాష కూడా ఉండటం విచారకరం,

1975 వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 5ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి ఎన్నో అధికార భాష సంఘాలు పనిచేశాయి, మరెన్నో ఉపసంఘాలు నియమించారు, ప్రతి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవము నాడు, తెలుగు భాషా దినోత్సవము నాడు, పాలకులు వేదికలనెక్కి ఎన్నో హామీలు గుప్పించారు, కాని మాతృభాష అభివృద్ధిదిశగా అడుగులు పడలేదు, ఇప్పటికైన తెలుగు రాష్ట్రాలలో బోధనా భాషగాను, పాలనాభాషగాను తెలుగు భాషను అమలు చేసిననపుడే తెలుగు భాష మృతభాషగా మారే ప్రమాదం తప్పుతుంది. కనుక ఈ ఆశయ సాధనలో ప్రజలంతా పాల్గొని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవలసిందిగా కోరుతున్నాము.

2.తమ మనుగడకు మూలమైన భాషను రాజ్యాంగం గుర్తించాలని చేసిన పోరాటమే మాతృభాషా దినోత్సవానికి దారితీసింది .బెంగాల్ ప్రజల బెంగాలీ భాషను పార్లమెంటు గుర్తించాలని చేసిన పోరాటం, జరిగిన బలిదానాలు భాష కోసం జరిగిన మహోద్యమం.మనుగడ కోసం పోరాటం అనివార్యమని , ఆత్మగౌరవాన్ని కొనసాగించాలని చెప్పేదే ఈ పోరాటం ఉనికి కోసం భవిష్యత్తు పోరాటాలకు నాంది కావాలి

ప్రాంతాలు తమ అస్తిత్వానికి నిదర్శనమైన భాష మనుగడకు పట్టు పట్టడం కనీసమైన ధర్మం. అలాగే ఆధిపత్య ప్రాంతాల నుండి కొన్ని ప్రాంతాలు స్వేచ్ఛను కోరుతాయి , దేశాలు స్వాతంత్రాన్ని ఆకాంక్షిస్తాయి , అదే సందర్భంలో సామ్రాజ్యవాద ధోరణికి అడ్డుకట్ట వేయడానికి దేశాలు కూటములు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు కూడా నిరసన ప్రకటించవలసిన అవసరం ఉన్నది. ఈ క్రమంలోనే బంగ్లాదేశీయుల మాతృభాష అయిన బెంగాలీ భాషను పాకిస్తాన్ పార్లమెంటు గుర్తించాలని ఆమోదించాలని చేసిన పోరాటం హింస తత్ పరిణామాల మధ్య పోరాటం ద్వారా నైనా పార్లమెంటును ఒప్పించిన బంగ్లాదేశీయుల విజయగాథ పర్యవసానమే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం అని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇది తరతరాలకు జాతులకు, భాష ఉద్యమాలకు, స్వేచ్ఛ స్వాతంత్రాలకు, ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలుస్తుందని చెప్పడంలో సందేహం లేదు.

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించాలని 1999 ఫి బ్రవరీ21 తేదీన యునెస్కో ప్రకటించింది ఆ ప్రకటన మేరకు 2000 సంవత్సరం నుండి ప్రతి ఏటా ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాష పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ ప్రపంచం ముందు లక్ష్యాన్ని నిర్ధారించడాన్ని మనం గమనించాలి. అయితే మాతృభాషా దినోత్సవానికి ఉన్న పెద్ద చరిత్రలో ప్రపంచంలోని చిన్న పెద్ద భాషలన్నిటిని రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని విశిష్టతను కాపాడుకోవడం ద్వారానే మనం జీవవైవిద్యాన్ని కాపాడుకోగలమని, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే క్రమంలో భాషలను గౌరవించుకోవడం కనీస బాధ్యత అని నొక్కిచెప్పడాన్ని హర్షించవలసి ఉన్నది.

కొంత పోరాట చరిత్రలోకి వెళితే :

1947లో భారతదేశం పాకిస్తాన్ రెండు దేశాలుగా విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ కూడా తిరిగి రెండు భౌగోళిక విభాగాలుగా ఏర్పడింది . ఒకటి తూర్పు పాకిస్తాన్ ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలుస్తున్నాము రెండవది పశ్చిమ పాకిస్తాన్ ప్రస్తుతం పాకిస్తాన్ పేరుతో కొనసాగుతున్నది . సంస్కృతిలోనూ, వినియోగిస్తున్న భాషలోనూ, కలిగి ఉన్న భావజాలంలోనూ భిన్నమైన సంస్కృతి ఉన్న కారణంగా రెండు ప్రాంతాలు వేరువేరుగా ఉన్నప్పటికీ తూర్పు పాకిస్తాన్ పశ్చిమ పాకిస్తాన్ లోని మెజారిటీ ప్రజలు బెంగాలీ లేదా బంగ్లా భాషను ఎక్కువగా మాట్లాడేవారు . 1948లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం రెండు ప్రాంతాలకు కలిపి ఉర్దూను పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించడంతోపాటు మెజారిటీ ప్రజల భాష ఆయన బెంగాలీకి ప్రాధాన్యత కల్పించలేదు . అప్పుడు బెంగాలీ భాష మాట్లాడే ప్రజలు ఉర్దూ తో పాటు బెంగాలీ భాషను కూడా జాతీయ భాషలలో ఒకటిగా పాకిస్తాన్ రాజ్యాంగం ఆమోదించాలని చేసిన డిమాండ్ను తూర్పు పాకిస్తాన్ కు చెందిన వీరేంద్రనాథ్ దత్త 1948 ఫిబ్రవరి 23న పాకిస్థాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తి ప్రభుత్వాన్ని ఆలోచింపజేశారు. అదే సమయంలో తూర్పు పాకిస్తాన్ ప్రజలు తమ డిమాండ్ సాధన కోసం దేశవ్యాప్తంగా నిరసనలు ధర్నాలు ఉద్యమాలతో హోరెత్తించారు. ఈ ఉద్యమాన్ని అనచి వేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించడంతోపాటు ర్యాలీలు ధర్నాలు వంటి పోరాట కార్యక్రమాలను నిషేధించినది. అనాదిగా విశ్వవిద్యాలయ విద్యార్థులు పోషిస్తున్న పాత్ర కీలకమని రుజువు చేసే క్రమంలో ఆనాడు కూడా ఢాకా విశ్వవిద్యాలయం లోని విద్యార్థులు సాధారణ ప్రజల సహకారంతో భారీ ర్యాలీలు సభలు సమావేశాలు చర్చలను కొనసాగించి ప్రభుత్వాన్ని గడగడలాడించినారు. ఓపిక నశించిపోయిన పాకిస్తాన్ ప్రభుత్వము 1952 ఫిబ్రవరి 21వ తేదీన ర్యాలీలో పాల్గొన్న వారిపైన పోలీసు కాలుపులకు ఆదేశించగా ఈ కాల్పుల్లో సలాం ,బర్కాట్, రఫీక్ , జబ్బార్, షఫీయార్ వంటి వీరులు మరణించగా వందలాది మంది ఉద్యమకారులు గాయపడ్డారు. భాషా చరిత్రలో ప్రపంచంలోనే మనుగడ కోసం చేసిన పోరాటాలలో అరుదైన సంఘటన, మాతృభాష కోసం ప్రాణాలను అర్పించడం పాకిస్తాన్ ప్రభుత్వం దమనకాండ విధించడాన్నీ ఆనాటి ప్రపంచం సీరియస్ గా పరిగనించింది . పోలీసుల యొక్క దాడికి నిరసనగా ముస్లిం లీగ్ పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేయడంతో దేశవ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి పడింది. తమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని భావించినటువంటి పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 1954 మే 8 వ తేదీన పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీ భాషను రాష్ట్ర భాషలలో ఒకటిగా ఆమోదిస్తున్నట్టుగా ప్రకటించినది. 1956 లో పాకిస్థాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు ఆర్టికల్ 214లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా గుర్తించడంతో ఈ ఉద్యమానికి తె రపడింది. భారతదేశం యొక్క సహకారంతో పాకిస్తాన్ యొక్క పీడననుండి 19 71 లో బంగ్లాదేశ్ స్వతంత్రం పొందిన తర్వాత బంగ్లాదేశ్ ఏకైక రాష్ట్ర భాషగా బెంగాలీ గుర్తించడం అరుదైన సంఘటన. బంగ్లా ప్రాంతీయ భాషా ఉద్యమం మానవ పరిణామ క్రమంలో భాషా సాంస్కృతిక హక్కులను కాపాడుకునే పోరాటాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునిస్కో ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం గా ప్రకటించింది. భాషల ఉనికి జాతుల గౌరవానికి ఆధిపత్యాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు ఈ దినోత్సవాన్ని సూచికగా భావించవచ్చు .అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనీ ప్రతి భాషా సాంస్కృతిక ఉద్యమ ప్రేమికులు తమ మాతృభాషలను గౌరవించడం చరిత్ర పోరాటక్రమాలను నెమరు వేసుకోవడంతో పాటు ఆ పునాది మీద అంతర్జాతీయ భాషలను కూడా అభ్యసించడానికి ఉత్సుకత చూపడం ద్వారా రోజురోజుకు పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి నేటి తరం ప్రాపంచిక జ్ఞానాన్ని భాషల ఉన్నత్యాన్ని గుర్తించవలసి ఉంటుంది. . ఇప్పటికీ ప్రపంచంలోని చైనా జర్మనీ ఇతర అనేక దేశాలు కూడా సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగిన తమ తమ మాతృభాషల ద్వారానే విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్న చైతన్యాన్ని కూడా మనం గమనించవలసి ఉంటుంది. అంటే మాతృభాష ద్వారానే ప్రపంచంలోని ఏ ఇతర భాషలైన పూర్తిగా ఆకలింపు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని దీని అర్థం .అందుకే కాబోలు ఆనాడు బెంగాలీ ప్రజలు బెంగాల్ భాష కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేసింది చరిత్రలో నిలిచిపోవడం అభినందనీయం. సంఘటనలు, అంశాలు తాత్కాలికం కావచ్చు, కానీ చేసిన పోరాటాలు, ఉద్యమ స్ఫూర్తి ,ఉద్యమ లక్ష్యాలు చిరకాలం నిలిచి ఉంటాయని గుర్తించడం మనందరి యొక్క కర్తవ్యం కావాలి.

తెలుగు వంటి ప్రాంతీయ భాషలు పునరువైభవానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. తెలుగు బాగా నేర్చుకోవడం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తల్లిదండ్రులంతా గుర్తించారు. చిన్నారులు అనునిత్యం కథలు వినేలా పుస్తకాలు చదివేలా ప్రోత్సహిస్తూ పద సంపదను పెంపొందించాలి. అమ్మ భాషగా తెలుగు మన పిల్లల ఆస్తి వారి ఆత్మ విశ్వాసానికి వారు స్వయంగా తమ భావాలు వ్యక్తపరచడానికి హాయిగా నవ్వుకోవడానికి ఏదైనా సులభంగా నేర్చుకోవడానికి అమ్మ భాషను మించిన వనరు మరొకటి లేదు. ఏ ఇతర భాషలైన మాతృభాష మూలాల ద్వారా పాఠ్య నిర్మాణం, వ్యాకరణములో పోలికల ద్వారా పలుకులు సామెతలు సామాన్య మాటల ద్వారా నేర్చుకోవాల్సినదమే శాస్త్రీయమైన సులభమైన పద్ధతి బౌబాషా వాతావరణం ఉండే ఐరోపా దేశంలో ప్రాథమిక స్థాయిలో మాతృభాష ఉంటుంది. ఆ తర్వాత ఆంగ్లం లాంటి విదేశీ భాషలను పరిచయం చేస్తారు. టైపింగ్ ఆడియో పుస్తకాల కాలంలో తెలుగులో విని చదివి అర్థం చేసుకోవడం కనీసం నైపుణ్యం తెలుగులో వీలైనంత ఎక్కువ పదజాలం తెలియజేయడం కీలక పద్యాలు గ్రాంధిక విషయాల పరిచయం వ్యాకరణం సూక్ష్మల అవసరం కొంత ఉన్న తెలుగు నేర్చుకునే సమయంలో ఎక్కువ శాతం వచనానికి కథ పాటలు బట్టి ప్రక్రియలకు ప్రదయోగ సాధనకు వచ్చి చంచడం మేలు. పరిపాలన భాషగా తెలుగును మరింత బలోపేతం చేసేలా అధికార భాష సంఘం పూనుకోవాలి తర్జుమాలో నాణ్యతను పెంపొందించేందుకు తరసు కారేశాలలో నిర్వహించాలి. ఏది ఏమైనా యువత ప్రేరణకు చేయగలిగేంత అత్యంత సులువైన పని సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి విస్తృత జన చైతన్య జతపడితే తెలుగు డొకా ఉండదు ఇది పాలకులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజా పాలనలో అన్ని పార్టీల నేతలు పాల్గొనాలి

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత రెండు సంక్షేమ పథకాల అమలు
- ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

చేవెళ్ల, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో గృహజ్యోతి పథకాల అమలులో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో చేవెళ్లలో ఫిబ్రవరి 27న జరగనున్న సీఎం సభకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. సమావేశంలో అయన మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 27 మంగళవారం ప్రియాంక గాంధీ చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా మరో రెండు ప్రధానమైన హామీలను అమలు చేస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో మిగతా రెండు హామీలు త్వరలో నెరవేరుస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై భరోసా ఉందని ప్రజల ప్రభుత్వంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులు కార్యకర్తలు కష్టపడితే మరో 20 సంవత్సరాలు ప్రజలు ఆదరిస్తారని పార్టీకి ఢోకా ఉండదన్నారు. ప్రతిపక్షాలకు బురదజల్లడమే పనిగా పెట్టుకుందన్నారు. ఏడాది వరకు కాంగ్రెస్ పాలనను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని ప్రతిపక్షాల టీవీ పత్రికలలో వచ్చే అవాస్తవాలను ఎప్పటికప్పుడే తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభకు అన్ని పార్టీలకు పిలుపునిస్తున్నామని ఈ ప్రజా పాలనలో అందరు హాజరవ్వాలన్నారు. సభకు చేవెళ్ల పార్లమెంటు స్థాయి నాయకులు కార్యకర్తలు భారీ జన సమీకరణ చేసి సభ సక్సెస్ చేయాలని సూచించారు. అనంతరం సభ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి తాండూర్ ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఫామెన భీమ్ భరత్, పంచాయతీ రాజ్ సంఘటన్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ కిరణ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, పిసిసి జనరల్ సెక్రెటరీ జ్యోత్న్న, సొసైటీ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

జవహర్ నగర్, ఫిబ్రవరి 25 జనం సాక్షి:

జవహర్ నగర్ కు చెందిన 16 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్‌ల సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ లో చేరారు. మేయరు వ్యతిరేక వర్గంలో ఉన్న 19మంది కార్పొరేటర్లలో 16 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగతా ముగ్గురు పార్టీలో చేరకపోవడం కోసమేరపు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ బోర్లపై అధికారులు స్పందించాలి

రాజేంద్రనగర్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

సర్వే నంబర్ 156లోని టీఎన్జీవోస్ కాలనీ హౌసింగ్ బోర్డ్ మధ్యలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోర్లు వేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గ్రామస్తులతో కలిసి ప్రభుత్వ భూమి ప్రాంతాన్ని ఆయన పర్యటించారు. రాజేంద్రనగర్ ఎమ్మార్వో గతంలో ఉన్నటువంటి చంద్రశేఖర్ ఇది ప్రభుత్వ భూమి అని కూల్చివేయడం జరిగిందని, ఇప్పుడు అదే భూమిలో బోరు వేస్తున్నా అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.

బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరికలు

ఊరెళ్ళ గ్రామంలో 50 మందితో సొంతం గూటికి చేరిన కుంచం శివకుమార్ గుప్తా

చేవెళ్ల ఫిబ్రవరి 25(జనం సాక్షి)

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచం శివకుమార్ గుప్త ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐటీ శాఖ మంత్రి దిద్దిన శ్రీధర్ బాబు వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శివకుమార్ గుప్త మాట్లాడుతూ..కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ అభివృద్ధిలో భాగమై ప్రజలకు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో 50 మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ప్రభుత్వ పథకాలు పేదలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ బాయ్ రంగరాజు ఈడికి శ్రీను మంగలి జంగయ్య,మంగలి శ్రీను, మాల రాజు, బండ్ల యాది, బండ్ల శీనుతో పాటు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఫిబ్రవరి25(జనం సాక్షి)

ముక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా అక్కల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష్మీపాలి క్లినిక్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలి క్లినిక్ ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల శ్రద్ధతో పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజలు పేదరికంతో మగ్గుతున్నారు. కాబట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించి తక్కువ ధరలకు మెరుగైన వైద్యం చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మాగనూరు వైస్ ఎంపీపీ తిప్పయ్య, కాంగ్రెస్ నాయకులు గణేష్ కుమార్, బోయ రవికుమార్, అబ్దుల్ రహమాన్, ఫయాజ్, మేదరి శ్రీనివాసులు, పాలి క్లినిక్ నిర్వాహకులు అక్కల రవికుమార్‌కి, కాడ్గి విజయ్ కుమార్ డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కవి రామ్మోహన్ రావుకు సాహితి సేవా పురస్కారం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

తెలుగు సాహిత్యంలో అందించిన సేవలకు గుర్తింపుగా పట్టణానికి చెందిన ప్రముఖ కవి రామ్మోహన్ రావును హైదరాబాద్ మల్కాజ్గిరి విఆర్ ఫంక్షన్ హాల్‌లో అక్షర కౌముది సాహిత్య సంస్కృతిక సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆసంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తులసి వెంకట రమణ చార్యులు, మూర్తి శ్రీదేవి పూల మాల శాలువ జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు కవి రామ్మోహన్ రావు మారుముల ప్రాంతంలో ఉంటూ తెలుగు బాషకు జీవం పోస్తున్నారని ఇలాంటి సాహితి వేత్తలను సత్కారించడం గర్వ కారణమని అన్నారు సాహితి సేవా పురస్కరం అందుకున్న రామ్మోహన్ రావును ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టివి రేడియో గాయకులు సంగ నర్సింహులు వసంత్ కుమార్ రామకృష్ణ కళ్యాణిలు ప్రత్యేకంగా అభినందించారు.

బాల సాహిత్యంలో కారుణ్యకు ప్రథమ బహుమతి

తూప్రాన్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)

అక్షర కౌముది సాహిత్య సాంస్కృతిక సంస్థ 4వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో బాలసాహిత్యం అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని సిహెచ్ కారుణ్య ప్రథమ బహుమతి గెలుచుకుందని పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. మల్కాజిగిరి లోని సమతా గోపాల్ కళానిలయంలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి వురిమళ్ళ సునంద చేతుల మీదుగా బహుమనాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త ప్రిన్సిపాల్ వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ విద్యార్థినిని అభినందించారు.

నేరాల అదుపునకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

నిఘానేత్రాలతో నేరాలను అదుపు చేయవచ్చని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో ప్రముఖ వ్యాపారవేత్త మంత్రి లక్ష్మణ్ సహకారంతో నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆదివారం సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుకు నాగార్జున నగర్ కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. డివిజన్‌లోని అన్ని కాలనీల ప్రతినిధులు వారి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శం కావాలన్నారు. మహిళలు, ప్రజల రక్షణ, దొంగతనాలు అరికట్టడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉపేందర్ యాదవ్, నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండి నర్సింగ్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ ఆర్ అప్పారావు, డైరెక్టర్ తిరుపతి యాదవ్, విజయ్ భాస్కర్, జాయింట్ సెక్రెటరీ విష్ణు సాయి ప్రసాద్, సాయికుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, కాలనీ వాసులు రామ్ బ్రహ్మం, లక్ష్మీకాంతయ్య, శ్రీశైలం, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్ యాదవ్, సయ్యద్ సాదిక్, యాదగిరి, వెంకటేష్, కర్ణాకర్, సాయి, వెంకటేష్, బి నాయకులు నేమూరి మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు దప్పు గిరిబాబు, సారా అనిల్, శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల వెంకటేష్ గౌడ్, సాయికిరణ్ గౌడ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య: సిపిఐ

భారతదేశ వనరులను కొల్లగొడుతున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి మోదీ అనుయాయులకు,మిత్రులు అంబానీ, ఆదానీలకు మరింత ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు మోదీ కృషి చేయటాని వ్యతిరేకస్తూ దేశావ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేష్ పేర్కొన్నారు. ఆదివారం యాదయ్య గౌడ్ అధ్యక్షతన వినాయకనగర్ లో జరిగిన మల్కాజిగిరి మండల సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు బడా వ్యాపారస్తులకు మేలు చేసే చర్యలు చేపట్టి భారత దేశ వనరులను కొల్ల గోడుతున్నారని విమర్శించారు. ఈ దేశంలో అత్యధిక ప్రజలు వ్యవసాయం పై ఆధారపడిన చిన్నకారు,సన్నకారు మధ్యతరగతి రైతులు భూస్వాములు,భూములు నమ్ముకొని పంటలు పండిస్తే పండించిన పంటకు మద్దతూ ధర ప్రకటించక పోవడం కరువు, కాటకాలు, తెగుళ్ళవల్ల పంట నష్ట పోతే పంటకు నష్ట పరిహారం చెల్లించాల్సింది పోయి ప్రభుత్వం మొండి తనంతో రైతులను కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు, రైతు కాల్పులను నిరసిస్తూ, రైతు సమస్యల పరిస్కారం కోరుతూ ఫిబ్రవరి 26 న హైద్రాబాద్ ట్యాంక్ బండ్ బై అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగు నిరసన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, మండల కార్యదర్శి యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి అశోక్ కుమార్, మహిళ నాయకురాలు రొయ్యల గిరిజ, రాములు, అజిజ్, యూసుఫ్, రాములు, లింగం, వెంకట రమణ పాల్గొన్నారు.

సైడ్ ఎఫెక్ట్స్ లేని శాస్త్రీయ వైద్యం హోమియోపతి

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :

ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని సాంప్రదాయ బద్ధమైన శాస్త్రీయ వైద్య విధానంగా హోమియోపతి అని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధి గోపన్ పల్లిలో నూతనంగా ప్రారంభించిన 'అనంత హోమియోపతి క్లినిక్‌ను ఆదివారం అయిన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 'అలోపతి' వైద్య విధానం ఎంతో ప్రాచుర్యం పొందినప్పటికీ... భారతీయ సాంప్రదాయిక శాస్త్రీయ వైద్య విధానాలైన హోమియోపతి, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణను అందుకుంటున్నాయని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ప్రస్తుత కాలంలో అలోపతి వైద్య విధానం ద్వారా వైద్య చికిత్సలు తీసుకుంటున్నవారికి కొంతమేర ఆరోగ్య సమస్యలు కూడా ఎదురవుతున్నాయని, సైడ్ ఎఫెక్ట్స్ కలిగి ఇతరత్రా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని కార్పొరేటర్ అన్నారు. పలు రోగాలకు సంబంధించి వేగంగా తగ్గిపోయే అలోపతి వైద్య విధానంవల్ల తగ్గినట్టే తగ్గి అవే సమస్యలు మళ్లీమళ్లీ ఉత్పన్నమవుతున్నాయని, హోమియోపతి విధానంలో వైద్య చికిత్స కొంత దీర్ఘకాలికంగా ఉన్నప్పటికీ మూలాల నుండి చికిత్స లభించి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతా హోమియోపతి క్లినిక్ ను ప్రారంభించిన సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్, సుచరితలను ఆయన ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు శేఖర్, శంకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసగించే బిజెపికి ఓటు వేయొద్దు

మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మనువాద రాజకీయాలు చేసే బిజెపికి ఓటు వేయవద్దని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోరుతూ చేపట్టిన మాదిగల జోడో యాత్ర ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఏనుగొండ ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే దళితులపై దాడులు పెరుగుతాయని, రాజ్యాంగ హక్కులు హరించబడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏబిసిడి వర్గీకరణ విషయంలో కమిటీలతో కాలయాపన చేయడం తప్ప దళితులకు న్యాయం చేయడం లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ మొత్తం 17 పార్లమెంటు స్థానాల్లోని మాదిగ ప్రజలంతా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు . మాదిగలు రాజకీయంగా చైతన్యం అయితేనే పార్టీలు గుర్తింపు ఇస్తాయని, మాదిగల జనాభాకు అనుగుణంగా వాటా ఇవ్వాలని, మాదిగలకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 12 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాడుతానని, రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతానని, అందుకు మాదిగలంతా తమకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బుర్ర సురేష్, నాయకులు కె. కృష్ణ, రాయికంటి రాందాస్, సింగిరెడ్డి పరమేశ్వర్, అనుపటి రామస్వామి, దినేష్, సంతోష్, రవికుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పేదల ముఖాల్లో చిరునవ్వు

టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్, ఫిబ్రవరి 25 జనం సాక్షి:

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలతో పేదల ముఖాల్లో చిరునవ్వులు చిందిస్తున్నాయని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందజేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వజ్రేష్(జంగయ్య) యాదవ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని 28వ డివిజన్లో మిషన్ భగీరథ మంచి నీటిని కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వజ్రేష్(జంగయ్య)యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్(జంగయ్య)యాదవ్ మాట్లాడుతూ మలారెడ్డి గారడి మాటలతో జవహర్ నగర్ ప్రజలను మోసం చేశాడని, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అభివృద్ధి చేసిందని, జవహర్నగర్ను సమస్యలులేని ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత నేనే తీసుకుంటానని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని సీట్లను కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన గ్యారంటీ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని, మరో రెండు పథకాలు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగ శ్వేతారాజు ముదిరాజ్, దయాకరాచారి, చంద్రశేఖర్, చెన్నారెడ్డి, స్వామి, రాజు, యాకచారి, 28డివిజన్ వాసులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
26 ఫిబ్రవరి 2024

మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడమే నా లక్ష్యం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడమే నా లక్ష్యమని, అందరికీ నాణ్యమైన విద్యను అంధించడమే నా ఆశయమని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, ప్రైవేటు కళాశాలలు అధ్యాపకులు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో స్థానిక కమళాగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటర్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు ఇక్కడ పిల్లలను పంపిస్తున్నారని, అందుకు రెండు సంవత్సరాల విలువైన కాలాన్ని పిల్లలు నష్టపోతున్నారని ఆయన చెప్పారు. హైదరాబాద్ తరహాలో ఇక్కడ ఉన్న విద్యాసంస్థల్లో కూడా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను పెంచి, నాణ్యమైన విద్యను అందించేలా దృష్టి పెట్టాలని, ఇంటర్ స్థాయిలోనే మీ దగ్గరకు వచ్చే విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాన్ని గమనించి వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన కోరారు. విద్యార్థులంటే ఫిజులు కట్టే వారే అని భావించకుండా, తల్లితండ్రుల తర్వాత అంతటి బాధ్యత మీదే అని, మంచి వాతావరణాన్ని విద్యార్థులకు కల్పించి వారిని తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడేవిధంగా విద్యార్థులను తయారు చేయాలని ఆయన చెప్పారు. గతంలో ఉన్న ప్రభుత్వం విద్య పైన బడ్జెట్ కేవలం 6% మాత్రమే కేటాయించిందని, ఈ ప్రభుత్వం విద్యపై బడ్జెట్‌ను 10-16% వరకు పెంచిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి వార్డులో ఒక లైబ్రెరీ ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని, అతి త్వరలో ప్రజలకు అందుబాటులో తెస్తామని ఆయన చెప్పారు. మెట్టుగడ్డ ప్రాంతంలో నాలెడ్జ్ హబ్ సెంటర్‌తో పాటు మంచి లైబ్రెరీ మహబూబ్ నగర్ విద్యావ్యవస్థకు

ఉపయోగపడేలా ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం వివిధ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, రాజేంధర్ రెడ్డి, డా. విజయ్ కుమార్, భగవంత్ చారి, శ్రీమతి మంజుల, విజేత వెంకట్ రెడ్డి, రిషి వెంకటయ్య, మోహన్ రెడ్డి, రమేష్ గౌడ్, భీం రెడ్డి, నర్సింహరెడ్డి, నందూరి శ్రీనివాస్, మల్లికార్జున్, జగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

పదవ తరగతి పరీక్ష ల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. స్థానిక పసుల కిష్టారెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన భాష్యం పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు మార్కులు ప్రధానం కాదని, పోటీ పరీక్షలను అధిగమించే విధంగా విద్యార్థులు నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా భవిష్యత్తు అంతా టెక్నాలజీ మీదనే ఆధారపడి ఉందని, తమ పిల్లలు ఏం చదువుతున్నారు అనే విషయాన్ని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని ఆయన సూచించారు. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని కోరారు. పిల్లలపై ఒత్తిడి పెంచకుండా వారికి ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. పిల్లలకు ఇష్టమైన స్కిల్ డెవలప్మెంట్ చేయడానికి తల్లిదండ్రులు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, భాష్యం పాఠశాల కరస్పాండెంట్ మాధవి, తేజస్విని, విఐపి సంస్థ ప్రతినిధి శర్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పద్మశాలి అఫీషియల్స్, ప్రొఫెసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా పద్మశాలి అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ వార్షిక క్యాలెండర్ ను మహబూబ్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ పథకంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు, ఉపాధ్యక్షులు దాసు పద్మనాభుడు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం అనంతరాములు, ప్రధాన కార్యదర్శి సూర ప్రతాప్, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంగరి వేంకటేశ్, ప్రధాన కార్యదర్శి సూర ప్రతాప్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శులు కదదాసు సత్యనారాయణ, కోడి రాజశేఖర్, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు నీలి కిశోర్, ప్రధాన కార్యదర్శి తాటి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 25 (జనంసాక్షి)

పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి మంజూరైన సిసి రహదారి నిర్మాణాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. పామి రెడ్డిపల్లి గ్రామంలో మొత్తం ఐదు స్థానాలలో 600 మీటర్ల పొడవున నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి 23 లక్షల నిధులు మంజూరయ్యాయని రహదారి నిర్మాణాన్ని నాణ్య వంతంగా నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిరమ్మ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య, తిక్కన్న, గ్రామ నాయకులు శ్రీశైలం యాదవ్, రఘు, నరేష్, చందు, మైబు, షౌకత్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది

- పార్టీకి నష్టం కలిగించే పనులు చేయం
- పార్టీకి బేషరతుగా క్షమాపణలు చెబుతున్నా
- మహబూబ్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జి.చంద్రశేఖర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, పార్టీకి నష్టం కలిగించే పనులు ఎన్నటికీ చేయమని మహబూబ్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జె.చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే పార్టీ కార్యాలయంలో పదేళ్ల నుంచి పార్టీ కోసం కష్టపడ్డామని చెప్పుకోవడానికే తమ ఆవేదనను నిరసన ద్వారా తెలపానని, ఈ విషయంలో అదిష్టానం తప్పుగా భావిస్తే బేషరతుగా పార్టీకి క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏ విధంగా కష్టపడి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని గెలిపించుకున్నామో అదే విధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం శ్రమిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన మూడు నెలల కాలంలోనే రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో రెండు గ్యారంటీలను అమల్లోకి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నాయకులతో చర్చించి పరిష్కరించుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు కుర్వ నరేష్, శంసోద్దీన్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

రాజిమార్గమే రాజమార్గం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు.మార్చ్ 09వ తేదీ వరకు జరుగుతున్న "జాతీయ లోక్ అదాలత్'ను సద్వినియోగం చేసుకోవాలి కోరారు. చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దనీ అన్నారు. ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలన్నారు.వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయన్నారు. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మార్చ్ 09వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 09.03.2024వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సంధర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వారు చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలి అని కాబట్టి రాజీమార్గం రాజా మార్గమని ఎస్పీ తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత

కోర్టు ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

తన వ్యక్తిగత భద్రత అధికారి జగదీశ్వర్ రెడ్డి తండ్రి గొంది చెన్నకేశవరెడ్డి ఈనెల 15వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నకేశవరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, గట్ల కానాపురం ఎంపీటీసీ సభ్యుడు దామోదర్, ఖిల్లా ఘనపురం మండల సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, పొల్కే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శ్రీల రెడ్డి, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవం

రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

జర్నలిజం వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి గౌరవించడం శుభపరిణామని టీయూ డబ్ల్యూ జె(ఐజెయూ) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఐజేయు యూనియన్ కు ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సౌమ్యుడు, నిగర్వి, నిరాడంబరుడు అయినటువంటి శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్‌గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయకుడిని చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల

రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి మాధవరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పౌర్ణరెడ్డి, ఊసన్న, పోలిశెట్టి బాలకృష్ణ, స్టాఫ్ రిపోర్టర్ రాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ, స్టాఫ్ రిపోర్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇచ్చారా

మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

నర్సాపూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

మామ అల్లుడు మెదక్ జిల్లాకు చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు రఘునందన్ రావు అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రతినిధి రాణిరుద్రమదేవితో కలిసి ఆయన మాట్లాడారు. ఒక డబల్ బెడ్ రూమ్ అయినా పేద కుటుంబానికి ఇచ్చారా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఇచ్చే డబల్ బెడ్ రూమ్ కంప్లీట్ కాలేదు కానీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆరు నెలల్లో పూర్తి చేసుకున్నారని ప్రజలపై ఉన్న చిత్తశుద్ధి దీన్ని బట్టి తెలుస్తుంది అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బిజెపికి ఓటు వేయడానికి ప్రజలు డిసైడ్ అయ్యారని అది చూసి ఓర్వలేకనే డైవర్ట్ చేయడానికి బిఆర్ఎస్ బిజెపి ఒక్కటేనని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఇండియా కూటమి పార్టీలతో సత్సంబంధాలు కలిగిన కేసీఆర్ కు బిజెపి తూర్పు పడమర లాంటివని ఎప్పటికీ కలవని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుందని మెదక్ ఎంపీ సీటు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులువాళ్దాస్ మల్లేష్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, కౌన్సిల్ మెంబర్ గోడ రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలలో దేశ గౌరవాన్ని నిలిపిన వ్యక్తి మోడీ

తూప్రాన్ ఫిబ్రవరి 25(జనం సాక్షి):

ప్రపంచం దేశాలలో భారతదేశానికి బిజెపి పార్టీకి మోడీ గౌరవం తెచ్చిన వ్యక్తి అని దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బిజెపి మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తూప్రాలో విజయ సంకల్ప యాత్ర ప్రారంభ ప్రారంభోత్సవం ర్యాలీలు ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాలు మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నాయని ఎలాంటి అవినీతి లేని మచ్చలేని నాయకుడు మోడీ ఉన్నారని 9 ఏళ్ల పరిపాలనలో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని అన్నారు దేశ రక్షణ శాంతిభద్రతలు బాగుండాలంటే ఉగ్రవాదం కదలకుండా ఉండాలంటే జాతీయ రహదారులు మరింత అభివృద్ధి చెందాలంటే మహిళల సంక్షేపం రైతుల సంక్షేపం బాగుండాలి అంటే మోడీ విని మరోసారి గెలిపించాలన్నారు. ఆరు గ్యారెంటీ లతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రికి గ్యారెంటీ లేదని ప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తారని విమర్శించారు పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిపోతాడని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లేని చుక్కాని లేని నావ అని ఓటేసిన ప్రధానమంత్రి వారి అభ్యర్థి కాలేదని అన్నారు. కేవలం నాలుగు రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆ రాష్ట్రాలలో బిజెపికి ఎక్కువ సీట్లు వస్తాయన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు తేడా లేదని రెండు కుటుంబ పార్టీలేనని గతంలో కలిసి పనిచేశాయని భవిష్యత్తులో కూడా కలిసి పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అందరి మెచ్చిన నాయకుడు మోడీ అని ముస్లిం దేశాలలో సైతం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయాల నిర్మాణానికి స్థలము నిధులు కేటాయించారని మోడీని మరోసారి 400 సీట్లు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కొన్ని వందల సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించిన నేతగా దేశ ప్రజల మనసులను గెలుచుకున్న వ్యక్తి అని అన్నారు. గురువారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ పార్లమెంటు ఇన్చార్జి రామ్మోహన్ గౌడ్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

కోళ్ల పందెం స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

మక్తల్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)

కోళ్ల పందెం స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించిన సంఘటన మక్తల్ మండలంలోని కర్రేవుపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మక్తల్ హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్ మాట్లాడుతూ మక్తల్ మండలంలోని కర్రేవుపల్లి గ్రామ శివారులో కోడిపందాల సవరాలపై పాస్పోర్ట్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. ఏడుగురు వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 04 కోడిపుంజులను, 09 కోళ్ల కత్తులను, 07 సెల్ ఫోన్లను, 07 బైకులను, 7700/- రూ స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఏడుగురు వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్ తెలిపారు.

పండుగలు ఐక్యతకు ప్రతికలు

వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

గ్రామాల్లో సామూహికంగా నిర్వహించే పండగలు గ్రామ ఐక్యతను చాటి చెబుతాయని గ్రామ ఐక్యతకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోని కోట మైసమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి ఒకరు ఒకరు తోడ్పాటును అందించాలని ఆయన సూచించారు.

రాష్ట్రస్థాయిలో నారాయణపేట విద్యార్థి ప్రతిభ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జాతీయబాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలలో పేట జిల్లా విద్యార్థినీ సత్తా చాటారు, పాటల పోటీలలో విద్యార్థిని బుజ్జమ్మ మరికల్ మండలం తీలేరు ఎంపి యుపీఎస్ రాష్ట్రస్థాయిలో పోటీలలో ప్రథమ బహుమతి పొందింది. 33 జిల్లాల నుండి 396 నామినేషన్లలో నారాయణపేట విద్యార్థి ప్రథమ స్థానము దక్కించుకొని జిల్లాకు పేరు తెచ్చినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ గని విద్యార్థిని అభినందించారు.ఈనెల 28 వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంలో అతిథుల నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ గని, జిల్లాసైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్, జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీ విద్యాసాగర్ సివి రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బీజీ కనకప్ప, సైన్స్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు అశ్రిత్..

గోదావరిఖని, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్‌కు సెయింట్‌క్లయర్ విద్యార్థి రాచర్ల అశ్రిత్ ఎంపికైనట్టు ఎస్‌జీఎఫ్ పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు.ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని మిని స్టేడియంలో 67వ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 క్రికెట్ పోటీలు జరుగుతున్నాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. గత డిసెంబర్ 14న సెంటినరికాలనీలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అశ్రిత్ కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపికైనట్టు తెలిపారు.అశ్రిత్ ఎంపిక పట్ల సెయింట్‌క్లయర్ హెడ్‌మాస్టర్ ఎ.డోమ్నిక్ హర్షం ప్రకటించగా, పీఈటీలు ఎం.సుదేష్‌కుమార్, శ్యాం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సాహసోపేతంగా మృతదేహాన్ని వెలికి తీసిన ములుగు జిల్లా పోలీస్..

ములుగు ప్రతినిధి,ఫిబ్రవరి 25 (జనం సాక్షి): మేడారం జాతర సందర్భంగా కాలాదేరా మలక్పేట్ హైదరాబాద్ కి సంబంధించిన రోహిత్ లాల్ తండ్రి మున్నా లాల్ 21 సంవత్సరాలు అను వ్యక్తి స్థానిక తన స్నేహితునితో కలిసి చిలకలగుట్ట వెనుక భాగంలో ఉన్న దయ్యాల మడుగు అనే ప్రదేశంలో ఈత గొడుతూ ప్రమాదవశాత్తు మృతిచెందగా సమాచారం అందుకున్న ఎస్సై ఇన్స్పెక్టర్ కిరణ్ సిసిఎస్ సిఐ శ్రీనివాస్ సాహసోపేతంగా జంపన్న వాగులోకి స్వయంగా దిగి రెండున్నర గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని వెలికి తీసి తమ బంధువులకు అప్పగించారు.అనంతరం ములుగు ఏరియా హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా చనిపోయిన రోహిత్ లాల్ వారి బంధువులు ములుగు జిల్లా పోలీస్ వారికి అత్యంత ధైర్య సాహసోపేతాలు ప్రదర్శించి మృతదేహాన్ని వెలికి తీసి తమకు అప్పగించిన సీఐ కిరణ్ సీఐ శ్రీనివాస్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతరలకు నిధులు ప్రభుత్వం తక్షణమే కేటాయించాలి..

మంత్రి సీతక్క కి విజ్ఞప్తి..

ప్రజాసంఘాలు నాయకులు గుండెబోయిన రవిగౌడ్

ములుగు ప్రతినిధి,ఫిబ్రవరి25(జనం సాక్షి): ఆసియా ఖండంలోనే పెద్ద జాతరైన మేడారం జాతర ఆ జాతర తిరుగువారం తర్వాత అనేక గ్రామాలలో జాతరలు1,బాలాగోమారస్వామి అంకన్నగూడెం,2,గుట్టమిది ముసలయ్య రాయిని గూడెం, 3,బంగారు వజ్జయ్య బావురు గొండ, 4,బండని వారి ఇలావేల్పు. వెలుబెల్లి, 5, కొమ్మలమ్మ ఎంచగూడెం,6,గుండం తిమ్మాపూర్, 7,చిక్కెల్పు జాతర, ముత్యాలమ్మ తదితర జాతరలు ప్రతి రెండు సంవత్సరాల కొకసారి మేడారం జాతర తరువాత జరుగుతాయని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతర ప్రారంభం అయినా నుండి ఈ జాతరలు జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ఈ చిన్న చిన్న జాతర లను పట్టించుకోలేదని అన్నారు. గిరిజనులు తలో ఇంత చందాలు వేసుకొని జాతరలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ ప్రభుత్వం అయినా ఈ జాతరలను గుర్తించి రోడ్డు మరియు మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అలాగే ఈ జాతరలు నిర్వహిస్తున్న వడ్డెలకు వేతనాలు ప్రకటించాలని కోరారు.గిరిజనులు అనాదిగా సంస్కృతి సాంప్రదాయాల మధ్య వనదేవతలను పూజించుకునే పండుగ లాంటి జాతరలను ప్రభుత్వం గుర్తించి నిధులు కేటాయించి కేటాయించాలని రవిగౌడ్ కోరారు.

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలసిన పల్లె వాసులు

నేరడిగొండ ఫిబ్రవరి 25 (జనంసాక్షి): మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసుల గిరి జనులు ఆదివారం రోజున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కు మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు.గ్రామ సమస్యలు విన్నవించారు. గ్రామ హనుమాన్ మందిరం కోసం నిధులు మంజూరు కోసం కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విజ్ డమ్ హై స్కూల్‌లో ఘనంగా వీడ్కోలు వేడుకలు

నర్సంపేట జనం సాక్షి (ఫిబ్రవరి 25) పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు వేడుకలను నిర్వహించారని పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య , అన్నం ఫౌండేషన్ వ్యస్థాపకులు అన్నం శ్రీనివాస్ , ప్రధాన వక్త శ్రీమతి పూర్ణిమ, దేశం కోసం ప్రకాష్ , లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ కాసుల రవికుమార్ , పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ శ్రీమతి నాజియా ఇక్బాల్, , ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఫహీం సుల్తాన, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ , హారిక, వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, రఘుపతి రెడ్డి, రవీందర్, కుమారస్వామి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

ముఖ్య అతిథిగా హాజరైన రామయ్య

మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరు తమ వంతుగా ప్రతీ రోజు ఎక్కడో అక్కడ ఒక మొక్క నాటాలని లేకపోతే భవిష్యత్తులో ఆక్సీజన్ ని కొనుక్కునే పరిస్థితి వస్తుందని, మొక్కలు నాటడమే కాకుండా విధిగా కాపాడాలని పేర్కొన్నారు. బాల్య దశ నుండే మొక్కలను నాటడం తనకిష్టమని వనజీవి రామయ్య పేర్కొన్నారు. విద్యార్థులు తాము కోరుకున్న రంగంలో రాణి%శీ%చాలని, తద్వారా తమ తల్లిదండ్రుల కలలను సార్థకం చేయాలని కోరారు. అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి దశ నుండే సేవాగుణం అలవాటు చేసుకోవాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని చెప్పారు. దేశం కోసం ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా విద్యార్థి దశ నుండే కుల, మత,వర్గ,విభేదం అనేది లేకుండా సమాజం కోసం తమవంతు భాధ్యత గా దేశం కోసం ఏదైనా ఒక మంచి పనిని చేయాలని పేర్కొన్నారు.ప్రధాన వ్యక్త పూర్ణిమ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచు కోవాలని, దాని కోసం పట్టుదలతో శ్రమించాలని, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తెచ్చుకోవాలని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.మరొక వక్త రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా, ముఖ్యంగా పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ, పట్టుదలతో కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, కోరుకున్న రంగాల్లో చేరి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని సూచించారు.

ప్రతిభతో పథకాలు సాధించాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) క్రీడాకారులు తమ ప్రతిభతో పథకాలు సాధించి జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు పెంచాలని ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి అన్నారు. రాము మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభం అయిన రాము స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత స్మార్ట్ ఫోన్లకు, సోషల్ మీడియాకు అలవాటు పడి శారీరక శ్రమలేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అలాంటివారికి క్రీడా ప్రాంగణాలే ప్రత్యామ్నాయాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ నిర్వాహకులు జిల్లా క్రికెట్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మార్నేని ఉదయభాను రావు మాట్లాడుతూ రాము మిత్రమండలి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని క్రీడ ప్రేమికుడిగా రాము క్రీడాకారులకు తన వంతు కృషిగా సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో 50 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఇందులో విజేతగా నిలిచిన జట్టుకు రూ. 50 వేల నగదు బహుమతి రన్నరప్ జట్టుకు రూ.30 వేల నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రాతినిధ్యం వేస్తున్న జట్లను ఎమ్మెల్యే పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ విద్య సంస్థ అధినేత పరంజ్యోతి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజిజ్ ఖాన్, రాము కుటుంబ సభ్యులు కరణ్, మనీష్, విక్రమ్ రావు, అక్షిత్, తాళ్లపెల్లి జైపాల్, బండారి ప్రభాకర్, మట్టెడ కుమార్ సీనియర్ క్రీడాకారుడు రమణ, క్రికెట్ కోచ్ మహమ్మద్ అష్జల్, ఎర్ర సుమన్, తాళ్లపెల్లి సాగర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటములు సహజం..

గెలుపుకు పొంగి ఓటమికి కుంగే స్వభావం నాది కాదు.. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి..

టేకుమట్ల.ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : ఎన్నికల బరిలో ఉన్న వ్యక్తులకు గెలుపు ఓటములు సహజమని, గెలిచిన ఓడిన ప్రజా క్షేత్రంలోనే ఉంటానని, గెలిచినప్పుడు పొంగి ఓడినప్పుడు కుంగే స్వభావం నాది కాదని భూపాలపల్లి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని పి ఆర్ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ యస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకున్నారని, ప్రజల తీర్పును శిరసా వహిస్తూ ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేసా్తమని, అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే కోసం ఆరు గ్యారంటీలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యతతో ఉండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి పోలీస్ సేవలు భేష్

- మానవత్వం చూపించిన తాడ్వాయి పోలీసులు

మేడారం/మంగపేట ఫిబ్రవరి25(జనంసాక్షి) మాటేరుతోగు వద్ద స్నానం కోసం నీళ్లలో దిగి మునిగి వ్యక్తి మరణించిన సంఘటన మేడారంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. హైదరాబాద్ మలక్పేట్ ప్రాంతానికి చెందినటువంటి రోహిత్ లాల్ అనే వ్యక్తి తన బంధువులతో కలిసి మేడారం రావడం జరిగింది చిలకలగుట్ట ప్రాంతం వెనుక అడవి ప్రాంతంలో దాదాపు 5 కిలోమీటర్ల లోపల గల మాటేరుతోగు వద్ద స్నానం కోసం నీళ్లలో దిగి మునిగి చనిపోవడం జరిగింది.అతని బామ్మర్ది వరస అయిన యశ్వంత్ అనే వ్యక్తి కళ్ళ ఎదుట ఇతను నీటిలో మునిగిపోవడం జరిగింది. మృతుడి యొక్క తల్లిదండ్రులకు ఒక కూతురు కలరు.మృతుని యొక్క తండ్రి మున్నాలాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన తాడ్వాయి పోలీసులు మేడారం అటవీ ప్రాంతంలోనీ మాటేరుతోగు నుండి మేడారం వరకు మృతదేహాన్ని అడవిలోనీ వాగుల వెంట దాదాపు నాలుగు కిలోమీటర్లు మోసిన పోలీసులు మేడారం సమ్మక్క సారక్క జాతర ఆదివారం రోజున రద్దీ ఉన్నప్పటికీ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు అడవి ప్రాంతంలోని 4 కిలోమీటర్ల లోపల ఉన్న ఈ మాటేరుతోగు వద్ద వ్యక్తి నీటిలో మనిగిపోయాడన్న సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న తాడ్వాయి ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది సాంబయ్య,పూజారి రమేష్,ఆర్మీ రమేశ్, కిషోర్ రిషిలతో పాటుగా సిసిఎస్ ములుగు ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్ అలాగే ఎస్సై ఇన్స్పెక్టర్ ములుగు సట్ల కిరణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని నీటిలో నుండి శవాన్ని బయటకు తీసి మృతదేహాన్ని సంఘటన స్థలం నుండి చిలకలగుట్ట వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల వరకు భుజాలపై మోసుకొని వచ్చి పోస్టుమార్టం కోసం వాహనం ఏర్పాటు చేసి ములుగు ఆసుపత్రికి తరలించడం జరిగింది అని

ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలపడం జరిగింది.

ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్

- అన్నిరంగాల్లో అద్భుత పురోగతి
- కేంద్ర ఎరువులు, కర్మాగారాల శాఖామంత్రి పురుషోత్తం రూపాలా

పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : అయిదువందల యేళ్ళుగా వివాదంలో ఉన్న అయోధ్య రామాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి కోట్లాది హిందువుల మనోభావాలను కాపాడిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమశాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. విజయ సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం పెద్దపల్లికి చేరుకున్న యాత్రను ఉద్దేశించి జండా చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోనే 5వ బలమైన ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ వారసత్వపాలన కారణంగా అంతులేని అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. అందువల్లే దేశం వెనుకబాటుకు గురయ్యిందని గుర్తు చేశారు. వారసత్వ రాజకీయాలను మోదీ ఒంటరిగా ఎదుర్కొంటున్నారని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలను అంతం చేసే దిశగా విజయం మోదీ నిర్ణయాలు ఉండబోతాయని ధీమా వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞాన రంగాల్లో దేశం దూసుకుపోతుందని, చందమామ మీద పరిశోదనలు చేసే స్థాయికి మన శాస్త్రజ్ఞులు చేరుకున్నారన్నారు. మహిళలలు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్న బిజెపికి మరోసారి ఓటు వేసి మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆరు గ్యారెంటీల పేరుతో విజయం..

తెలంగాణా ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని, ఆచరణ సాధ్యంకాని ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ఎన్నికల్లో గెలుపొందిందని రూపాలా దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెడతామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీగా అభివర్ణించిన ఆయన, ఒక ఎంపి ఇంట్లో లెక్కలు తేలని రూ.3కోట్ల నగదు దొరకడం ఇందుకు నిదర్శనమని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ 370 స్థానాలను కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయ సంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, పార్లమెంటు ప్రభారి కొప్పు భాష, పార్లమెంటు ఇంచార్జీ రావుల రాంనాథ్, దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, నాయకులు క్యాతం వెంకట రమణ, మునిసిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, రాష్ట్ర నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్ రావు, దాడి సంతోష్, మేకల శ్రీనివాస్ యాదవ్, పోల్సాని సంపత్ రావు, ఎర్రోళ్ళ శ్రీకాంత్, ఉప్పు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌కు రూ.126కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ..

- సీఎం రేవంత్ చిత్రపటానికి కాంగ్రెస్ పాలాభిషేకం..

గోదావరిఖని, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు రూ.126కోట్లు కేటాయించడం పట్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ మహంకాళి స్వామి హాజరయ్యారు.సీఎం గ్రాంట్స్ రూ.10కోట్లు, డీఎంఎఫ్‌టీ నుంచి రూ.16కోట్లు, మున్సిపల్ గ్రాంట్స్ కింద రూ.100కోట్లు మంజూరయ్యాయి.నిధుల మంజూరుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ప్రధానపాత్ర పోషించడంతో నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రామగుండం ప్రాంతాన్ని బీఆర్ఎస్ పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. కేవలం ప్రకటనలకు పరిమితమై అంకెలగారడీ చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజాపాలనతో రూ.126కోట్లు రామగుండం అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని వారు తెలిపారు.ఈ ఘనత ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కు దక్కిందన్నారు.నూతన పవర్ ప్రాజెక్టుల కోసం మక్కాన్‌సింగ్ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాష్, నాయకులు పాతపెల్లి రవి, పెండ్యాల మహేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, గట్ల రమేష్,చుక్కల శ్రీను, దాసరి సాంబమూర్తి, ఉమాదేవి, అనుమ సత్యనారాయణ,మారెంగుల రమేష్, మాలెం మధు,చెరుకు శంకర్, చంద్రమోహన్, బొంతల లచ్చన్న, శ్యాంసుందరచారి, జనగామ సది, ఇండ్ల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

కత్తెరమల్ల పోచం 32వ వర్ధంతి సభ

రామగుండం, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : కత్తెరమల్ల పోచం 32వ వర్ధంతి సభ రామగుండంలోని స్థూపం వద్ద నిర్వహించారు.ఆదివారం జరిగిన సభకు ముందుగా జెండా ఆవిష్కరించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.పోచం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కె.విశ్వనాథ్ మాట్లాడుతూ 1992లో విప్లవ ముసుగులో పోచంను హత్య చేశారన్నారు.కత్తెరమల్ల పోచం ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు.ప్రజల్లోకి విప్లవ రాజకీయాలను తీసుకుపోయినప్పుడే కత్తెరమల్ల పోషంకు నిజమైన నివాళి

అర్పించినవారమవు తామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి డి.లచ్చన్న, జిల్లా నాయకులు ఎల్.భీమన్న, పిఎల్ నాయకులు బి.దేవయ్య, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మైపాల్, కత్రిమల్ల పోషం, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వర్ధంతి వేడుకలు

రామగుండం, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : సీపీఐ (ఎం ఎల్ న్యూ డెమోక్రసి) పార్టీ. దాని అనుబంద సంఘాల నాయకులు ఆదివారం. రామగుండం పట్టనంలోని హౌసింగ్ బోర్డు కాలనిలోని స్తూపం వద్ద. కామ్రేడ్ కత్తెర మల్ల పోచన్న. అరుముల్ల బూమన్నల 32వ. వర్ధంతిని పురస్కరించుకొని రెండు నిమిషాల మౌనం పాటించి. వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళు లార్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1992లో పోచన్న హత్యకు గురయ్యాడని. అరుముల్ల బూమన్న బుటకపు ఎంకౌంటర్ లో పోలీసులు కాల్చి చంపారణి అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు ఐ కృష్ణ.

ఈ నరేష్. ఏ తిరుపతి. ఎం చంద్రయ్య. కె మల్లేష్. పి రమేష్. బి ఆనంద్. శంకర్. రాజాకొమురయ్య. రఫిక్ తదితరులు పాల్గొన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
26 ఫిబ్రవరి 2024

జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్గొండ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.ఆదివారం నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంజి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ గోపాల్ రెడ్డి, ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ ఎంవి గోనారెడ్డితో కలిసి ఎంజి యూనివర్సిటీలో మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్ రావు, జెడ్పి డిప్యూటీ సీఈవో శ్రీనివాస్ రావు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, ఎంజియూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వై. ప్రశాంతి, టాస్క్ మేనేజర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పోరాడే నేతకు అరుదైన గౌరవం

ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి అభినందనలు

శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాం

టియుడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్

కోదాడ టౌన్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
జర్నలిస్టుల సమస్యలు తెలిసిన వ్యక్తి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కే శ్రీనివాస్ రెడ్డి నియమించడం ప్రభుత్వం తీసుకున్న సరైన నిర్ణయం అని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టిడబ్ల్యూజే 143 నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ లు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ల సమస్య లపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు. విశాలాంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేస్తారని, ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక ఎడిటర్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. జర్నలిస్టుల చిరకాల కలయినటువంటి ఇండ్ల స్థలాల పంపకం ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు. శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

నీలాద్రి ఆలయ ధర్మకర్తగా బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ నియామకం

ఎమ్మెల్యే మట్టారాగమై దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన గౌడ సామాజిక వర్గం ప్రజలు

కల్లూరు ,ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
సత్తుపల్లి నియోజకవర్గం లోని పచ్చని అటవీ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువైన పరమశివుని అత్యంత మహిమాన్వితమైన నీలాద్రి దేవస్థానం నూతన పాలకవర్గం ధర్మకర్తగా తల్లాడ పట్టణానికి చెందిన గౌడ సంఘం నాయకులు బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ నియామకం ఆనందం కలిగించింది.ఈ మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ పేరును నీలాద్రి ఆలయం నూతన పాలకవర్గం ధర్మకర్తగా సిఫార్సు చేస్తూ ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు తెలిసింది. ఈ ఏడాది మార్చి 8వ తేదీన జరిగే మహాశివరాత్రి జాతరలోపు అధికారికంగా నియామకపు ఉత్తర్వులు విడుదల కానున్నాయి. బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ , మండలంలోని గౌడ సామాజిక వర్గ ప్రజలను చైతన్య పరచడంతో పాటు ,అన్ని సామాజిక వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ అందరితో స్నేహ సంబంధాలు కొనసాగించి వ్యూహాత్మకంగా వ్యవహరించి ఓటర్లను చైతన్య పరిచి సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి మట్ట రాఘమై గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. ఎమ్మెల్యే మట్టా రాగమయ విజయం కోసం తల్లాడ మండలం నుండి కీలక భూమిక పోషించిన రామ లక్ష్మణ్ గౌడ్, సేవలకు గుర్తింపుగా. ఆధ్యాత్మిక భక్తి భావం కలిగిన ఆయనను ఎమ్మెల్యే మట్టా రాగమయి నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ గానియమించినట్లు సమాచారం తెలిసింది .కొద్ది రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు విడుదల కానున్న నేపథ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం నీలాద్రి దేవస్థానం పాలకవర్గం ధర్మకర్తగా సాముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే

మట్టా రాగమై, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు గౌడ సామాజిక వర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లాడ, కల్లూరు మండలాలకు చెందిన బొడ్డు రామ్ లక్ష్మణ్ గౌడ్ బంధువులు, గౌడ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి లోని ఎమ్మెల్యే నివాసగృహానికి తరలి వెళ్లారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని బేతుపల్లి గంగారంలో ఓ శుభ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానందును మొక్కా సత్యనారాయణ గౌడ్, అనుమాల కృష్ణ గౌడ్, బొడ్డు వెంకటేశ్వరరావు గౌడ్, మొక్కా కృష్ణ అర్జున్ గౌడ్, గుండ్ల పెద్ద వెంకట్ గౌడ్,, మొక్కా బసవయ్య గౌడ్, బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్, క బొల్లం రామారావు గౌడ్ , డాక్టర్ మట్టా దయానందును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికను విడుదల చేయాలి..

కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి..

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం %ూణూఖ% ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లోని పాత పి.ఆర్.టి.యూ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో %ూణూఖ% రాష్ట్ర అధ్యక్షులు %ూ%. మహేష్ మాట్లాడుతూ పది ఏండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చిందని, విద్య రంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధ్వంసమైన విద్యారంగాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ పై ఉందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 15% నిధులు కేటాయిస్తానని కేవలం 8.1 శాతం నిధులు కేటాయించడం సరైనది కాదని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఇప్పటినుండి స్పష్టమైన ప్రణాళికలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని లేకుంటే పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. హాస్టల్ విద్యార్థుల సమస్య లు పరిష్కరించాలని, ఖమ్మం జిల్లా కేటాయించిన యూనివర్సిటీను నిర్మించాలని, కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.టిపిటిఎఫ్ నాయకులు వేణు, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. హాస్టల్స్ అన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి పక్కా భవనాలను నిర్మించాలని అన్నారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడం వల్ల సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియడం లేదని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఖమ్మం జిల్లా కార్యదర్శి జి మస్తాన్ ,పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఉమా శంకర్ పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజ్ పి డి ఎస్ యు జిల్లా నాయకులు సాగర్ రాకేష్ రామకృష్ణ. పాల్గొన్నారు.

ఎందరో నిరుపేదల అవసరాలు తీరుస్తున్న లంకా బట్టల బ్యాంక్

మధిర ఆర్సి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
ఇతర రాష్ట్రాల నుండి బ్రతుకుదెరువు కోసం మిర్చి కోత కూలీలు, బొమ్మలు తయారీ కుటుంబాలు మన ప్రాంతానికి వచ్చివెళ్ళుచున్న కుటుంబాల వారి జీవితం లోతుగా వెళ్లి పరిశీలన చేస్తే ఆర్థికంగా నిరు పేద దయనీయపరిస్థితి కనపడుచున్నది. ఈ నెల రోజులు మిర్చి కోత కూలీల పిల్లలు, తల్లులు, వృద్ధులు పంట పోలాల్లో గు డారాల్లో జీవనం గడుపుతూ పని చేస్తున్నారు. వారి జీవన విధానం పై సామాజిక సేవకులు లంక కొండయ్య ద్రుష్టి సారించి కనీసం పాత దుస్తులైనా సేకరించి ఇద్దాం అని, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ తను నడుపుతున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం నుండి వివిధ దాతల ద్వారా సేకరించిన దుస్తులను మండలం పరిధిలో రాత్రి సమయంలో మాటూరు క్రాస్ రోడ్డు, రాజవరం, దెందుకూరు, మడుపల్లి ప్రాంత%శీ%లో ఉన్న వారికి తన బృందంతో వారి వద్దకు వెళ్లి బట్టలు వితరణ చేస్తు న్నారు. అదే విధంగా మధిర టౌన్ లో ఉన్న వినాయక బొమ్మలు తయారీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, యూపీ వాసులకు తగిన బట్టలు పంపిణి చేస్తున్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతు అందరికి నేను ఒక్కడను నా బృందంతో సేకరించి ఇవ్వాలి అంటే కష్టం. కనుక యువత గ్రామాల్లో ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసుకొని మీ మీ గ్రామాల్లో అదనపు దుస్తులు మిగిలిన వారి వద్ద నుండి పాత బట్టలు సేకరించి కావాల్సిన కూలీలకు పంచి పెడితే మంచిదని సలహా ఇస్తున్నారు.శనివారం రాత్రి, ఆదివారం ఉదయం ఈ బట్టల పంపిణి కార్యక్రమం చేపట్టి నట్లు కొండయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు శ్యామ్, ప్రవీణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన మహిళల త్రిశూలం దీక్ష

ఖమ్మం ఆర్సి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
ధర్మో రక్షితః రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే అది మనలని కాపాడుతుంది . లోక కళ్యాణం కోసమే రాక్షసవదన జరిగింది . మహా ఋషులు , గురువులు ధర్మం మార్గంలో నడిచారు కాబట్టే ధర్మం రక్షించబడుతుంది . అన్ని శక్తుల కంటే స్త్రీ శక్తి మహా గొప్పది . ముగ్గురు అమ్మలు కలిగినదే శక్తి త్రిశ్యులశక్తి . ఎన్నో జన్మల పుణ్యంమే స్త్రీ జన్మ . అలాంటి స్త్రీ జన్మ లభించడం అంటే స్త్రీలంతా అదృష్టంగా భావించాలి . విశ్వ హిందూ పరిషత్ – బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహిళ ల త్రిశూల దీక్షకు సుమారుగా 600 మంది దాకా పాల్గొని విజయవంతం చేశారు . 500 సంవత్సరాల తర్వాతకి రామాలయం నిర్మాణంలో రాముడు వచ్చాడు. ఆ తర్వాతకి మన ఇంటికి అక్షింతలు వచ్చాయి. ఇప్పుడు త్రిశూలం మన చేతికి వచ్చింది. మన ఊరు , పల్లె , గ్రామం రామరాజం అయ్యింది. రాముడు చేతిలో ధనుష్ , కృష్ణుని చేతిలో విష్ణు చక్రం , భజరంగ దళ కార్యకర్త చేతిలో త్రిశూలం. రాముడు కృష్ణుడు నడుస్తున్న బాటలోనే మనం నడుస్తున్నాం . ఆయుధం లేకుండా ఎవరు ధర్మాన్ని కాపాడలేరు . కృష్ణుడు ధర్మక్షేత్రంలో కురుక్షేత్రంలో యుద్ధం నడిపించాడు . సాక్షాత్తు రాముడు లంకలో యుద్ధం చేసి రావణాసుని మట్టు పెట్టి వచ్చాడు . ధర్మాన్ని

రక్షించడానికి ఆయుధం వాడాలి. ధర్మస్థాపన కోసమే మనందరం త్రిశూల దీక్షను తీసుకున్నాం. మూగ జీవులను హింసించడం, చంపడం మరియు దేవాలయ భూములను ఆక్రమించుకోవడం , ఆడపిల్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటివి మన దృష్టికి వస్తే సహించాల్సిన అవసరం లేదు పోరాడుదాం వాటిని రక్షించుకుందాం. గంగా మాతను కలుష్యం చేస్తున్నారు శుద్ధి చేయాల్సిన అవసరం మనకుంది. సర్వశక్తివమైన పరమేశ్వరుని, శ్రీరాముని, శ్రీ కృష్ణుని , వీర హనుమాన్ ను స్మరించి కుంటూ మన పవిత్ర హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, భూమాతను , గోమాత ను రక్షించుకుంటూ నిత్యం కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణ జిల్లా కార్యదర్శి , బోనాల రామకృష్ణ జిల్లా అధ్యక్షులు, నేరెళ్ళ శ్రీనివాస్ జిల్లా కార్యధ్యక్షులు, బాలాజి ఖమ్మం విభాగ్ మహిళ కార్యదర్శి నాగమణి , హైమవతి , భవ్య, స్వప్న , ఉమ , పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ మెస్ చార్జీలను విడుదల చేయాలని నిరసన

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ మెస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పి.డి. యస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి. యస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ లు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, కస్తూర్బా పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్ చార్జీలు రూ.కోట్లలో పెండింగ్లో ఉన్నాయన్నారు. దీంతో వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పులు తెచ్చి వసతి గృహాలను నిర్వహిస్తున్నారన్నారు. ఆర్థిక భారం వల్ల విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించలేక పోతున్నారని గత ప్రభుత్వం పై వారు ఆవేదన వ్యక్తం చేశారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావొస్తున్నా గత ప్రభుత్వం పాలనలో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి మారకపోగా, రోజు రోజుకీ క్షీణిస్తోందని, తద్వారా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిందని వారు ఆందోళన వ్యక్తం చేశార. సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పెనుభూతంగా మారా యన్నారు. మూడు పూటల భోజనం గాను కేవలం ఒక్కో విద్యార్థికి రాష్ట్రప్రభుత్వం రూ.33 మాత్రమే ఖర్చు పెడుతుందని, నేరాలు చేసి వచ్చిన ఖైదీలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం రూ.70 ఖర్చు పెడుతోందని వాపోయారు. అంతే కాకుండా నెల నెలా ఇచ్చే కాస్మొటిక్ చార్జీలు కూడా రూ.62 మాత్రమే విద్యార్థికి అందిస్తోందని వాపోయారు. ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలనీ కొత్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, సందీప్, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

రఘునాధపాలెం, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
లింగన బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక సెంటర్ నందు మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు మాట్లాడుతూ బహుజన కులాలు ఐక్యమై బహుజన రాజ్యాన్ని సాధించుకుంటేనే బహుజన కులాల బతుకులు మారుతాయని ఆనాడే కామ్రేడ్ మారోజు వీరన్న బహుజన కుల సంఘాల నిర్మాణానికి పూనుకొని ఈ రాష్ట్రంలో కొత్త వరవడికి ప్రాణం పోసినాడని ఆయన చేసిన ఆ కృషి వల్లనే ఎందరో బయజన నాయకులు ఎదిగి వారి కుల సంఘాల ఉద్యమాల ద్వారా ఎన్నో హక్కులు సాధించారని గుర్తు చేశారు.. అందుకే మార్చి 10న జరగబోవు బహుజన మాసభను జయప్రదం చేసి.. ఆ మహాసభలో బహుజన కులాల రాజ్యాధికారానికి నిర్ణయాలు తీసుకొని ఈ రాష్ట్రంలో ఈ దేశంలో బహుజన రాజ్యాధికారాన్ని దిశగా ప్రయాణించాలని సూచించారు. తదునంతరం బహుజన నాయకులుకరపత్రాన్ని ఆవిష్కరించారు. దారా వెంకయ్య మాట్లాడుతు సూర్యపేట వేదికగా జరగబోవు ఈ కార్యక్రమానికి వేలాదిమంది బహుజన కులాలను సమీకరించి మహాసభ జయప్రదం కోసం బహుజన నాయకులు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమం, ముదిరాజ్ ఖమ్మం జిల్లా నాయకులు నారా బోయిన కృష్ణ, ఎస్సీ కాలనీ మాల కుల పెద్ద దానియేలు బి డి ఎస్ ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దినేష్ , పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల వెంకటేశ్వర్లు, మస్తాన్ దితరులు పాల్గొన్నారు.

సోయం గంగులు చారిత్రిక నవల పుస్తకావిష్కరణ

రఘునాధపాలెం, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పాల్వంచ ప్రాంత ఆదివాసి ముద్దుబిడ్డ సోయం గంగులు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన వారిలో సీనియర్ న్యాయవాది వడ్లెల్లి కృష్ణమూర్తి రాయల చంద్రశేఖర్ గుర్రం అచ్చయ్య పుసులూరి నరేందర్ చేతుల మీదుగా ఈ పుస్తక ఆవిష్కరించడం జరిగింది. ఆదివారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ ఆవిష్కరణ సభలో వారు మాట్లాడుతూ రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోచరిత్ర పొరల్లో దాగిన ప్రజా పోరాట యోధుల జీవిత చారిత్రక సత్యాలను ప్రజల ముందు ఉంచే ఉద్దేశంతో అనేకమంది పోరాటయోధుల జీవిత చరిత్ర పుస్తకాల ఆవిష్కరిస్తుందని అందులో భాగంగానే పాల్వంచ ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సోయం గంగులు ఎన్నో చారిత్రిక పోరాటాలు నిర్వహించారని, జమీందారు జాగిదారులకు వ్యతిరేకంగా ఆయన నడిపిన పోరాటం ఆదర్శనీయమని వారన్నారు. అల్లూరి సీతారామరాజు కున్నంత చరిత్ర స్వయం గంగులకు ఉండిందని అది మరుగురు పడకూడదని ఈ పుస్తకాన్ని తీసుకొచ్చామని ట్రస్ట్ బాధ్యులు తెలియజేశారు. ఈ పుస్తకాన్ని సమాచారాన్ని స్వీకరించిన ఆర్ శివలింగాన్ని అద్భుతంగా నవలీకరించిన కే ముత్యం ని ఈ సందర్భంగా వక్తలు అభినందించారు.ఈ ఆవిష్కరణ సభలో గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల వెంకటేశ్వర్లు యాదయ్య వై కృష్ణయ్య చావా రమేష్ రాయల రవికుమార్ ఆర్ఆర్ ప్రసాద్ చావ రాము నరసింహారావు ఆళ్ల రామారావు అశోక్ తదితరులు పాల్గొన్నారు రవన్న ఎనిమిదో వర్ధంతి సభలను మార్చి 9న గ్రామ గ్రామాన జరపాలని ట్రస్ట్ పిలుపునివ్వడం జరిగింది.

అన్నదాతలపై కాల్పులు అమానుషం

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

సీఎంగా మోడీ మాటలు.. పీఎంగా ఆచరించట్లే

స్వామినాథన్ సిఫారసుల అమలుతోనే భారతరత్నకు సార్థకత

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

ఖమ్మం బ్యూరో,ఫిబ్రవరి25(జనంసాక్షి)
పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న అన్నదాతలపై మోడీ ప్రభుత్వం కాల్పులు అమానుషమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంఎస్ పీ పై ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన నాడు గుజరాత్ సీఎం నరేంద్ర మోడీ నేడు ప్రధానమంత్రిగా ఆ కమిటీ సూచనలను ఆచరణలో పెట్టడం లేదని విమర్శించారు. స్వామినాథన్ సిఫారసుల అమలుతోనే ఆయనకిచ్చిన భారతరత్నకు సార్థకత చేకూరుతుందని.. స్వయంగా ఆయన కుమార్తె మధుర వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీలో రైతుల ఆందోళనకు మద్దతుగా సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాలులో ఆదివారం ఏర్పాటు చేసిన సదస్సులో పోతినేని మాట్లాడారు. ధాన్యాలు, పప్పులు, నూనె గింజలు, వాణిజ్య తదితర 23 రకాల పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నా మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. నీతి ఆయోగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్న స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా... ఆయన మరణానంతరం భారతరత్న ఇవ్వడం అవార్డుకు సార్థకత చేకూరినట్లు కాదని పేర్కొన్నారు. వాస్తవ ధరకు కౌలు, పెట్టుబడి, శ్రమ, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు ... వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని మొత్తం ఖర్చుపై 50 శాతం అదనంగా ఎంఎస్పీ నిర్ధారించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలనే ఆరు డిమాండ్ల సాధన కోసం రైతులు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. భూసేకరణ చట్టం– 2013 ను సైతం మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ విలువైన పంట భూములను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పెసా, 1/ 70 చట్టాలను కూడా తుంగలో తొక్కుతున్నారని తెలిపారు. ఢిల్లీలో రైతుల ఆందోళనలకు మద్దతుగా నిర్వహించే ఉద్యమాలకు సంఘీభావం తెలపాల్సిందిగా కోరారు. సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోన్నం వెంకటేశ్వర రావు, బుగ్గవీటి సరళ,బండి రమేష్,వై. విక్రమ్,తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్.ఎస్ పార్లమెంటు స్థానాన్ని ముస్లిం మైనార్టీకు కేటాయించాలి: షేక్ బాజీ బాబా

ఖమ్మంటౌన్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
ఖమ్మం బి.ఆర్.ఎస్ పార్లమెంటు స్థానాన్ని ముస్లిం మైనార్టీకు కేటాయించాలని, జిల్లా మైనార్టీ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా కోరారు.ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ముస్లింలకు కీలకమైన పదవులు ఏవి దక్కలేదని, రాజ్యాంగబద్ధమైన పదవులకు తమకు దూరంగా ఉంచారని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయంగానే మైనారిటీలను వాడుకున్నారని ఆయన అన్నారు.ప్రోటోకాల్ ఉన్న పదవి ఒకటి కూడా ఇవ్వలేదని, జిల్లాలో తమకు గుర్తింపు లేక మైనార్టీ సోదరులందరూ అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఇప్పటికైనా ముస్లిం సామాజిక వర్గాన్ని గుర్తించి ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని ముస్లింలకు కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నామని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు నుంచి ఆరునియోజకవర్గాలలో ముస్లింలు బలంగా ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ముస్లింలకు పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలు 12.8% ఉన్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా ముస్లింలు బలంగా ఉన్నా తమకు అవకాశా

'రెరా'పై జీఎస్‌టీ మినహాయింపు

త్వరలో క్లారిటీ!

దిల్లీ ఫిబ్రవరి 25 జనం సాక్షి:

స్థిరాస్తి నియంత్రణ సంస్థ వస్తు సేవల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదనే అంశంపై జీఎస్‌టీ మండలి త్వరలో స్పష్టతనిస్తుందని ఓ ప్రభుత్వాధికారి తెలిపారు. రెరా పనితీరును సమీక్షించిన తర్వాత వారికి జీఎస్‌టీ వర్తించదనే నిర్ధరణకు వచ్చినట్లు పేర్కొన్నారు. మరోవైపు 'రెరా'లకు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్నాయని గుర్తుచేశారు. వీటిపై జీఎస్‌టీ వేస్తే అది రాష్ట్ర ప్రభుత్వాలపై పన్ను విధించినట్లు అవుతుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమల్లోకి రావడానికి ముందే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్‌టీ మండలి సమావేశం జరిగే అవకాశం ఉంది. 2023 అక్టోబర్ 7న చివరి భేటీ జరిగింది. 2022 జులై 18కి ముందు ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏ, జీఎస్‌టీ నెట్‌వర్క్, ఎఫ్ఎస్ఎస్ఏఐ వంటి నియంత్రణ సంస్థలు అందించే సేవలకు జీఎస్‌టీ వర్తించేది కాదని మూర్ సింఘీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

రజత్ మోహన్ వెల్లడించారు. తర్వాత దాన్ని వెత్తివేయడంతో రెరా వంటి వాటిపై దాని ప్రభావం గురించి చర్చ మొదలైంది. 'రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ సెక్టార్‌లో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కి అనుమతి లేదు. అంటే రెరాను జీఎస్‌టీ నుంచి మినహాయించడం వల్ల డెవలపర్లు, గృహ కొనుగోలుదారులకు ఖర్చులు తగ్గుతాయి. ఈ విషయంపై జీఎస్‌టీ మండలి సానుకూల నిర్ణయం స్థిరాస్తి రంగానికి ప్రయోజనాన్ని చేకూరుస్తుంది" అని మోహన్ వివరించారు.

2024-25లో పీవీ విక్రయాల వృద్ధి
5 శాతానికి పరిమితం

టాటా మోటార్స్

దిల్లీ ఫిబ్రవరి 25 జనం సాక్షి:

దేశీయ ప్రయాణికుల వాహన పరిశ్రమ వృద్ధి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఐదు శాతం కంటే తక్కువకే పరిమితమవుతుందని టాటా మోటార్స్ అంచనా వేసింది. విద్యుత్ వాహన విక్రయాల జోరు మాత్రం కొనసాగుతుందని కంపెనీ డైరెక్టర్ శైలేశ్ చంద్ర తెలిపారు. దేశవ్యాప్తంగా ఛార్జింగ్ వసతులు ఇంకా పుంజుకోవాల్సి ఉన్నప్పటికీ.. ఈవీ అమ్మకాలు మాత్రం పెరుగుతాయన్నారు. '2022-23లో ప్రయాణికుల వాహన విక్రయాల్లో 25 శాతం వృద్ధి నమోదైంది. 2023-24లో అది ఎనిమిది శాతంగా ఉంది. 2024-25లో వృద్ధి ఐదు శాతం కంటే దిగువకే పరిమితమవుతుంది. ఈవీ పరిశ్రమ విషయానికి వస్తే విక్రయాలు పుంజుకుంటున్న స్థాయిలో ఛార్జింగ్ మౌలిక వసతుల అభివృద్ధి జరగడం లేదు. ప్రస్తుతానికి ఇది పెద్ద సవాల్‌గా మారింది. గత త్రైమాసికంలో కమొడిటీ ధరలు స్థిరంగా ఉన్నాయి. కానీ, రాబోయే రోజుల్లో కొన్నింటి ధరలు పెరిగే అవకాశం ఉంది" అని చంద్ర తెలిపారు. దేశంలో ఈవీ ఛార్జింగ్ వసతుల విస్తరణ కోసం టాటా మోటార్స్ ఇతర కంపెనీల భాగస్వామ్యంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉందని చంద్ర తెలిపారు. ఈ మేరకు చమురు విక్రయ సంస్థలతో పాటు ఛార్జింగ్ పాయింట్ ఆపరేటర్లతోనూ చర్చలు జరుపుతున్నామన్నారు. మరోవైపు తమ కంపెనీ నుంచి వచ్చే ఈవీల కోసం ప్రత్యేక విక్రయ కేంద్రాలను విస్తరిస్తామని తెలిపారు. ప్రస్తుతం గురుగ్రామ్‌లో రెండు ఔట్‌లెట్లు ఉన్నట్లు వెల్లడించారు. వచ్చే 18 నెలల్లో అధిక విక్రయాలు జరిగే అన్ని నగరాలకు విస్తరిస్తామన్నారు. పంచ్ ఈవీతో విద్యుత్ వాహన విభాగంలోకి ప్రవేశించిన టాటా మోటార్స్ ప్రస్తుతం నాలుగు మోడళ్లను విక్రయిస్తోంది. ఈ ఏడాది కర్వ్, హ్యారియర్ ఈవీలను సైతం తీసుకొచ్చే యోచనలో ఉంది.

వచ్చేవారం దలాల్ స్ట్రీట్ బిజీ బిజీ
6 ఐపీఓలు.. 5 లిస్టింగ్‌లు

ముంబయి ఫిబ్రవరి 25 జనం సాక్షి::

వచ్చేవారం ఆరు కంపెనీలు ఐపీఓకి రానున్నాయి. రూ.3,300 కోట్లు సమీకరించేందుకు సిద్ధమయ్యాయి. వీటిలో మూడు మెయిన్‌బోర్డ్ విభాగంలో కాగా..మరో మూడు ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో వస్తున్నాయి. మరో ఐదు కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. మొత్తంగా వచ్చే వారం దలాల్ స్ట్రీట్‌లో సందడి వాతావరణం నెలకొననుంది.

ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపీఓ..

స్టెబిలైజర్ల తయారీ కంపెనీ ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపీఓ ఫిబ్రవరి 27-29 మధ్య జరగనుంది. ధరల శ్రేణి రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.235.32 కోట్లు సమీకరించనుంది. మొత్తం కొత్త షేర్లను మాత్రమే ఐపీఓలో అందుబాటులో ఉన్నాయి.

ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ ఐపీఓ..

విద్యుత్ వాహనాలకు ఛార్జింగ్ వసతులను అందించే ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ రూ.429 కోట్ల సమీకరణ లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఫిబ్రవరి 27-29 మధ్య షేర్లకు బిడ్ల దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135- 142గా నిర్ణయించారు. ఈవీ ఛార్జింగ్ విభాగంలో ఐపీఓకి వస్తున్న తొలి కంపెనీ ఇదే. రూ.329 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.100 కోట్లు విలువ చేసే వాటాలను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు.

ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు చమురుతోనే!

- భారత్ కొనుగోళ్లతో రష్యాపై ఆంక్షల ప్రభావం పడలేదుమేధో సంఘం సీఆర్ఈఏ వ్యాఖ్యలు
- ఐరోపా దేశాలే ఎక్కువ కొన్నాయన్న భారత్

ఢిల్లీ ఫిబ్రవరి 25 జనం సాక్షి:

ఉక్రెయిన్‌పై కాలుదువ్విన అనంతరం రష్యాకు నిధుల సమస్య వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో భారత్‌కు చమురును ఎగుమతి చేయడం ద్వారా రష్యా తన ఖజానాను నింపుకుని.. యుద్ధాన్ని కొనసాగించిందని యూరోపియన్ మేధో బృందం ఒకటి అంటోంది. అయితే భారత్ నెల రోజుల్లో కొన్న చమురును కొన్ని ఐరోపా దేశాలు ఒక్కపూటలోనే కొన్నాయని మన దేశం గట్టి సమాధానం ఇచ్చింది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు అంటే 2021-22లో భారత చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 2 శాతం మాత్రమే. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచే ఎక్కువగా దిగుమతి చేసుకునే వాళ్లం.

యుద్ధం మొదలయ్యాక ఏమైంది?

ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై దాడులు మొదలయ్యాక రష్యా తన చమురు ధరలపై భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఇందుకు నేపథ్యం. దీంతో భారత్ తన చమురు దిగుమతి బిల్లులను తగ్గించుకోవడం కోసం రష్యా వైపు చూసింది. 2023లో చమురు దిగుమతుల్లో 30 శాతం దాకా రష్యా నుంచే భారత్ పొందింది. దీంతో ఏప్రిల్-డిసెంబరులో చమురు దిగుమతి బిల్లు 17% మేర తగ్గి 122.48 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. కానీ యూరోపియన్ మేధో బృందం మరో కోణాన్ని ఆవిష్కరిస్తోంది.

సీఆర్ఈఏ ఏమంటోందంటే..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ 37 బిలియన్ డాలర్ల మేర రష్యా చమురును కొని

భారత్ ఏమంటోందంటే..

భారత్ వైపే వేలు ఎందుకు చూపిస్తారని.. తమ కంటే రష్యా చమురును అధికంగా దిగుమతి చేసుకునే ఐరోపా దేశాలూ ఉన్నాయని భారత్ అంటోంది. అదే సమయంలో రష్యా చమురు కొనుగోలు విషయంలో కేవలం తన హక్కులను మాత్రమే వినియోగించుకుందని.. ఎటువంటి ఆంక్షల ఉల్లంఘనలకు పాల్పడలేదని పలుమార్లు ఉద్ఘాటించింది. 'రష్యాతో మా వాణిజ్యం ఐరోపా దేశాలతో పోలిస్తే చాలా తక్కువగానే ఉంది. మేమూ మా ఉత్పత్తులను రష్యాకు ఎగుమతి చేస్తున్నామ'ని విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ అప్పట్లోనే స్పష్టం చేశారు. ఇటీవల ఓ అంతర్జాతీయ వేదికపైనా ఈ అంశాన్ని పునరుద్ఘాటించారు.

ఖజానాను నింపిందని ఫిన్లాండ్‌కు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్(సీఆర్ఈఏ) అంటోంది. 'యుద్ధం ముందుతో పోలిస్తే 13 రెట్ల మేర భారత్ కొనుగోళ్లు పెరిగాయి. దీంతో పాశ్చాత్య దేశాల కొనుగోళ్లకు ప్రత్యామ్నాయంగా మారి.. ఆంక్షల ప్రభావం లేకుండా చేసింది. ఇదంతా చట్టబద్ధమే. అంతే కాదు, రష్యా చమురు నుంచి వచ్చిన ఇంధనాల్లో మూడింట ఒక వంతు జి-7 దేశాలకు భారత్ ఎగుమతి చేసిందని, వీటి విలువ 6.65 బి.డాలర్లని తెలిపింది. (అమెరికాకే 1 బి.డాలర్ల మేర పంపింది.) ఇందులో ఎక్కువ భాగం (5.2 బి.డాలర్లు) రిలయన్స్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీ నుంచే వచ్చాయని తెలిపింది. ఈ విషయంపై ఆర్ఐఎల్ స్పందించలేదు.

రష్యా 'షాడో రవాణా' ఇలా..

భారత్‌కు రష్యా చమురు విక్రయాలపై ఎటువంటి ఆంక్షలూ లేవు. అయితే లాభాలను పెంచుకోవడం కోసం రష్యా ఒక వ్యూహాన్ని రచించింది. ఇందులో భాగంగా చమురు ట్యాంకర్ల 'షాడో ఫ్లీట్'ను సిద్ధం చేసిందని ప్రముఖ వార్తా సంస్థ సీఎన్ఎన్ అంటోంది. దీని ద్వారా ఎవరికి పంపుతున్నారో.. ఎలా పంపుతున్నారో తెలియండా చేసిందట. ఉదాహరణకు ఒక భారీ ట్యాంకరు, మరొక చిన్న ట్యాంకరు ఒకదాని పక్కన ఒకటి చమురును రవాణా చేస్తాయి. ఒక దాని నుంచి మరొక దానికి చమురు బదిలీ అవుతూనే ఉంటుంది. దీంతో గమ్యస్థానం ఏమిటి? ఎక్కడి నుంచి చమురు వచ్చింది అన్నది తెలియడం సంక్లిష్టమవుతుంది. ఇందులో ఒక నౌక భారత్‌కు చెందిన కంపెనీదేనని.. ఇంకొకటి ఎవరో గుర్తుతెలియని వ్యక్తిదని సీఎన్ఎన్ చెబుతోంది. ఈ బదిలీల్లో కొన్ని ఒక్కోసారి చట్టబద్ధంగానే ఉన్నా.. ఆంక్షల బారిన పడకుండా తప్పించుకోవడానికే ఈ వ్యూహాన్ని పన్నినట్లు అర్థం చేసుకోవాలని పేర్కొంది.

కొన్ని నేరుగానే.. కానీ..

యుద్ధం అనంతరం భారత్ కొనుగోళ్లు భారీగా పెరిగాయని.. అందులో రష్యా 'షాడో ఫ్లీట్' ద్వారా జరిగిన లావాదేవీలూ ఉన్నాయని సీఆర్ఈఏ తన నివేదికలో పేర్కొంది. కానీ రష్యా, భారత్ మధ్య చమురు లావాదేవీల్లో కొన్ని నేరుగానే ఉన్నాయని సీఎన్ఎన్ అంటోంది. అంతర్జాతీయ షిప్పింగ్ కదలికలను గమనించిన అనంతరం.. గతేడాది రష్యా నుంచి భారత్‌కు 588 నౌకలు నేరుగానే వచ్చాయి. అయితే 200 ట్రిప్పులు మాత్రం షాడో ఫ్లీట్ ద్వారా భారత్‌కు వచ్చాయని చెబుతోంది. మొత్తం మీద భారత చమురు కొనుగోళ్ల వల్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై చమురు ఆంక్షల ప్రభావం బలహీనపడిందని.. 2023లో రష్యా ప్రభుత్వ ఆదాయాలు 320 బి.డాలర్ల మేర పెరిగాయని సీఎన్ఎన్ అంటోంది.

గ్రామీణ కుటుంబాల నెలవారీ తలసరి వ్యయం రూ.3,773

దిల్లీ ఫిబ్రవరి 25 జనం సాక్షి:

దేశంలో కుటుంబాల నెలవారీ తలసరి వినియోగ వ్యయం పట్టణాల్లో 2022-2023లో రూ.6,459కి చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇది రూ.3,773గా నమోదైంది. మొత్తం వ్యయంలో ఆహార ఖర్చుల వాటా గ్రామీణ ప్రాంతాల్లో 52.9 శాతం నుంచి 46.4 శాతానికి తగ్గింది. పట్టణాల్లో 42.6 శాతం నుంచి 39.2 శాతానికి క్షీణించడం గమనార్హం. జాతీయ గణాంక సర్వే కార్యాలయం నిర్వహించిన 'గృహ వినియోగ వ్యయ సర్వే' ఫలితాలను శనివారం ప్రభుత్వం వెల్లడించింది. 11 ఏళ్లలో ఎంపీసీఈ వివరాలు తొలిసారి వెలువడ్డాయి. ఆగస్టు 2022 నుంచి జులై 2023 మధ్య ఈ సర్వేను నిర్వహించారు. మొత్తం 2,61,746 కుటుంబాల నుంచి వివరాలను సేకరించారు. ఇందులో 1,55,014 కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల్లో, 1,06,732 కుటుంబాలు పట్టణాల్లో ఉన్నాయి. హెచ్‌సీఈఎస్‌ను ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించాలి. కానీ, పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు తర్వాత 2017-18లో చేపట్టిన సర్వే ఫలితాలను ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. గణాంకాలను రూపొందించిన విధానంలో లోపాలున్నాయని వివరించింది. జీడీపీ, రిటైల్ ద్రవ్యోల్బణం, పేదరిక స్థాయిలను నిర్ధరించడానికి ఎంపీసీఈ గణాంకాలు చాలా కీలకం. 18 ఏళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీసీఈ ఆరు రెట్లు పెరిగింది. 2004-05లో ఇది గ్రామీణ ప్రాంతాల్లో రూ.579, పట్టణాల్లో రూ.1,105గా నమోదైంది. వరుసగా 552%, 484 శాతంగా వృద్ధి రికార్డయ్యింది. 2022-23లో అట్టడుగున ఉన్న ఐదు శాతం గ్రామీణ జనాభా సగటు ఎంపీసీఈ రూ.1,373గా, పట్టణ ప్రాంతాల్లో రూ.2,001గా నమోదైంది. ఎగువన ఉన్న ఐదు శాతం మంది సగటు ఎంపీసీఈ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వరుసగా రూ.10,501, రూ.20,824గా నమోదైంది. రాష్ట్రాలవారీగా చూస్తే సిక్కింలో అత్యధికంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీసీఈ రూ.7,731, పట్టణాల్లో రూ.12,105గా నమోదైంది. అత్యల్పంగా ఛత్తీస్‌గఢ్‌లో ఇది వరుసగా రూ.2,466, రూ.4,483గా ఉంది. నెలవారీ సగటు ఆహార వ్యయం గ్రామీణ కుటుంబాల్లో రూ.1,750గా, పట్టణాల్లో రూ.2,530గా నమోదైంది.

న్యూయార్క్‌లో భారత జర్నలిస్టు మృతి..

న్యూయార్క్ ఫిబ్రవరి 25 జనం సాక్షి:

అమెరికాలో జరిగిన అగ్ని ప్రమాదంలో భారత్‌కు చెందిన ఓ జర్నలిస్టు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన న్యూయార్క్ నగరంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో చోటు చేసుకొంది. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు భారత రాయబార కార్యాలయం ప్రయత్నిస్తోంది. మీడియా కథనాల ప్రకారం.. భారత్‌కు చెందిన ఫాజిల్ ఖాన్ (27) దేశంలోని ప్రముఖ మీడియా సంస్థల్లో కాపీ ఎడిటర్‌గా పనిచేశాడు. జర్నలిజంలో డిగ్రీ పూర్తిచేసేందుకు 2020లో న్యూయార్క్ వెళ్లాడు. అక్కడి కొలంబియా జర్నలిజం స్కూల్‌లో కోర్సును పూర్తి చేశాడు. నాటి నుంచి అక్కడే ఉంటున్నాడు. శుక్రవారం నాడు తన అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఓ ఎలక్ట్రికల్ ద్విచక్రవాహనంలోని లిథియం అయాన్ బ్యాటరీలో మంటలు ఎగశాయి. అవి వేగంగా వ్యాపించి భారీ అగ్ని ప్రమాదానికి దారి తీసింది. ఈ ప్రమాదంలో ఫాజిల్ ఖాన్ మృతి చెందాడు. కొందరు కిటికీలో నుంచి దూకి ప్రాణాలు రక్షించుకున్నారు. ఈ ఘటనలో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ ప్రమాదంపై భారత కార్యాలయం స్పందించింది. ఫాజిల్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసింది. మృతుడి కుటుంబం, స్నేహితులతో టచ్‌లో ఉంటున్నామని.. మృతదేహాన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది.

హూతీలపై సంకీర్ణసేనల నాలుగో విడత వైమానిక దాడులు..!

ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు దాడులను ఆపకపోవడంతో సంకీర్ణ సేనలు నాలుగో విడత వైమానిక దాడులను చేపట్టాయి. ఈ విషయాన్ని పెంటగాన్ ధ్రువీకరించింది. అమెరికా, యూకే యుద్ధవిమానాలు మొత్తం ఎనిమిది ప్రదేశాల్లోని 18 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ఆయుధ నిల్వలు ఉన్న గోదాములు, డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, రాడార్లు, తిరుగుబాటుదారులు ఉపయోగించే హెలికాప్టర్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మరోవైపు యూకే కూడా ఈ దాడులను ధ్రువీకరించింది. కచ్చితమైన గురితో చేసిన ఈ దాడులు హూతీలు సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. వారు ప్రపంచ వాణిజ్యాన్ని ఇబ్బంది పెట్టాలని చూడటమే కాకుండా.. అమాయకపు మెరైన్ల ప్రాణాలకు ప్రమాదంగా పరిణమించారు. నవంబర్ నుంచి వాణిజ్య నౌకలపై 45 దాడులు చేశారు. తాజా దాడులకు ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా,

డెన్మార్క్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్ సహకరించాయి" అని పెంటగాన్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ మాట్లాడుతూ "హూతీలపై చర్యలకు అమెరికా ఏమాత్రం వెనుకాడదు. ప్రజల ప్రాణాలను, స్వేచ్ఛా నౌకాయానం కొనసాగించి వాణిజ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకొంటుంది' అని అన్నారు. మరోవైపు హూతీలు తాజాగా అమెరికా పతాకంతో వెళుతున్న ఎంబీ ట్రోన్ అనే చమురు ట్యాంకర్‌పై దాడి చేశారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో ఈ దాడి జరిగింది. హూతీ ప్రతినిధి యాహ్యా సారెయా ఆదివారం మాట్లాడుతూ "పాలస్తీనాకు మద్దతుగా నౌకా మార్గంపై మా దాడులు కొనసాగుతాయి" అని పేర్కొన్నాడు. అదే ప్రాంతంలో ఇటీవల ఓ క్షిపణి దాడి అనంతరం మంటల్లో చిక్కుకున్న ఒక వాణిజ్య నౌకకు భారత యుద్ధనౌక సాయం అందించింది. బ్రిటన్‌కు చెందిన ఎంవీ ఐలాండర్ అనే ఆ నౌకపైకి ఈ నెల 22న హూతీ మిలిటెంట్లు రెండు నౌకా విధ్వంసక బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించారు. ఆ నౌక నుంచి వచ్చిన అత్యవసర సందేశానికి మన నౌకాదళం స్పందించింది. ఆ ప్రాంతంలో మోహరించిన భారత డిస్ట్రాయర్ యుద్ధనౌక వెంటనే ఎంవీ ఐలాండర్ వద్దకు చేరుకుంది. తొలుత నౌకలోకి చేరుకున్న నేవీ వైద్య బృందం.. గాయపడిన సిబ్బందికి చికిత్స అందించింది. అనంతరం పేలుడు పదార్థాల నిపుణులు పరిశీలనలు చేపట్టారు.

అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ట్రంప్ జోరు

వాషింగ్టన్ ఫిబ్రవరి 25 జనం సాక్షి:

రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో డోనాల్డ్ ట్రంప్ దూసుకెళ్తున్నారు. తాజాగా జరిగిన దక్షిణ కరోలినా ప్రైమరీ ఎన్నికల్లోనూ విజయం సాధించారు. సొంత రాష్ట్రంలోనూ నిక్కీ హేలీకి ఓటమి తప్పలేదు. ఇప్పటికే న్యూ హాంప్‌షైర్, నెవడా, ఐయోవా, వర్జిన్ ఐలాండ్స్‌లో ట్రంప్ గెలుపొందారు. ఇప్పటికీ హేలీ పోటీ నుంచి వైదొలగడానికి అంగీకరించడం లేదు. మార్చి 5న పలు రాష్ట్రాల్లో జరిగే ప్రైమరీల్లోనూ తాను రేసులో ఉంటానని ప్రకటించారు. ఇప్పటి వరకు ఉన్న ఫలితాల ప్రకారం రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్, ట్రంప్ మధ్య మరోసారి హోరాహోరీ పోటీ తప్పదనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. రిపబ్లికన్ పార్టీ ఇప్పుడున్నంత ఐక్యంగా మునుపెన్నడూ లేదని ట్రంప్ అన్నారు. తాజా ఆధిక్యం తర్వాత మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. చాలా కాలం నుంచి దక్షిణ కరోలినాలో రిపబ్లికన్లకు మంచి పట్టుంది. గతంలో నిక్కీ హేలీ ఈ రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేశారు. అయినప్పటికీ.. తాజా ప్రైమరీలో ఆమెకు మద్దతు కరవైంది. గవర్నర్‌గా ఆమె చాలా మంచి పనులు చేసినప్పటికీ.. జాతీయ స్థాయి వ్యవహారాలను మాత్రం ఆమె ట్రంప్ కంటే మెరుగ్గా నిర్వహించలేరని భావిస్తున్నట్లు కొంతమంది అభిప్రాయపడ్డారు.

జాతీయం అంతర్జాతీయం

ప్రజలు మోదీనే ప్రధానిగా కోరుకుంటున్నారు: అజిత్ పవార్

పుణె ఫిబ్రవరి 25 జనం సాక్షి:

దేశంలోని మెజారిటీ ప్రజలు నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆదివారం అన్నారు. మహారాష్ట్రలో అధికార కూటమిలోని ప్రతి ఒక్కరూ ఇదే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. బారామతిలోని రైతుల ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తన స్వస్థలం నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. '65 శాతానికి పైగా ప్రజలు మోదీ మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. రానున్న రోజుల్లో నేను మరింత కష్టపడి పని చేస్తాను. లోక్‌సభలో ఎన్డీఏ 400 సీట్లు గెలవడానికి మహాయుతి(పాలక కూటమి) కలిసి పనిచేస్తుంది' అని వ్యాఖ్యానించారు. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అందరూ విభేదాలను పక్కన పెట్టి ఐక్యంగా పని చేయాలని సూచించారు. చీలికలు సృష్టించవద్దని, ఏ వర్గాన్ని దెబ్బతీసేలా ప్రకటనలు చేయవద్దని ఆయన తన మద్దతుదారులను కోరారు. మనం అభివృద్ధి పథంలో పయనించాలనుకుంటే అలాంటి ఆలోచనలే ఉన్న ఎంపీని ఎన్నుకోవాలన్నారు. పాలక కూటమిలో భారతీయ జనతా పార్టీ, ఏక్‌నాథ్ షిందే నేతృత్వంలోని శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ భాగస్వాములుగా ఉన్నాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుడు..!

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకుపోయిన ఓ భారతీయుడు మరణించినట్లు వార్తలొస్తున్నాయి. ఆక్రమిత దొనెట్స్క్ ప్రాంతంపై ఫిబ్రవరి 21న కీవ్ జరిపిన క్షిపణి దాడిలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మరో భారతీయుడు ఈ దాడి నుంచి తప్పించుకొన్నాడు. మృతుడిని సూరత్‌కు చెందిన హేమిల్ అశ్విన్‌భాయ్ మంగుకియాగా గుర్తించారు. అతడు డిసెంబర్ 2023లో రష్యాకు వెళ్లాడు. అక్కడ అతడిని సైన్యంతో అటాచ్ చేశారు. హేమిల్‌ను స్వదేశం తీసుకురావాలని కోరుతూ అతడి తండ్రి తరఫున ఏజెంట్ ఇటీవలే విదేశాంగశాఖకు లేఖ రాశాడు. దీనికి తోడు ఇప్పటికే అక్కడ చిక్కుకుపోయిన పలువురు భారతీయులు రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు తెలుస్తోంది. హేమిల్ మృతిపై విదేశాంగశాఖ స్పందిస్తూ తమకు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లేదని పేర్కొంది.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
26 ఫిబ్రవరి 2024

అవినీతి సిడిపిఓను కాపాడే పనిలో జిల్లా అధికారి..?

మంథని సిడిపిఓ అవినీతి వ్యవహారంలో కొత్త మలుపు..?

ఫిర్యాదు చేసిన సూపర్వైజర్ల కు వ్యతిరేకంగా డిడబ్ల్యుఓ సంతకాల సేకరణ..?

పెద్దపల్లి జిల్లా మంథని సిడిపిఓ పద్మశ్రీ అవినీతి వ్యవహారం కొత్త మలుపుకు తిరిగింది..!. ఎలాగూ తాను సస్పెండ్ అవుతున్నానని తెలిసి తానులేని మంథని ప్రాజెక్టులో తనపై ఫిర్యాదు చేసిన వారు కూడా ఉండద్దని ప్రతీకార చర్యగా సిడిపిఓ పద్మశ్రీ డిడబ్ల్యుఓ తో కలిసి ఒక కొత్త నాటకానికి తెర లేపినట్లు తెలిసింది. సిడిపిఓ అవినీతికి మద్దతు పలికే ఆఫీసు స్టాఫు, కొందరు సూపర్వైజర్ లను శనివారం డిడబ్ల్యుఓ తన ఆఫీస్ కి పిలిపించి సిడిపిఓ పద్మశ్రీ అవినీతి అక్రమాలపై పోరాడుతున్న సూపర్వైజర్లకు వ్యతిరేకంగా బలవంతంగా లెటర్ వ్రాయించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. విచారణ సందర్భంలో ఆవేదనగా మాట్లాడిన అంశాలను.. దురుసుగా మాట్లాడిన కోణంలో సృష్టించి మిగతా ఆఫీస్ స్టాఫ్, సూపర్వైజర్లచే బలవంతంగా సంతకాలు చేయించినట్లు తెలిసింది..!.

మంథని, (జనంసాక్షి) : సిడిపిఓ అవినీతికి మద్దతు తెలపడమే కాకుండా ఆ అవినీతిపై పోరాడుతున్న సూపర్వైజర్లపై ప్రతీకార చర్యలకు సిద్ధపడిన డిడబ్ల్యు ఓ వ్యవహారం అంతా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో సిడిపిఓ అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న సూపర్వైజర్లకు మద్దతుగా మంథని ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లతో పాటు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉద్యమించుటకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇదే సందర్భంలో అవినీతి సిడిపిఓ కు మద్దతుగా ఉన్న ఆఫీస్ స్టాఫ్, కొందరు సూపర్వైజర్ల వ్యవహారం సైతం చర్చనీయ అంశంగా మారింది. ఈ అవినీతిలో వీరి వాటా ఎంత..? అని ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చర్చించుకోవడం పలువురికి విస్మయం కలిగిస్తోంది .

అంగన్వాడి యాప్ ట్యాంపరింగ్..?

పెద్దపల్లి జిల్లా మంథని ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి యాప్‌ను ట్యాంపరింగ్ చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంథని సిడిపిఓ పద్మశ్రీ పై వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న దాని ప్రకారం స్వరూప అనే సూపర్వైజర్ జనవరి-2024 నెలలో ఒక్కరోజు కూడా విధులకు హాజరు కాలేదు. ఆఫీసు అటెండెన్స్ రిజిస్టర్ లో ఆమె యొక్క సంతకం జనవరి నెలలో ఒక్కటి కూడా లేదు. జనవరిలో స్వరూప మంత్లీ ఆన్లైన్ ఆక్టివిటీ ఎం అంగన్వాడీ యాప్ లో అటెండెన్స్ హీరోగా జీరోగా ఉంటుంది. అయినా స్వరూపకి జనవరి-2024 నెల పూర్తి వేతనం చెల్లించినట్లు సమాచారం. స్వరూప జనవరి నెల మంత్లీ ఆన్లైన్ యాక్టివిటీ రిపోర్టులో ఫిబ్రవరి 3వ తేదీన డౌన్లోడ్ చేసినట్టు ఉంటుంది. ఫిబ్రవరి 3వ తేదీన డౌన్లోడ్ చేసిన కాపీనే కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొనగా కానీ డిడబ్ల్యూఓ విచారణకు వచ్చిన సందర్భంలో జనవరి నెలలో స్వరూప మంత్లీ ఆన్లైన్ యాక్టివిటీ రిపోర్టు సున్నాకు బదులు సిడిపిఓ కార్యాలయ సిబ్బంది ఒకరు మొత్తం పూర్తి చేసి ఉన్నట్టు సమాచారం. డౌన్లోడ్ చేసిన తేదీ కూడా మారినట్టు సమాచారం. సిడిపిఓ పద్మశ్రీ అవినీతికి మద్దతుగా సిడిపిఓ కు అనుకూలంగా ఉన్న ఒక కార్యాలయ ఉద్యోగి ఎవరో ఎం అంగన్వాడి యాప్ ను టాంపరింగ్ చేసి స్వరూప జనవరి నెల మంత్లీ ఆన్లైన్ యాక్టివిటీ రిపోర్ట్ ని పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ రిపోర్టు మార్చడం ద్వారా జనవరి నెలలో ఒక్కరోజు కూడా విధులకు హాజరు కాని స్వరూప ని విధులకు హాజరయ్యేటట్లు సాక్షాధారాలను తారుమారు చేసి ఆమెకు జనవరి-2024 మాసం పూర్తి వేతనం చెల్లించినట్లు సమాచారం. సిడిపిఓ పద్మశ్రీ అవినీతికి మద్దతుగా... స్వరూప జనవరి-2024 నెల అంగన్వాడీ మంత్లీ ఆన్లైన్ యాక్టివిటీ రిపోర్టుని తారుమారు చేసిన కార్యాలయ సిబ్బంది ఎవరో తేల్చాల్సిన అవసరం ఉన్నది. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చి ఐదు రోజులు గడుస్తున్న ఈ తతంగం ఎవరు చేశారు..? ఏ సమయంలో చేశారు..?, ఎన్నిసార్లు చేశారు..? అనే కోణంలో ఇంతవరకు ఆ దిశగా విచారణ చేపట్టకపోవడం గమనార్హం. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్నికల హామీలు నెరవేరుస్తాం., అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం..!

- మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంత్రపురి శరవేగంగా అభివృద్ధి

మంథని, (జనంసాక్షి) : ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తామని, అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంత్రపురి శరవేగంగా అభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని మంథని ప్రెస్ క్లబ్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని, భవిష్యత్తు కాలంలో అభివృద్ధికి మంథని ఉదాహరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. గెలిచాక 80 రోజుల్లోనే మంథని నియోజకవర్గాన్ని తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి బాట పట్టించారని వారి వివరించారు. అసాధ్యం అనుకున్న టువంటి గోదావరి పైన వంతెన సుసాధ్యం చేసిన ఘనత శ్రీధర్ బాబుకి దక్కుతుందని వారు తెలిపారు. 125 కోట్లతో మంథని గోదావరి తీరం నుండి శివారం వరకు బ్రిడ్జి నిర్మాణం తీసుకొచ్చి, మంథని అభివృద్ధికి శ్రీధర్ బాబు పునాదులు వేశారని వారు తెలిపారు. పెద్దపల్లి - కాటారం ప్రధాన రహదారి నిర్మాణం, మంథని లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో పేర్కొన్న హామీలే కాకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యమవుతాయని వారు తెలిపారు. నూతనంగా నిర్మాణం చేపట్టబోయే బ్రిడ్జికి శ్రీపాద వారధి అని నామకరణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మాజీ శాసనసభాపతి దివంగత దుదిళ్ల శ్రీపాదరావుకు అరుదైన గౌరవం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమైన విషయమని వారు పేర్కొన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావుకు తెలంగాణ ప్రభుత్వం అరుదైన గౌరవం కల్పించిందని, మార్చి 2 న ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం చాలా ఆనందకరమైన విషయమని వారు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కూడుదల వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంథని సురేష్, ఎల్లంకి వంశీ, గూండా రాజు, ఊరకొండ గణేష్, ఓదేల్, దోరగొర్ల శ్రీనివాస్, ఊట్ల అనిల్, పోరండ్ల రంజిత్, సింగారపు కిష్టయ్య, మద్దెల రాజయ్య, బడికల మనోజ్, మైనార్టీ నాయకులు ఎజాజ్, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క - సారలమ్మ జాతర లో పోగొట్టుకున్న బంగారాన్ని బాధితురాలికి అప్పగించిన పెద్దపల్లి పోలీసులు

పెద్దపల్లి, ఫిబ్రవరి 25(జనంసాక్షి) : కాగజ్ నగర్ గ్రామానికి చెందిన కోమరోజు కమల భర్త చక్రపాణి,తన కుటుంబంతో కలిసి తుర్కలమద్దికుంట గ్రామానికి సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చి (02) తులాల బంగారం మరియు 3000/- రూపాయల నగదును పోగొట్టుకోగా, చల్లోజు కవిత భర్త సత్యనారాయణ, తుర్కలమద్దికుంట గ్రామస్థురాలికి అట్టి బంగారం మరియు నగదు దొరుకగా సహృదయంతో ఆదివారం పెద్దపల్లి సీఐ (ఆర్ .కృష్ణా) ,పెద్దపల్లి ఎస్, తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన సమ్మక్క కమిటీ చైర్మన్ ముత్యాల రాజ్యయ్య ,బ్రహ్మణపల్లి నర్సయ్య (వైస్ చైర్మన్),సభ్యులు సమక్షంలో బాధితురాలికి అప్పగించారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :

పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు. ఘనంగా నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు.ఈ సందర్భంగా ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత, హరితమిత్ర అవార్డు గ్రహీత, గురువర్యులు పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే 69 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని పెద్దపల్లి నియోజకవర్గ ప్రజానీకం తరుపున హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నము అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్,పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజు, కొయ్యడ సతీష్ ఎంపిటిసి పందిలా లక్ష్మణ్ మాజీ సర్పంచ్ తీగల సదయ్య, కౌన్సిలర్స్ చంద్రశేఖర్ ,వెంకట్ రమాదేవి శ్రీధర్ ,సునీల్ ,ఫాహీం గ్రామ అధ్యక్షులు భూమయ్య,కనుకయ్య, కొమురయ్య, సదయ్య, ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా పలు చెక్ డ్యాంల ఎత్తులను తగ్గించాలి..

గుడి చెరువులో మురికినీరు కలవకుండ కాలువల నిర్మాణం వెంటనే చేపట్టాలి:ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి): మూలవాగులో నిర్మించిన చెక్ డ్యాముల ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా పలు చెక్ డ్యాంల ఎత్తులను తగ్గించాలని,గుడి చెరువులో మురికినీరు కలవకుండా కాలువల నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలకు మూలవాగు పై నిర్మించిన చెక్ డ్యాంల దగ్గర వరదకు దెబ్బతిన్న పొలాలు భవిష్యత్తులో మళ్లీ వరద తాకిడికి ఇబ్బంది కాకుండా పర్యవేక్షణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. కొనరావుపేట మండలం నిజామాబాద్, మామిడిపల్లి గ్రామల మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్ దగ్గర మరొకసారి వరద గురికాకుండా కట్టల నిర్మాణం మరియు చెక్ డ్యామ్ ఎత్తు తగ్గింపుపై విచారించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం,లింగంపల్లి మధ్య నిర్మించిన చెక్ డ్యాం,జయవరం దగ్గర నిర్మించిన చెక్ డ్యాం దగ్గర దెబ్బతిన్న పొలాలు మరియు కోతకు గురైన పొలాలు తిరిగి యధాస్థితికి తీసుకురావడనికి గల అంచనాలు వేయాలన్నారు.ఇప్పటికే పూర్తయిన చెక్ డ్యాములకు సంబంధించి, మరిమడ్ల, నిమ్మపల్లి, కొండాపూర్, వెంకటరావుపేట మరియు మామిడిపల్లి పరిదిలోని నిర్మాణంలో చెక్ డ్యాంలు సంబంధించి భవిష్యత్తులో వరదలకు ఇబ్బంది కాకుండా నిర్మాణాలను చేపట్టాల్సిందిగా ఆదేశించారు.వేములవాడ పరిధిలోగల మల్లారం ఆనకట్ట నుండి గుడి చెరువుకు వచ్చే కట్టు కాలువ బుడిగ జంగాల కాలనీ వద్ద కాలనీ ముంపు గురవుతున్న విషయాన్ని ప్రస్తావించి కాలువలో గల పూడికతీయుట మరియు పై నుండి వచ్చే వరద మూలవాగులో వెళ్లి కలిసే విధంగా బుడగ జంగాల కాలనీ వద్ద నిర్మాణం చేయాలని, పట్టణంలో గల మురికి కాలువలద్వారా నీరు గుడి చెరువులో కలవకుండా మూలవాగు వరకు కాలువలు నిర్మించుట కొరకు వేములవాడ మున్సిపల్ కమిషనర్ తో,కలిసి పరిశీలించి అంచనాల రూపొందించాలన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మద్య మానేరు నుండి అప్పర్ మానేరు వరకు నీరందించే ప్యాకేజీ-9 కి సంబంధించి పనుల పురోగతి తెలుసుకొని సింగ సముద్రం చెరువు నుండి అప్పర్ మానేరు ప్రాజెక్టు వరకు గల బ్యాలెన్స్ పనులను,మలకపేట రిజర్వాయర్ యొక్క కుడి,ఎడమ కాలువలు పూర్తి అవ్వడానికి కావలసిన నిధుల విడుదల గురించి ముఖ్యమంత్రితో చర్చించడానికి కావాల్సిన నివేదికనలను అయన పరిశీలించారు. బ్యాలెన్స్ పనులను పూర్తి చేస్తే తక్షణం 20 వేల నుండి 30 వేల ఎకరాల వరకు ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలోనే బాల్కొండ డివిజన్ పరిధిలో ఉన్న రాళ్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ తూముని,రెండు కిలోమీటర్ల కాలువని ఈ జిల్లా పరిధిలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి అప్పగింత వల్ల నీటి యాజమాన్యం సులభంగా జరిగి ఎగువన ఉన్న బాల్కొండనియోజకవర్గంలోని కోనాపూర్ గ్రామ ఆయకట్టుకి నీటిని అందించే బాధ్యతతో పాటు, వేములవాడ నియోజకవర్గం లోని భూషణ్ రావు పేట ఊటపల్లి, చింతకుంట,కథలాపూర్ గ్రామల రైతులకి సాగునీరు అందించడం కోసం ఇంజనీర్ ఇన్ చీఫ్, నీటిపారుదల శాఖ, హైదరాబాదు కు నివేదిక రాయాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకి సూచించారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకి కథలాపూర్,మేడిపల్లి భీమారం మండలాలలో కోతకి గురి అయిన చెరువుల మరమ్మత్తులకి సంబంధించి వివిధ స్థాయిలో ఉన్న అంచనాలని త్వరితగతిన ఆమోదించి వచ్చే వర్షాకాలం లోపు చెరువుల మరమ్మత్తులను పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శివకుమార్,ఈఈ గంగం శ్రీనివాసరెడ్డి, ఈఈ అమరేందర్ రెడ్డి,సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలెండర్ పథకానికి 80 కోట్లు నిధులు మంజూరు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి): రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది.వారిచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా ఈ నెల 27 న ప్రారంభించబోయే రూ 500 కే గ్యాస్ సిలిండర్ స్కీమ్ పై ప్రభత్వం కీలక ప్రకటన చేసింది. ఈ పథకం అమలు కోసం రూ 80 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించనట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా లేక ఏజెన్సీలకు చెల్లించాలా, అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులను సాధ్యా సాధ్యాలపై సివిల్ సప్లయి, ఆర్థిక శాఖ అధికారులను ఇప్పటికే ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్దిదారుడు రూ 500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చే విధంగా చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలని సిఎం తెలిపారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

జీఓ 317 సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు పట్ల హర్షం

కరీంనగర్ జిల్లా టీఎన్జీఓల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి..

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : జీఓ 317 ద్వారా అమలు జరిపిన ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను సిఫారసు చేయటం కోసం జీఓ 292 ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లను సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటాన్ని టీఎన్జీఓ యూనియన్ స్వాగతిస్తున్నదన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 అమలులో భాగంగా ఉద్యోగుల శాశ్వత కెటాయింపు కోసం గత ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జీఓ 317 ద్వారా ఏకపక్షంగా విడుదల చేసిన మార్గ దర్శకాల కారణంగా పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని క్యాడర్లో జూనియర్ అయినందుకే స్వంత జిల్లా లను వదిలి పరాయి జిల్లాకు కెటాయించబడ్డారు. భార్యా భర్తలను వేర్వేరు జిల్లాలకు కేటాయిం చారని పూర్వపు సర్వీసును వదులుకుని అంత ర్జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యా భర్తలు తిరిగి వేరు చేయబడ్డారు. నిబంధనల ప్రకారం భార్యా భర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారు.స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు, విడిపోయిన భార్యాభర్తలకు న్యాయం చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా టీఎన్జీఓ, టీజీఓ, యుటిఎఫ్, పీఆర్టీయూ మొదలగు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిని గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని పోరాటాలను నిరంకుశంగా అణచివేసిందని అసెంబ్లీ ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధరబాబు కి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పక్షాన సమస్యను కూలంకషంగా వివరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జీఓ 317 ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కారం చేస్తామని మానిఫెస్టోలో పేర్కొన్నారు. ఆ మేరకు శనివారం రోజు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయటం ఉద్యోగ ఉపాధ్యా య సమస్యలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శన మని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జీఓ 317 అమలు కారణంగా ఉత్పన్నమైన సమస్యలను మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేసి ఉద్యో గుల సమస్యల అవగాహనా చేసుకొని సత్వరమే సానుకూల పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ఈ క్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేయటం ద్వారా కింద స్థాయి ఉద్యోగుల సమస్య ల పరిష్కారానికి సరైన సలహాలు సూచనలు కమిటీకి తెలియ చేయుటకు అవకాశం కలుగు తుందని ఆశాభావం వ్యక్తం చేసిన టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి టీఎన్జీఓ యూనియన్ రాష్ట్ర, కరీంనగర్ జిల్లా పక్షాన అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు.

వికలాంగుల సంక్షేమాన్ని కేసీఆర్ సర్కారు విస్మరించింది

- ఇక నుంచి వారి అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): గత పదేళ్లలో వికలాంగుల సంక్షేమాన్ని కేసీఆర్ సర్కారు విస్మరించిందని, ముఖ్యమంత్రి హోదాలో వికలాంగుల దినోత్సవానికి హాజరుకాని ఏకైక సీఎం కెసిఆర్ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో జిల్లాకో వికలాంగుల స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని మాటిచ్చి, నాడు కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన వికలాంగుల స్టడీ సర్కిల్ ను మూసివేసిన ఘనత మూటగట్టుకున్నారని దుయ్యబట్టారు. హెల్త్ కార్డులు ఇస్తామని మోసం చేశారన్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016ని నిర్లక్ష్యం చేసింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆదివారం రోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని ఇందిరా భవన్‌లో కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియజకవర్గాల కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రివ్యూ సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూరు శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్యలు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ మీద నమ్మకంతో గెలిపించిన వికలాంగులకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు వికలాంగుల సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఉమ్మడి జిల్లా నుంచి హాజరైన 250 మంది వికలాంగుల విభాగం ప్రతినిధుల సమక్షంలో 6 తీర్మానాలు ప్రవేశ పెట్టి ఆమోదించారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్‌గా గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను చేపట్టిన విజయ సంకల్ప యాత్రని ఉమ్మడి జిల్లాలో విజయవంతం చేసి 8 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవటానికి అవిశ్రాంతంగా శ్రమించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, త్వరలోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఈ నాలుగు గ్యారంటీలను రెండు నెలల్లోనే అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడగానే మొదటి ఉద్యోగం వికలాంగురాలు రజినీకి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు 6000 పెన్షన్, మిగిలిన వర్గాలకు 4000 పెన్షన్, వికలాంగులకు ఉచిత ప్రయాణం, బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ, హక్కుల చట్టాన్ని అమలు వంటి అంశాలను మేనిఫెస్టోలో చేర్పించటానికి కృషి చేసిన ముత్తినేని వీరయ్యకి అమలు పరచటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యంత మెజార్టీతో గెలవటానికి కాంగ్రెస్ వికలాంగుల విభాగం నాయకులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేనీ రోహిత్ రావు లు హాజరై తన వంతు సహాయంగా బోజన సదుపాయం కల్పించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి నాయకులు రహమత్ హుస్సేన్ , రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ డిసిసి సమన్వయకర్తలు మొగిలి లక్ష్మయ్య, నందగిరి జగదీశ్వర చారి, గ్రేటర్ హైదరాబాద్ వికలాంగుల విభాగం చైర్మన్ దేశ గాని సతీష్ , అబ్దుల్లా అజీజ్, కంది నాగరాజు, సంపత్ , ఏన్నం శ్రీనివాస్, దివ్యాంగులు పాల్గొన్నార



భారత్‌లో కొత్త మోసం

జొమాటోపై చాహర్ సంచలన ఆరోపణలు

భారత్‌లో ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో పై టీమిండియా క్రికెటర్, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడే దీపక్ చాహర్ తీవ్ర ఆరోపణలు చేశాడు. భారత్‌లో కొత్త రకం మోసానికి జొమాటో తెరలేపిందని ఆరోపించాడు. తాను ఫుడ్ కోసం ఆర్డర్ చేసి అది రాకపోయినా యాప్‌లో మాత్రం డెలివరీ అయినట్టు చూపిస్తున్నదని, కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు కాల్ చేసినా వాళ్ల నుంచి అదే అబద్ధం వచ్చిందని ట్విటర్ (ఎక్స్) వేదికగా తెలిపాడు. తన మాదిరిగానే ఇతరులు కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదురైతే వాటిని తనకు చెప్పాలంటూ ట్విటర్ యూజర్స్‌ను కోరాడు. దీపక్ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. చాహర్ స్పందిస్తూ.. 'భారత్‌లో కొత్త మోసం..! జొమాటో యాప్ నుంచి ఫుడ్ ఆర్డర్ చేశాను. యాప్‌లోనేమో అది డెలివరీ అయినట్టు చూపిస్తోంది. కానీ నేనైతే ఇంతవరకూ రిసీవ్ చేసుకోలేదు. కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు కాల్ చేస్తే వాళ్లు కూడా నేను రిసీవ్ చేసుకున్నానని అబద్ధం చెబుతున్నారు. నాలాగే చాలా మంది ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. జొమాటోను ట్యాగ్ చేసి మీ స్టోరీని షేర్ చేసుకోండి' అని ట్వీట్‌లో పేర్కొన్నాడు.

ఏం తమ్మీ.. హీరో అవుదామనుకుంటున్నావా..?

సర్ఫరాజ్‌కు హిట్‌మ్యాన్ క్లాస్

భారత్ - ఇంగ్లండ్ మధ్య రాంచీలో జరుగుతున్న నాలుగో టెస్టులో భాగంగా తన ప్రతిభ చూపిద్దామనుకున్న సర్ఫరాజ్ ఖాన్‌కు కెప్టెన్ రోహిత్ శర్మ క్లాస్ పీకాడు. సిల్లీ పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేయమని సర్ఫరాజ్‌కు సూచిస్తే అతడు స్టైల్‌గా హెల్మెట్ లేకుండా వచ్చి నిలబడటాన్ని చూసిన హిట్‌మ్యాన్.. అతడికి క్లాస్ పీకాడు. స్లిప్స్‌లో ఉన్న రోహిత్.. సర్ఫరాజ్ దగ్గరికి వచ్చి ఇలాంటి కథలే మీ వద్దు అన్నట్టుగా సూచించాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

రాంచీ టెస్టులో భాగంగా మూడో రోజు ఆటలో షోయభ్ బాషిర్ బ్యాటింగ్ చేస్తుండగా రోహిత్.. సర్ఫరాజ్‌ను సిల్లీ పాయింట్ వద్దకు రమ్మని సైగ చేశాడు. కెప్టెన్ చెప్పగానే సర్ఫరాజ్ వెంటనే అక్కడికి వచ్చి ఫీల్డింగ్ చేసేందుకు రెడీ అయ్యాడు. కానీ స్లిప్స్‌లో ఉన్న రోహిత్.. 'ఏయ్ భాయ్.. ఇక్కడ హీరో అవుదామనుకుంటున్నావా..?' అని చెప్పడంతో సర్ఫరాజ్ వెంటనే హెల్మెట్ తీసుకురావాలని చెప్పడంతో కెఎస్ భరత్ తీసుకొచ్చి ఇచ్చాడు. అదే సమయంలో కామెంట్రీ బాక్స్‌లో ఉన్న దినేశ్ కార్తీక్.. రోహిత్ అన్న హిందీ వ్యాఖ్యలను ఇంగ్లండ్ క్రికెటర్లకు ఇంగ్లీష్‌లోకి అనువదించాడు.

స్పిన్నర్లకే పది వికెట్లు

- భారత్‌ను ఊరిస్తున్న స్వల్ప టార్గెట్
- రెండో ఇన్నింగ్స్‌లో కుప్పకూలిన ఇంగ్లండ్

టీమిండియా టార్గెట్ 192

- నాలుగో టెస్టులో గెలుపు దిశగా టీమిండియా
- రెండో ఇన్నింగ్స్ లో 145 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్
- లక్ష్యఛేదనలో వికెట్ నష్టపోకుండా 40 పరుగులు చేసిన టీమిండియా
- రాంచీ టెస్టులో ముగిసిన మూడో రోజు ఆట

రసవత్తరంగా సాగుతున్న రాంచీ టెస్టులో టీమిండియా పట్టుబిగించింది. సీనియర్ స్పిన్నర్లు అశ్విన్, కుల్దీప్ యాదవ్‌లు విజృంభించడంతో ఇంగ్లండ్ జట్టును 145 పరగులకే ఆలౌట్ చేసింది. టీమిండియా విజయానికి 192 రన్స్ కావాలంతే. కొరకరాని కొయ్యలా మారిన బెన్ ఫోక్స్(17)ను అశ్విన్ రిటర్న్ క్యాచ్‌తో ఔట్ చేశాడు. ఆ తర్వాతి బంతికే జేమ్స్ అండర్స్‌న్(0) జురెల్ చేతికి చిక్కాడు. దాంతో, మూడో రోజు మరో మూడు ఓవర్లు ఉండనగా బెన్ స్టోక్స్ సేన ఇన్నింగ్స్ ముగిసింది. తన స్పిన్ మాయా జాలంతో ఇంగ్లండ్‌ను కూల్చిన అశ్విన్ కెరీర్‌లో 35వ సారి ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

కెరీర్‌లో రెండు టెస్టు ఆడుతున్న ధ్రువ్ జురెల్(90) హాఫ్ సెంచరీతో భారత్‌ను పోటీలో నిలిపాడు. కుల్దీప్ యాదవ్(28), ఆకాశ్ దీప్(9) లతో కలిసి స్కోర్ 307 పరుగులు దాటించాడు. అనంతరం బౌలింగ్‌కు దిగిన బౌలర్లు జురెల్ పోరాటాన్ని వృథా చేయలేదు.

అశ్విన్ తొలి మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టగా.. ఆ తర్వాత చైనామన్ కుల్దీప్ యాదవ్ స్టోక్స్ సేన నడ్డి విరిచాడు. టీ ముందు డేంజరస్ జాక్ క్రాలే(60 91 బంతుల్లో 7 ఫోర్లు), కెప్టెన్ బెన్ స్టోక్స్(4)ను బౌల్డ్ చేశాడు. దాంతో, ఇంగ్లండ్ 120 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి ఆలౌట్ ప్రమాదంలో పడింది.

టీ తర్వాత తొలి బంతికే జానీ బెయిర్‌స్టో(30 నాటౌట్ 41 బంతుల్లో 3 ఫోర్లు)ను జడేజా ఔట్ చేశాడు. దాంతో.. అప్పటి వరకూ 110/3 తో పటిష్ట స్థితిలో నిలిచిన ఇంగ్లండ్ 31 బంతుల్లోనే 120/6 తో కష్టాల్లో పడింది. అయితే.. తర్వాత బెన్ ఫోక్స్(17), టామ్ హార్ట్లే(7)లు పోరాడి ఏడో వికెట్‌కు 13 పరగులు జోడించారు. అనంతరం ఫోక్స్, బషీర్‌లు 13 ఓవర్లు భారత బౌలర్లను విసిగించారు. కానీ, అశ్విన్ తన మార్క్ బౌలింగ్‌తో చివరి రెండు వికెట్లు తీసి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

తిప్పేసిన అశ్విన్, కుల్దీప్..

రాంచీ టెస్టులో ఆల్‌రౌండ్ షోతో అదర గొడుతున్న టీమిండియా సిరీస్ విజయానికి చేరువైంది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను తక్కువకే ఆలౌట్ చేసిన భారత్... ఆ తర్వాత ధాటిగా ఆడింది. ఓపెనర్లు రోహిత్ శర్మ(24 నాటౌట్), యశస్వీ జైస్వాల్(16 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. ఎడాపెడా బౌండరీలో బాది 8 ఓవర్లలోనే 40 పరుగులు పిండుకున్నారు. దాంతో, భారత జట్టు మూడో రోజు ఇంగ్లండ్ పై చేయి సాధించింది. రోహిత్ సేన సిరీస్‌ను ఒడిసి పట్టేందుకు నాలుగో రోజు 152 పరుగులు కావాలంతే. అయితే.. స్పిన్‌కు అను కూలిస్తున్న పిచ్‌పై మనోళ్లు చిన్న టార్గెట్‌ను ఛేదిస్తారా? లేకపోతే చేతులెత్తేస్తారా? అనేది చూడాలి.

రోహిత్ ఖాతాలో మరో ఘనత

టీమిండియా సారథి రోహిత్ శర్మ టెస్టులలో మరో రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్‌తో రాంచీ వేదికగా జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భాగంగా నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన హిట్‌మ్యాన్.. 27 బంతుల్లోనే 24 పరుగులు పూర్తిచేసి నాటౌట్‌గా నిలిచాడు. తద్వారా టెస్టులలో అతడు 4 వేల పరుగుల మైలు రాయిని చేరాడు. అంతేగాక అంతడు ఇంగ్లండ్‌పై వెయ్యి పరుగులను పూర్తిచేసుకున్నాడు. టెస్టులలో నాలుగు వేల పరుగులు పూర్తిచేసుకున్న రోహిత్.. వన్డేలలో 10 వేల పరుగుల (10,709) మైలు రాయిని దాటగా టీ20లలో విరాట్ కోహ్లీ తర్వాత రెండో అత్యధిక పరుగులు (3,974) చేసిన ఆటగాడిగా ఉన్నాడు. కాగా భారత్‌లో టెస్టులలో నాలుగు వేల పరుగులు పూర్తిచేసిన 17వ బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో సచిన్ (15,921), ద్రావిడ్ (13,265), సునీల్ గవాస్కర్ (10,122) ఉన్నారు. కోహ్లీ నాలుగో స్థానంలో (8,848) ఉన్నాడు. అయిఇతే యాక్టివ్ ప్లేయర్లలో మాత్రం కోహ్లీ, పుజారా (7,195), రహానే (5,077) తర్వాత రోహిత్ ఉన్నాడు. ఇంగ్లండ్‌పై టెస్టులలో వెయ్యి పరుగులు పూర్తిచేసిన 15వ భారత బ్యాటర్ రోహిత్ శర్మ. ఈ జాబితాలో సచిన్, గవాస్కర్, కోహ్లీ, అజారుద్దీన్, ద్రావిడ్, గుండప్పా విశ్వనాథ్, పుజారా, వెంగ్‌సర్కార్, కపిల్‌దేవ్, మంజ్రేకర్, ధోనీ, అశ్విన్, జడేజాలు ఉన్నారు.

ఫిలిఫ్స్ పోరాటం వృథా..

పొట్టి సిరీస్‌లో న్యూజిలాండ్ వైట్‌వాష్

వరల్డ్ చాంపియన్ ఆస్ట్రేలియా పొట్టి సిరీస్‌లో న్యూజిలాండ్‌ను వైట్‌వాష్ చేసింది. ఇప్పటికే రెండు విజయాలతో పొట్టి సిరీస్ కైవసం చేసుకున్న ఆసీస్ నామమాత్రమైన మూడో మ్యాచ్‌లోనూ గెలిచింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 10 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో బ్యాక్‌క్యాప్స్‌ను ఓడించింది. మిచెల్ మార్ష్ సేన నిశించిన 119 పరుగుల ఛేదనలో కివీస్ 98 పరుగులకే పరిమితమైంది.తొలుత బ్యాటింగ్ చేసిన కంగారు జట్టు 4 వికెట్ల నష్టానికి 118 రన్స్ కొట్టింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్(33), మాథ్యూ షార్ట్(27), గ్లెన్ మాక్స్‌వెల్(20) పరుగులతో రాణించారు. అనంతరం స్వల్ప ఛేదనలో న్యూజిలాండ్ ఓపెనర్లు ఫిన్ అలెన్(13), విల్ యంగ్(14) లు శుభారంభమిచ్చారు. ఆ తర్వాత వచ్చిన గ్లెన్ ఫిలిఫ్స్(40 నాటౌట్), మార్క్ చాప్‌మన్(12 నాటౌట్) ధనాధన్ ఆడినా ఫలితం లేకపోయింది. జంపా, షార్ట్, జాన్సన్‌లు తలా ఒక వికెట్ తీయడంతో నిర్ణీత ఓవర్లలో బ్లాక్‌క్యాప్స్ 93 రన్స్ మాత్రమే చేసింది. దాంతో, మార్ష్ సేన 3-0తో పొట్టి సిరీస్‌ను చేజిక్కించుకుంది. మాథ్యూ షార్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికవ్వగా.. మిచెల్ మార్ష్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.

'గీతాంజలి మళ్లీ వచ్చింది'.. నాకెంతో స్పెషల్ ఫిల్మ్

గీతాంజలి మళ్లీ వచ్చింది' సినిమా నాకెంతో ప్రత్యేకమైనదని అన్నారు నటి అంజలి. ఆమె టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'గీతాంజలి' సినిమాకు ఇది సీక్వెల్. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎం.వి.వి.సినిమాస్ బ్యానర్స్‌పై కోన వెంకట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శివ తుర్లపాటి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 22న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను శనివారం రిలీజ్ చేశారు. ఈ టీజర్ లాంచ్ వేడుకకు దర్శకుడు బుచ్చిబాబు, బాబీ, గోపీచంద్ మలినేని, హీరో శ్రీ విష్ణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంజలి మాట్లాడుతూ.. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. 'గీతాంజలి' నాకు ఫస్ట్ సెంట్రిక్ మూవీ. ఇది నాకు 50వ సినిమా. నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది. 'గీతాంజలి మళ్లీ వచ్చింది' మరింత ఎక్కువగా నవ్విస్తుంది.. భయపెడుతుంది. ప్రేక్షకులు థియేటర్లో మంచి అనుభూతిని పొందుతారు. 50 సినిమాలు అనేది స్పెషల్ నంబర్. నాకెంతో ఆనందంగా ఉంది. దర్శకుడు శివకు మంచి భవిష్యత్తు ఉంది. శ్రీనివాసరెడ్డి, రాజేష్, అలీ, షకలక శంకర్, అవినాష్, రాహుల్ ఇలా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. టీం అంతా చాలా కష్టపడి చేశాం. సిద్దు విజువల్స్ అద్భుతంగా ఉంటాయి. ప్రవీణ్ లక్కరాజు మ్యూజిక్ బాగుంటుంది. ఆర్ఆర్, పాటలు బాగా వచ్చాయి. నందు, భాను రైటింగ్ బాగుంది. ఈ చిత్రానికి అన్నీ చక్కగా కుదిరాయి.

కోన గారు ఈ సినిమాకు చాలా ప్రత్యేకం. పదేళ్ల తరువాత కూడా ఈ సినిమాను తీయగలిగాం అంటే.. అది ఆయన వల్లే. 'నిశ్శబ్దం' టైంలోనే ఈ మూవీ పాయింట్ చెప్పారు. కానీ కథను రెడీ చేయడానికి ఇంత టైం పట్టింది. కానీ షూటింగ్‌ను మాత్రం చాలా వేగంగా పూర్తి చేశాం. మా ఈవెంట్‌కు అతిథులుగా వచ్చిన డైరెక్టర్స్ అందరికీ థాంక్స్. శ్రీ విష్ణు తన సినిమా రిలీజ్ అవుతున్నా కూడా మా కోసం రావడం చాలా గ్రేట్. మా రెండు చిత్రాలు పెద్ద విజయాన్ని సాధించాలి. మార్చి 22న గీతాంజలి మళ్లీ వచ్చింది సినిమాను అందరూ చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

సినిమా

'నాని32' మూవీ అనౌన్స్‌మెంట్ వీడియో

కొన్ని రోజులుగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతున్న వార్తకు అధికారిక ప్రకటన వచ్చేసింది. న్యాచురల్ స్టార్ నాని, 'ఓజీ' దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో సినిమా ఓకే అయింది. ఈ కాంబినేషన్‌పై కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నా.. అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. తాజాగా నాని పుట్టినరోజును పురస్కరించుకుని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ 'నాని32' చిత్ర ప్రకటనతో కూడిన వీడియోని విడుదల చేసింది.

నా తండ్రి ఆయనే.. ప్రపంచానికి తెలుసు!

తరచూ వివాదస్పద వ్యాఖ్యలతో వార్తలో ఉంటారు నటి వనితా విజయ్ కుమార్. సినిమాల కంటే వ్యక్తిగత విషయాల వల్లే ఎక్కువగా ఆమె పాపులర్ అయింది. తమిళనటుడు విజయ్ కుమార్ వారసురాలిగా చంద్రలేఖ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది వనిత. తర్వాత దేవి సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. మంచి చిత్రాలతో బిజీగా ఉన్న సమయంలో 2000లో నటుడు ఆకాష్‌ని పెళ్లి చేసుకొని సినిమాలకు దూరమైంది. ఆ తర్వాత ఏడాదికే ఆకాశ్‌కు విడాకులు ఇచ్చి.. వ్యాపారవేత ఆనంద్‌ను పెళ్లి చేసుకుంది. అతనితో కూడా ఎక్కువ కాలం కలిసి ఉండలేదు. ఆ తర్వాత పీటర్ పాల్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకొని.. అతన్ని దూరం పెట్టింది. గతేడాది మే నెలలో పీటర్ మృతి చెందగా.. అతను తన భర్తే కాదని, తమకు పెళ్లే జరగలేదని చెప్పి అందరికి షాక్ ఇచ్చింది. ప్రస్తుతం వనితా తన ఇద్దరి కూతుళ్లతో కలిసి ఒంటరిగా జీవిస్తోంది. విజయ్‌కుమార్ ఫ్యామిలీ ఆమెను దూరం పెట్టింది.

ఇటీవల విజయ్ కుమార్ మనువరాలు దియా పెళ్లి జరిగింది. ఆ వేడుకకు విజయ్ కుమార్ ఇద్దరు భార్యల పిల్లలు, బంధువులు హాజరయ్యారు. కానీ వనితకు మాత్రం ఆహ్వానం అందలేదట. ఆ విషయంలో ఆమె హర్ట్ అయినట్లు చెప్పుకొచ్చింది. తన తండ్రి గురించి వనితా విజయ్ కుమార్ ఓ ఇంటర్వ్యూలు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు ఆ ఇంటర్వ్యూ నెట్టింట వైరల్ అవుతోంది. 'మా నాన్న ఓ ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడుతూ.. నా పేరు తప్ప అందరి పేర్లు చెప్పాడు. నా పేరు చెప్పడానికి కూడా ఆయనకు ఇష్టం లేదు. ఆయనకు ఇష్టం ఉన్నా లేకపోయినా.. నేను మాత్రం ఆయన కూతురినే అనే విషయం ప్రపంచానికి తెలుసు. ప్రస్తుతం నా జీవితం ఇలా అయిందంటే.. అందుకు కారణం మా నాన్న. ఆయన వల్లే నా జీవితం నాశనం అయింది. ఆయన మాటలు వినడం వల్లే నేను ఇలా తయారయ్యాను' అని వనితా కుమార్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలతో కూడిన ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అత్తారింట్లో హల్వా చేసిన కొత్త పెళ్లికూతురు

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్- జాకీ భగ్నానీ వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. ఈనెల 22న గోవాలోని ఐటీసీ గ్రాండ్ రిసార్ట్‌లో అతి కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వివాహం అనంతరం రకుల్ అత్తారింట్లో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా సంప్రదాయం ప్రకారం మెట్టినింట్లో తొలిసారి హల్వా తయారు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను రకుల్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 'ఇవే గృహిణి లక్షణాలు..', 'సూపర్..' అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఉత్తర భారతదేశంలో పెళ్లైన రెండో రోజు కొత్త కోడలు ఇంట్లో స్వీట్ తయారు చేయాల్సి ఉంటుంది. సంప్రదాయం ప్రకారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని 'చౌకా చర్దానా' అని పిలుస్తారు.



ప్రాణాలకు తెగించి ఆ సీన్స్ చేశా

కియారా అద్వానీ అద్భుత సౌందర్యరాశి. దానికి తగ్గట్టే సున్నితమైన పాత్రలు చేస్తూ దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నది కియారా. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను చేసే పనిలో ఉన్నది ఈ అందాలభామ. వివరాల్లోకెళ్తే.. ప్రస్తుతం ఆమె నటిస్తున్న చిత్రాల్లో ప్రతిష్టాత్మక చిత్రంగా 'డాన్3'ని చెప్పుకోవాలి. 'డాన్' ఫ్రాంచైజ్‌లో ఇప్పుడు కియారా కూడా భాగమయ్యారు. ప్రియాంక చోప్రా బాధ్యతను ఈసారికి కియారా తీసుకున్నారని చెప్పొచ్చు. ఇందులో కథానాయకుడిగా రణ్‌బీర్‌సింగ్ నటిస్తున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఈ చిత్రం విడుదల కానుంది. ఇదిలావుంటే రీసెంట్‌గా ఈ సినిమాలోని తన పాత్ర గురించి మీడియాతో మాట్లాడింది కియారా. 'నా కెరీర్‌లో ప్రత్యేకమైన సినిమా 'డాన్ 3'. తొలిసారి ఈ సినిమాకోసం యాక్షన్ సీన్స్‌లో నటించాను. ఈ కేరక్టర్‌కోసం యాక్షన్ కొరియోగ్రాఫర్ దగ్గరకెళ్లి ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాను. ప్రాణాలకు తెగించి ఆ సీన్స్‌లో నటించాను. ఇంకా చేయాల్సిన సీన్స్ చాలా ఉన్నాయి. ఇందులో నా పాత్ర పేరు రోమా. ఈ పాత్రలో కొత్త కియారాను చూస్తారు. థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి ఈ సినిమా చూడాలని ఉంది' అని ఆనందం వ్యక్తం చేసింది కియారా అద్వానీ.

ఆయనతో 'జవాన్' కంటే గొప్ప సినిమా చేస్తాం

'భారతీయ సినిమాకు షారుక్ ఓ అపురూప వరం. నా జీవితంలో నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో షారుక్ ఒకరు. 'జవాన్' చిత్రీకరణ సమయంలో షారుక్ నుంచి ఎన్నో గొప్ప విషయాలు నేర్చు కున్నా.' అన్నారు దర్శకుడు అట్లీ. ఇటీవల ఓ ఇంటర్‌వ్యూలో అట్లీ మాట్లాడుతూ షారుక్ గురించి ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. 'అనుకున్న విధంగా సన్నివేశాన్ని చిత్రీకరించగలిగితే సినిమా తప్పక విజయం సాధిస్తుందని 'జవాన్' సినిమా అనుభవం నాకు నేర్పింది. ఓపికతో షూటింగ్ చేయడం కూడా ఈ సినిమా నుంచే నేర్చుకున్నా. దీనికి కారణం షారుక్‌సార్. చిన్నప్ప ట్నుంచీ నేను ఆయన అభిమానిని. దిల్‌వాలే దుల్హనియా లేజాయింగే, ఓంశాంతి ఓం, చెన్నయ్ ఎక్స్‌ప్రెస్ నాకు ఇష్టమైన సినిమాలు. ఆయనతో కలిసి పనిచేయాలనేది నా చిరకాల కోరిక. 'జవాన్'తో నా కోరిక తీరింది. ఆయన అభిమానాన్ని కూడా పొందగలిగాను. ఎప్పుడూ ఉత్సాహం గా ఉండటం షారుక్‌సార్‌కి మాత్రమే సాధ్యం. మళ్లీ ఆయనతో కలిసి పనిచేయాలనుంది. 'జవాన్'కంటే మంచి కథ కుదిరితే తప్పకుండా ఆయనతో వర్క్ చేస్తా' అని చెప్పుకొచ్చారు అట్లీ. ఆయన దర్శకత్వంలో షారుక్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించిన విషయం తెలిసిందే.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
26 ఫిబ్రవరి 2024

ముస్లింల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ఫోన్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సందేశం
- కరీంనగర్ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అభినందన సభ

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలంగాణ ప్రజల సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ ముస్లిం జెఎసి ఆధ్వర్యంలో నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద పీకాక్ ప్రైడ్ రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రుల ఆత్మీయ అభినందన సన్మాన సభ జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాలీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అత్యవసర కారణాలవల్ల హాజరు కాలేకపోయినా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సభను ఉద్దేశించి ఫోన్లో తన సందేశాన్ని లైవ్ లో వినిపించారు. నగరం లోడింగ్ మదీనా కాంప్లెక్స్ ప్రత్యేక ఉర్దూ డిఎస్సీ తెలంగాణ గురుకులాల్లో జేఎల్పి టిజిటి పోస్టుల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ను ఉర్దూ విభాగంలో తొలగించుట ఆస్తులను కాపాడటం ముస్లింలకు విద్య ఉద్యోగ రాజకీయపరమైన రంగాల్లో ప్రాధాన్యతను కల్పించడం వంటి పలు అంశాల్లో ఉన్నటువంటి సమస్యలను అధిగమించి పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు ఈ మేరకు ముస్లిం జేఏసీ ప్రతినిధులు సభకు హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రాలను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆత్మీయంగా సన్మానించారు సభకు హాజరు అయినటువంటి ముస్లిం ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలి వచ్చిన పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాళిద్ను ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫస్యుద్దీన్ నవాబ్ ను గజమాలతో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, ముఫ్తి యునుస్ ఖాస్మి, మౌలానా అలీముద్దీన్ నిజామి, హాఫిజ్ రిజ్వాన్, కరీంనగర్ ఈద్గా మసీద్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రముఖ స్పెషల్ క్లాస్ ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ కమాలుద్దీన్, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, అబ్దుల్ మతిన్, హఫీజుల్లాతోపాటు జేఏసీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావు, సమద్ నవాబ్, ఖమరుద్దీన్, ఎండి తాజ్, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : జీహెచ్ఎంపీ డీప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలుత డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం తార్నాక నుండి భారీ ర్యాలీ గా బయలుదేరి ముందుగ గన్ ఫౌండ్రీలో ఉన్నా అమరవీరుల స్థూపం దగ్గర అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ భవన్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపదాస్ మున్షి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అంబర్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, టిటియుసి శివ కుమార్, టిటియుసి పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం మోతే శ్రీలత మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం 2000 సంవత్సరం నుండి బిఆర్ఎస్ పార్టీలో పనిచేశానని, బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులుగా తమకు సరైన న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం అత్తగారింటి నుండి తల్లిగారింటికి వచ్చినంత ఆనందం కలిగిందన్నారు. ఎవరి ఒత్తిడి లేకుండానే ఇష్టపూర్తిగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పారు. మోతే శోభన్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను మాజీ ముఖ్యమంత్రి పక్కన పెట్టడం వల్లే బీఆర్ఎస్కు రాజీనామా చేశామన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులను కాదని ధనబలం ఉన్నటువంటి వ్యక్తులనే ప్రోత్సహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం తమ కుటుంబంలో తన సహోదరుడితో మొదలైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల పట్ల తీసుకున్న నిర్ణయం పట్ల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఉద్యమ పార్టీగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడినప్పటికీ ఉద్యమకారులను గుర్తించకపోవడం పట్ల కాంగ్రెస్ వైపు వచ్చామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమకారులకు సైతం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చార్మినార్ టు గోల్కొండ ఫోర్ట్ హిస్టారికల్ 10కే రన్‌ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని చార్మినార్ దగ్గర కేఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్ కె.నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన హిస్టారికల్ రన్ 2.0 చార్మినార్ టు గోల్కొండ ఫోర్ట్ హిస్టారికల్ 10 కే రన్ అండ్ వాక్‌ను తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ కార్యక్రమంలో 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. సబ్ఇన్స్ పెక్టర్ చార్మినార్, మరియు పోలీస్ అధికారులు, ఔత్సాహికులు, స్థానిక యువకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ స్థానం

బీసీలకు కేటాయించాలి

- వాల్మీకి బోయల రాష్ట్ర జేఏసీ డిమాండ్

మహబూబ్ నగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : బిజెపి పార్టీ వాల్మీకి బోయాలను గుర్తించి ఈ మధ్యకాలంలో రాజ్యసభ సభ్యునిగా బాలయోగి ఉమేష్ నాథ్ గురూజీ ని ఎన్నిక చేసినందుకు జడ్చర్ల నియోజకవర్గం వాల్మీకి బోయలు హర్షం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ ఎంపీ స్థానం బీసీలకు కేటాయించాలని బోయ వాల్మీకి బోయ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ బి.వైన్దింగ్ రాములు డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు ప్రాధాన్యతనిస్తున్న భారతీయ జనతా పార్టీ మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలో కూడా అదే పంతం కొనసాగిస్తూ పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ ను ప్రకటిస్తే తమ వాల్మీకి బోయలతో పాటు అన్ని బీసీ కుల సంఘాలు మద్దతుగా నిలిచి గెలిపించుకొని పార్లమెంటుకు పంపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు ఎర్ర నరసింహ, రాచాల శ్రీనివాసులు, బోయ శంకర్, బోయ మల్లేష్ , బోయ వెంకటేష్, బోయ పోగు శ్రీనివాసులు, బోయ రంజిత్, బోయ శ్రీకాంత్ , బోయ మహేందర్, బోయ రాజు, బోయ వెంకటేష్ ,స్వామి రాజు మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో ఆర్యవైశ్య వాసవి నిత్యన్న సత్ర సంఘ భవన్‌లో లిఫ్ట్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యన్న సత్ర సంఘం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లిఫ్ట్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీస్సులు స్వీకరించారు. ఆ తర్వాత 60 సంవత్సరాలు దాటిన 108 మంది ఆదర్శ దంపతులకు జరిగిన షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యన్న సత్ర సంఘం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్,రవీందర్, ఐవీఎఫ్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ గుప్త,ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోదీని ప్రధానిని చేద్దాం

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు వేస్తే వృథా
- విజయసంకల్పయాత్రలో బీజేపీ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : బీజేపీకి ఓటేసి మరోసారి మోదీని ప్రధాన మంత్రిని చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రబారి, శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మధ్యప్రదేశ్ ఇంచార్జ్, సీనియర్ నాయకులు మురళీధర్ రావు, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిలతో కలిసి నరేంద్ర మోడీ ఈ పది సంవత్సరాల పాలనలో దేశంలో ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, దేశ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ విజయసంకల్పయాత్ర నిర్వహించారు. బీజేపీ తెలంగాణ నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్ర లో భాగంగా భాగ్యలక్ష్మి క్లస్టర్ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో భాగంగా ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయిగూడ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయ సంకల్పయాత్ర మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ నుంచి ఛీర్యాల చౌరస్తా వరకు మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రబారి, శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మధ్యప్రదేశ్ ఇంచార్జ్, సీనియర్ నాయకులు మురళీధర్ రావు, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అవసరం తెలంగాణకు ఇక లేదని, ఆ పార్టీకి ఓటు వేస్తే వృథా అని రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎంపీ సీటూ రాదని అన్నారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే, బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతుల కోసం ఏటా ఎరువుల మీద రూ.35 వేల కోట్ల సబ్సిడీ ఇస్తుందని, గ్రామీణ మహిళలకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇచ్చి వారితోనే డ్రోన్లతో ఎరువుల పిచికారీ చేయిస్తున్నామన్నారు. యువత అన్నిరంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతామన్నారు. దాదాపు 150 అసంపూర్తి ప్రాజెక్టుల కోసం రూ.2500 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 40 లక్షల మంది రైతులకు సహాయం అందుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కోసం 2014 నుంచి రూ.1.50 వేల కోట్లను తెలంగాణకు కేటాయించామని తెలిపారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేశామని, పశువుల, గొర్రెల కోసం రూ.24 వేల కోట్లు కేటాయించామన్నారు. రూ.4వేల కోట్లు గొర్రెల కోసం కేటాయిస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్కాం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జిల్లాల.తిరుమల్ రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నాగమల్లారెడ్డి, నాగర మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, విజయం జిల్లా నాయకులు విక్రం సింగ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి ఖిల్లా జాతరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారి ఖిల్లా జాతర ప్రజా దర్బార్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గాంధారి మైసమ్మ జాతరను ఆదివాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ఆదివాసుల కోరిన కోరికలు తీర్చే దేవతగా భావిస్తారని అన్నారు. జాతరకు తరలివచ్చే భక్తులకు విద్యుత్, రోడ్లు ,మంచినీటి సౌకర్యం ,భక్తుల సహాయార్థం షెడ్లు నిర్మించడానికి చేస్తానని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ ఆదివాసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ కోసం కృషి చేస్తానని తెలిపారు. 5 లక్షల రూపాయలు జాతర కోసం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం జాతర లోపు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన అన్నారు. గాంధారి ఖిల్లా జాతరను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు,ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, ప్రధాన కార్యదర్శి భైర్నేని లక్ష్మణ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దయనేని రమేష్, కమిటీ సభ్యులు రాజశేఖర్, అనిల్ ,గ్రామ పెద్దలు మార్పాక రాజయ్య పాల్గొన్నారు.

బిజెపి, బీఆర్ఎస్ సిద్ధాంతాలు లేని పార్టీలు

- సిద్ధాంతాలు చెప్పే డూప్లికేట్ పార్టీలవి
- కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ
- కిషన్ రెడ్డి..సంజయ్ మాటలకు బీజేపీ లో విలువ లేదు
- మీడియా చిట్‌చాట్‌లో జగ్గారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : బీజేపీ, బీఆర్ఎస్ సిద్ధాంతాలు లేని పార్టీలని, కేవలం సిద్ధాంతాలు మాత్రమే అవి వల్లే వేస్తాయని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి విమర్శించారు. ఆదివారం మీడియా చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. సెక్యులర్ మాటకు కట్టుబడి ఉన్నది రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌వి అవకాశవాద రాజకీయాలని, వాటికి సిద్ధాంతాలు లేవని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికార ఒప్పందంలో భాగంగానే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చారని, దీంతో కొత్త నాటకానికి రెండుపార్టీలు తెరలేపాయని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీకి లాభమనుకుంటే కవిత అరెస్టు కూడా చేస్తారని తెలిపారు. కవితను అరెస్ట్ చేస్తే సింపతి వచ్చి..ఓట్లు డైవర్ట్ అవుతాయని వాళ్ళ లెక్క అని తెలిపారు. కాంగ్రెస్ ఓట్లు చీల్చాలనేది బీఆర్ఎస్, బీజేపీ ఎజెండా అని అన్నారు. కిషన్ రెడ్డి..బండి సంజయ్ మాటలకు విలువ లేదని, కవిత అరెస్టు దాకా పోయి ఆగింది అంటేనే బండి మాటకు విలువ లేదు అని తేలిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు ఉంటే చెప్పుతో కొట్టండనేది కొత్త డ్రామా అని, వాళ్ళ మాటలకు విలువ లేదని అన్నారు. కవిత అరెస్ట్ ఎపిసోడ్..రాహుల్ గాంధీ ప్రధాని కావద్దని కుట్రలో బీఆర్ఎస్ ఒక పావు గా తయారైందని విమర్శించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105